# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

గురువారం 9 జనవరి 2025 / సంపుటి: 24 సంచిక: 07 పేజీలు: 12 వెల: రూ.4.00

TELANGANA & ANDHRA PRADESH









## చంద్రబాబు లక్ష్యాలకు

# అండగా ఉంటా

### భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా

### ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా

### రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

### విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి

**విశాఖపట్నం,జనవరి8 :**

ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు. 'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి

# పెద్ద అడుగు

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు
- గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం
- రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం
- ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి
- ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ
- ఇద్దరం కలసి ఎపి అభివృద్ధికి కృషి చేస్తాం
- విశాఖ బహిరంగ సభలో సిఎంచంద్రబాబు



## ఎన్‌డిఎను నమ్మి ప్రజలు పట్టం కట్టారు

- బలమైన భారత్ నిర్మాణమే మోడీ లక్ష్యం
- మోడీ కారణంగా 2లక్షల కోట్ల అభివృద్ధి పనులు
- విశాఖ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



## రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం

- ప్రతి ఊరు నుంచి మండలం వరకు ఏర్పాటు
- సిఎం ఆదేశాలతో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



2 లో..

హైదరాబాద్,జనవరి8 : రాష్ట్రంలో రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీ, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. సరైన రహదారి సౌకర్యాలు లేక

## కేసులు అసలు సమస్యే కాదు

- ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు
- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు

2 లో..




## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పుల్లెల గోపీచంద్



**హైదరాబాద్ , జనవరి 8:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధ వారం నాడు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం శుభ పరిణామమని, క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలిపారు. అలాగే రాష్ట్రంలో క్రీడా రంగానికి పెద్దపీట వేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు, తెలంగాణ రాష్ట్రం క్రీడలకు నిలయంగా మారాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

- ఆప్‌కు మద్దతు పలికిన మమతా బెనర్జీ
- ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జనవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ఆమ్ ఆద్మీ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

- 12 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి

**హైదరాబాద్,జనవరి8 :** రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది

మిగతా 2లో..

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

- లాయర్‌తో విచారణ కుదరదన్న ధర్మాసనం
- కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి
- ఎసిబి విచారణకు సహకరించాలని సూచన

**హైదరాబాద్,జనవరి8 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను



మిగతా 2లో..

## ఆరు నెలలకే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం
- మాజీ సిఎం జగన్ విమర్శల తూటాలు

అమరావతి,జనవరి8 : ఆరు నెలలకే కూటమి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత కనిపిస్తున్నదని మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజా ప్రతినిధులతో మాజీ సీఎం వైయస్ జగన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో హామీలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబులా హామీలు ఇవ్వాలని కొందరు శ్రేయోభిలాషులు తనకు చెప్పారని.. రాజకీయాల్లో ఉన్నప్పుడు వ్యక్తిత్వం, విశ్వసనీయత ఉండాలన్నారు.. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్రలేపడమేనని..



## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

- 25 లక్షల ఆరోగ్యబీమా ప్రకటించిన కాంగ్రెస్
- శీష్‌మహల్ విమర్శలపై ఆప్, బిజెపిల ఆందోళన

న్యూఢిల్లీ,జనవరి8 : దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ ఢిల్లీ వాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా 'జీవన్ రక్ష యోజన' అనే పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ బుధవారం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇదే పథకాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. ఢిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 'ప్యారీ దీదీ యోజన' పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలాఉండగా.. దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం



## ఫార్ములా ఈ కార్ రేసు కేసు ఏసీబీ దూకుడు

- నిధుల విడుదలపై అరవింద్ కుమార్‌కు ప్రశ్నలు
- ఇడి విచారణలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డి



హైదరాబాద్,జనవరి8 : ఫార్ములా ఈ కార్ రేసు కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో నోటీసులు అందుకున్న అప్పటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్

(మొదటి పేజీ తరువాయి..)

## హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ కృషి

ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మద్దతు ప్రకటించినట్లు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'థాంక్యూ దీదీ' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. మమత దీదీకి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నా. థాంక్యూ దీదీ. మా మంచి చెడుల్లో మీరు ఎల్లప్పుడూ అండగా నిలిచారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. తాజా పరిణామంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతుగా నిలిచిన 'ఇండియా' కూటమి మిత్రపక్షాల జాబితాలో తాజాగా ఆప్ చేరడం గమనార్హం. గతంలో సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించాయి. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఆప్.. ఆ తర్వాత జరిగిన హరియాణా ఎన్నికల్లో ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2015లో 67 స్థానాలు గెలుచుకొని తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్.. ఆ తర్వాత 2020లో 62 సీట్లతో అధికారం నిలబెట్టుకుని ఇప్పుడు హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేస్తోంది.

## రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం

పోవడమే పల్లెల వెనకబాటుకి కారణమని ప్రభుత్వం పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాన్ని చేపడుతోందని అన్నారు. ఎర్రమంజిల్‌లోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ కనక రత్నం, చీఫ్ ఇంజనీర్లు, సీఈలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రోడ్ల నిర్మాణం కోసం రూ.1600 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా రూరల్ ఇంజనీర్లు కార్యాచరణ సిద్ధం చేయాలని, కొత్త రహదారుల నిర్మాణ అంచనాలు పక్కాగా ఉండాలని సూచించారు. ఇష్టా రీతిగా అంచనాలను సవరించొద్దని తెలిపారు. 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరుగుపరచాలని అన్నారు. ఇంజనీర్లే ఈ దేశ నిర్మాతలని అన్న మంత్రి మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కాకతీయుల కాలం నాడు కట్టిన కట్టడాలు ఇంకా పదిలంగా ఉన్నాయని గుర్తు చేశారు. అదే రీతిన గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలు ఉండేవిధంగా చూడాలని పేర్కొన్నారు. మహానగరాల్లో రోడ్లు మెరిసినట్టుగానే పల్లెల్లో రహదారులు మెరవాలని, ఆ బాధ్యత గ్రామీణ విభాగానికి చెందిన ఇంజనీరింగ్ అధికారులదేనని అన్నారు. పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా రహదారుల నిర్మాణం జరగాలని అన్నారు. నాణ్యతపై రాజీ పడొద్దని, జిల్లా స్థాయిలో రూరల్ ఇంజనీర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు నివేదించాలని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి 10 ఏండ్లుగా పూర్తికాలేదని, దీనివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక మృత్యువాత పడ్డారని మంత్రి అన్నారు. గతంలో తన నియోజకవర్గంలో సరైన గ్రామీణ రోడ్లు లేక ఎంతో మంది ఆత్మీయులను రోడ్డు ప్రమాదంలో కోల్పోయానని చెప్పారు. పట్టణాల్లో ÷÷-ఒఒల్లల÷వర్లు, పై ఓవర్లు ఉన్నాయి, కానీ చాలా గ్రామాల్లో కనీస రోడ్డు సదుపాయం లేకపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల పల్లెలకు రహదారి సౌకర్యం కలిగిస్తేనే అసలైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఎస్టీ వర్గానికి చెందిన తనకు పంచాయతీరాజ్ శాఖ అప్పగించారని అన్నారు. రూరల్ ఇంజనీర్ల సహకారం ఉంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలు ఉండొద్దని, ఆ లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ భాగం పని చేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## ఆరు నెలలకే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

పులినోట్లో తలకాయపెట్టడమేనన్నారు.. చంద్రబాబుకూ, జగన్‌కూ మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు.. కూటమి నాయకులు ఏ ఇంటికీ వెళ్లలేరని, వారికీ ఆ ధైర్యంకూడా లేదన్నారు.. మరోవైపు బాదుడే బాదుడు కనిపిస్తోందన్నారు.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు.. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసిందన్నారు.. తాను కూడా జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని.. ప్రతి వారం మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిచేస్తానన్నారు.. ఇక, కార్యకర్తల విషయంలో ఇంతవరకూ ఒకలా చూశాం.. ఇకపై మరోలా చూస్తాం అంటూ వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. మనంకూడా కొంత నేర్చుకోవాల్సి ఉంది.. జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ భరోసాగా ఉంటాం అని హామీ ఇచ్చారు.. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం.. మీపై అన్యాయాలు చేసిన వారి పేర్లు గుర్తుపెట్టుకోండి.. వారిని చట్టంముందు కచ్చితంగా నిలబెడతామని హెచ్చరించారు.. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు.. అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారు.. కచ్చితంగా కార్యకర్తలకు అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు వైఎస్ జగన్.. మనం ప్రతి మూడునెలలకూ విద్యాదీవెన కింద చెల్లించాం.. కానీ, ఇప్పుడు విద్యాదీవెన, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు పెండింగ్‌లో పెట్టారు.. ఆరోగ్యశ్రీకింద వేయి ప్రొసీజర్లను 3300 వరకూ పెంచి గొప్పగా అమలు చేశాం.. 8 నెలల కాలంలోనే 3వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయిపెట్టారని మండిపడ్డారు.. ఇంటివద్దకే డోర్‌డెలివరీ పరిపాలన నుంచి తిరిగి టీడీపీ నాయకుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.. మనం ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది.. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసిందని సూచించారు వైసీపీ అధినేత వైఎస్ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 70 శాసనసభ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఆప్, భాజపా ఏ వేదికా వదలకుండా విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ సమయంలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్ అంటూ భాజపా చేస్తోన్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా 'నిజాన్ని చూపిస్తాం' అంటూ ఆ పార్టీ సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ మీడియాను తీసుకొని ఆ అధికారిక నివాసం వద్దకు వెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి, ఎంపీ అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్ నేతలు మండిపడ్డారు. దాంతో సీఎం నివాసం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. ఆ అధికారిక నివాసంలోకి వెళ్లేందుకు ఆప్ నేతలకు అనుమతి లేదని పోలీసులు తేల్చిచెప్పారు. దానిలో భాగంగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. భారీగా పోలీసులను మోహరించారు. 'ఎవరినీ లోపలికి అనుమతించ వద్దంటూ పైనుంచి ఆదేశాలు వచ్చాయని పోలీసులు చెప్పారు. ఈ పోలీసు చర్య భాజపాకు సంతోషాన్ని కలిగిస్తుంది' అని సౌరభ్ విమర్శించారు. తర్వాత సింగ్‌తో పాటు కొద్దిసేపు ధర్నాకు కూర్చొని.. ప్రధాని అధికారిక నివాసం ఉన్న లోక్‌కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. పీఎం నివాసం సమీపంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. మరోవైపు ఆప్‌నకు కౌంటర్‌గా భాజపా ఢిల్లీ సీఎం అధికారిక నివాసం వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దీనికి కౌంటర్‌గా పీఎం నివాసాన్ని 'రాజ్ మహల్' అంటూ విమర్శలు చేస్తోంది.

## ఫార్ములా ఈ కార్ రేసు కేసు ఏసీబీ దూకుడు

బుధవాం ఉదయం ఏసీబీ విచారణకు వచ్చారు. దాదాపు మూడు గంటలుగా అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నించింది. ముగ్గురు ఏసీబీ అధికారుల బృందం.. ఫార్ములా ఈ కార్ రేసులో నిధుల మళ్లింపుకు సంబంధించే ఏసీబీ ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రూ.55 కోట్ల నిధులను విదేశీ కంపెనీకి హెచ్‌ఎండీఏ చెల్లించిన నేపథ్యంలో ఇదే విషయంపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారని సమాచారం. రూ.55 కోట్లు ఎఫ్‌ఈవో సంస్థకు చెల్లించిన నేపథ్యంలో విదేశీ కంపెనీకి నగదు బదిలీ వెనుక ఉన్న అసలు కోణం ఏంటి.. ఇది ఎవరి నిర్ణయం... నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా అంటూ అరవింద్ కుమార్‌కు ఏసీబీ వరుస ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ ప్రశ్నలకు అరవింద్ కుమార్ కూడా కీలక సమాచారం చెప్పినట్లు సమాచారం. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అరవింద్ కుమార్ చెబుతున్న స్టేట్‌మెంట్‌ను ఏసీబీ రికార్డు చేస్తోంది. 55కోట్లు నిధుల విదేశీ అకౌంట్లు కు జమ చేయడం ఎవరి నిర్ణయం..ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ఎందుకు నిధులు రిలీజ్ చేశారు..కేబినెట్ అప్రూవల్ లేకుండా నిధులు రిలీజ్ చేయవద్దని మీకు తెలియదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రిగా కేటీఆర్ ఆదేశాలు ఇచ్చినా .. ఆ రూల్స్‌ను ప్రజాప్రతినిధులకు చెప్పాల్సిన బాధ్యత ఉంది కదా ?రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా .. బ్యాంక్ ఎలా నగదు బదిలీ చేసింది ?హెచ్‌ఎండీఏ పరిధిని మించి నగదు బదిలీ చేసింది.. మౌఖిక ఆదేశాలు కేవలం కేటీఆర్ మాత్రమే ఇచ్చారా లేక ఇంకా ఎవరైనా ఉన్నారా ?ఎఫ్‌ఈవోతో చేసుకున్న అగ్రిమెంట్ ఏంటి? అగ్రిమెంట్‌లోరాసుకున్న నిబంధనలు ఏంటి?గ్రీన్ కో స్పాన్సర్ షిప్ నుంచి వైదొలగడానికి కారణం ఏంటి ?ఒప్పందం ప్రకారం 2024 లో నిర్వహించాల్సిన రేస్ ఎందుకు నిర్వహించలేక పోయారు...?హెచ్‌ఎండీఏ కార్ రేసింగ్ కోసం కాకుండా .. ఇంకా వేటికైనా నిధులు రిలీజ్ చేశారా ?హెచ్‌ఎండీఏ నిర్ణయాల్లో ఛైర్మన్ పాత్ర ఏమైనా ఉంటుందా అంటూ ఇలా వరుసగా ఏసీబీ ప్రశ్నలు సంధించింది .ఓవైపు ఏసీబీ కార్యాలయంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండగా.. మరోవైపు ఈడీ కార్యాలయంలో హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు విచారించారు. ప్రధానంగా ఈ కార్ రేసులో హెచ్ఎమ్‌డీఏ పాత్ర స్వల్పంగా ఉన్నప్పటికీ స్పాన్సర్స్ చెల్లించాల్సిన డబ్బును హెచ్‌ఎండీఏ ఎందుకు చెల్లించాల్సి వచ్చిందని బీఎన్ఎల్ రెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు.

# కేసులు అసలు సమస్యే కాదు

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్,జనవరి8 :

కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మొత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు. ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

# చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటా



(మొదటి పేజీ తరువాయి..)

కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ.'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందు కుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోడీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

### ఎన్‌డిఎను నమ్మి ప్రజలు పట్టం కట్టారు

ఏపీ ప్రజలు ఎన్‌డీఏను నమ్మారని అందుకే పట్టం కట్టారంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రైల్వే జోన్‌తో పాటూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ విశాఖకు విచ్చేశారు. ఆయనకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరిపురం జంక్షన్ నుంచి ఏయూ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ధైర్య సాహసాలతో నింపితే అది పటిష్ట భారత్‌గా మారుతుందని, సదాశయంతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిస్తే.. అది స్వచ్ఛ భారత్ అవుతుందని తెలిపారు. సదుద్దేశం, సదాశయం ఉంటే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. ప్రజలు ఏన్‌డీఏ ప్రభుత్వాన్ని నమ్మారని, అందుకే అండగా నిలబడ్డారని చెప్పారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రధాని మోదీ ఆశయమన్నారు. బలమైన భారత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని కృషి చేస్తున్నారని కొనియాడారు. మోదీ రాకతో ఏపీకి రూ.2.1 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, అలాగే 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు మోదీ అంటూ కొనియాడారు. గత ఐదేళ్లలో అవినీతి, అరాచక పాలనతో ఏపీలో అంధకారం నెలకొందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దార్శనికులంటూ పవన్ కళ్యాణ్ కొనియాడారు.

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు పడిందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఎపిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అయితే గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎపి ఎంతగానో నష్టపోయిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విశాఖలో ప్రధాని సమక్షంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగిన సందర్భంగా జరిగిన సభలో సిఎంచంద్రబాబు మాట్లాడారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోదీ ప్రధానిగా ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోదీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం' అని చంద్రబాబు వివరించారు. 'మోదీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు' అని చంద్రబాబు కొనియాడారు. అంతకుముందు ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన రోడ్ షో అదిరిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఎక్కడ లేని ఉత్సాహం వస్తోందని చంద్రబాబు తెలిపారు. విశాఖ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున నమస్కారాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. సభకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రధాన మంత్రిపై ప్రజలు నమ్మకం చూపిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ ప్రజలకు మోదీపై నమ్మకం, విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా రూ.2.08,545 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి సంఘటన తన జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమెదటిసారిగా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..' విశాఖ రైల్వేజోన్ కల సాకారమైంది. రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాం. ఏడు రైల్వే ప్రాజెక్టులకు సైతం శంకుస్థాపనలు చేసుకున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు వస్తోంది. పూడిమడక దగ్గర ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు శంకుస్థాపన చేసుకున్నాం. ఏపీ చరిత్రలోనే ఇది నిలిచిపోయే రోజు. భవిష్యత్‌లోనూ మా కూటమి కొనసాగుతుంది. ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీఏనే. మేమంతా మోదీతోనే ఉంటాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ప్రజలకు దగ్గరైన వ్యక్తి మోదీ. మా కాంబినేషన్ ఎప్పటికీ ఉంటుంది. ప్రధానిగా మోదీ ఉంటారు. ప్రపంచం మెచ్చే నాయకుడు మోదీ. దేశం కోసం పనిచేసే నాయకుడు మోదీ' అని చెప్పారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, టీజీ భరత్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

## కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు

అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## సంపాదకీయం

# రేషన్ బియ్యం అక్రమాలపై చర్యలేవీ !



పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలోబియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేశాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యం ధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈ పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ధ అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం. ఈ బియ్యం ఆటో, లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రానిదని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్‌లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిదర్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. కాకినాడ ఓడరేవులో సిద్ధంగా వున్న ఓడను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీ చేసి సీజ్ చేయమని ఆదేశించారు. విశాఖపట్నం ఓడరేవులో రాష్ట్ర సివిల్ సప్లరు శాఖ మంత్రి ఇలాగే ఓ ఓడను తనిఖీ చేసి అందులో వున్న బియ్యం పేదల బియ్యమేనని ప్రకటించారు. ఇక తెలంగాణలో ఎంత దోచకున్నారో కిక్కురుమనడం లేదు. ఒకవైపు తిండి లేక పేదలు అల్లాడుతుంటే ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందే. అధికార పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడంవల్ల, అందులో ఎక్కువ మంది బియ్యం అమ్ముకునే వారు వుండే అవకాశం ఉంది. కానీ అత్యధిక పేదలు రేషన్ బియ్యంతోనే నెలలో కొద్ది రోజులైనా కడుపు నింపుకుంటున్నారు. ఇలా అక్రమాలను పక్కన పెట్టి సన్న బియ్యం ఇస్తామని ఒకరు, నాణ్యమైన బియ్యం ఇస్తామని మరొకరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత...బియ్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. రేషన్ కార్డులకు ఇస్తున్న బియ్యానికి కిలో రూ.43.50 ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇంత ఖర్చు చేసినా పేదలకు మంచి బియ్యం ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నది కూడా ప్రశ్నే. ధాన్యం సేకరణ నుండే పాలకులు,ఉన్నతాధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రీసైక్లింగ్‌కు పాల్పడుతున్నారు. నివాస ప్రాంతాల్లో స్టోర్ల ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నేరుగా ఇతర రాష్ట్రాలకు తరలించి నాయకులు అప్పనంగా సంపాదించుకుంటున్నారు. గ్రామాల వారీగా కార్డులు ఉన్నవారి వివరాలు సేకరించి, అందులో పేదలు ఎంతమందన్నది గుర్తించాలి. నిజమైన పేదలకే బియ్యం అందాలి. బియ్యం ధరలను కూడా సవరించాలి. అప్పుడే ఈ పథకంలో అక్రమాలను నిరోధించగలం. ప్రజా పంపిణీలో అక్రమాలను అరికట్టాలి. దోషులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అసలు సిసలు పేదలకు అందించాలి.సార్వత్రిక ప్రజా పంపిణీ అమలు కొరకు ఉద్యమించాలి. అయితే పేదలు ఎవరన్నది కూడా నిర్వచించాలి. ఇన్నేళ్లుగా వారు పేదలుగానే ఎందుకు మగ్గుతున్నారో అధ్యయనం చేయాలి. ఇన్నేళ్లుగా పథకాలు వారికి అందుతున్నా ఎందుకు పేదరికం నుంచి బయటపడడం లేదో కూడా అధ్యయనం చేయాలి. ప్రభుత్వాలు కేవలం ప్రేక్షకపాత్రను వదిలి పనిచేయాలి.

# నీరుగారుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం

**ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా తగ్గని పేదరికం**

**కేంద్ర, రాష్ట్రాల తీరుతో మోసపోతున్న జనం**



న్యూఢిల్లీ,జనవరి8 : ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం నీరుగారింది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా పేదరికం మాత్రం తగ్గడం లేదు. ఏటికేడు ఉచిత పథకాల రూపకల్పన దీనిని సూచిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో జనం మోసపోతున్నారు. పేదరికం పెరగడంతో రక్తహీనత, తల్లీబిడ్డల మరణాలు పెరిగిపోయాయి. దీంతో జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం మందికి సబ్సిడీ ధాన్యం అందివ్వాలని కేంద్రం నిర్ణయించింది. కరోనా సమయంలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 2020 జనవరి 1నుండి ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఇంత కాలంగా ఆహార ధాన్యాల సబ్సిడీ అందిస్తున్న పేదరికం, ఆకలి బాధలు తగ్గకపోగా పెరిగాయి. ప్రపంచ ఆకలి సూచికలో 156 దేశాల్లో మన దేశం 110వ స్థానంలో ఉంది. సార్వత్రిక ప్రజా పంపిణీ విధానం అమలు చేయడం దీనికి కీలక పరిష్కారం అని సూచనలు వస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ ప్రభుత్వం తమ వ్యాపార, కంపెనీల ప్రయోజనాల కోసం ఆహార పంటల సాగును తగ్గించి, వాణిజ్య పంటలను బలవంతాన అమలు చేయించారు. చరిత్రలో ఎన్నడూ ఎరగని ఆకలి, కరువులతో కోట్ల మంది భారతీయులు చనిపోయారు. స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆహార పంటల అభివృద్ధికి కొన్ని చర్యలు చేపట్టినా, ప్రజల ఆకలి బాధలను తీర్చలేకపోయింది. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు 1960వ దశకంలో చైనా, పాకిస్తాన్‌లతో వచ్చిన యుద్ధాలు ఆహారధాన్యాల సమస్యను మరింత తీవ్రం చేశాయి. తిండిగింజల కొరత పెరిగింది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ఆవిర్భవించింది. 1964లో ఆహారధాన్యాల కమిటీని ఏర్పాటు చేసి ఒకవైపు ఆహారధాన్యాల ధరల పెరుగుదలను, అక్రమ నిల్వలను అరికట్టడం, మరోవైపు పేదలకు తక్కువ ధరకు ఆహారధాన్యాలు అందించడం ప్రారంభించారు. హరిత విప్లవం తర్వాత 1970-80 మధ్య గిరిజన ప్రాంత ప్రజలకు, క్రమంగా గ్రామ, పట్టణ పేదలకు విస్తరించారు. 1992 జూన్ నుండి పునరుద్ధరించబడిన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కరువు పీడిత ప్రాంతాలు, గిరిజన, ఎడారి ఉన్న 1775 ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. 1977 నుండి లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ఆహార ధాన్యాలు అందించారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న వారికి కుటుంబానికి 20 కిలోల చొప్పున బియ్యం, పేదల్లో మరింత పేదరికంలో వున్న వారికి 2002 నుండి అంత్యోదయ అన్న యోజన పథకం ద్వారా కటుంబానికి 35 కిలోలు ఇచ్చారు. ఎన్.టి.రామరావు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన రేషన్ బియ్యం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ పథకాన్ని రద్దు చేయాలని ప్రయ త్నించిన కాంగ్రెసు తర్వాతి కాలంలో రూపాయికే కిలో బియ్యం హామీ ఇవ్వాల్సి వచ్చింది. చంద్రబాబు ఈ బియ్యం పథకాన్ని కుదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. . వైసిపి పాలనలో ఇంటి వద్దకే బియ్యం అందించాల్సి వచ్చింది. ఇంత చేసినా రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 54 శాతం మందికి మాత్రమే రేషన్ బియ్యం అందుతుంది. 2020 జనాభా ఆధారంగా చూస్తే 50 శాతం మందికి మాత్రమే అందుతుంది. బియ్యంతో పాటు, చక్కెర, కందిపప్పు, ఆయిల్, కిరోసిన్ లాంటి సరుకులు ఇవ్వాల్సి వుండగా బియ్యం మాత్రమే పంపిణీ అవుతుంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధితో జనం అల్లాడిపోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న పాలకులు పేదలకు అవసరమైన కనీస నిత్యావసర సరుకులను మాత్రం ప్రజా పంపిణీ ద్వారా అందించడం లేదు. లక్షల టన్నుల ధాన్యం భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో మగ్గిపోతున్న పేదలకు ఎందుకు పంచడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా పాలకుల తీరు మారలేదు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులను గట్టెక్కించే ప్రయత్నాలు చేయడం లేదు. దేశానికి సరిపడా తిండిగింజలు ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడం లేదు. దేశ ఆహార భద్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎఫ్‌సిఐ గోడౌన్లను మూసివేయడం లేదా ప్రైవేటీకరించడం ఈ ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది.గత 13 సంవత్సరాలుగా జనాభా లెక్కలు సేకరించకుండా 2011 లెక్కల ఆధారంగానే ప్రస్తుత ప్రజా పంపిణీ అమలు చేస్తున్నారు. ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు అంటూ ఈ పథకాన్ని కుదించడానికి అనేక ప్రయత్నాలు కేంద్రం చేస్తోంది. 2013-14లో ఆహార సబ్సిడీ కోసం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 0.8 శాతం ఖర్చు చేస్తుండగా, 2019-20లో 0.5 శాతానికి తగ్గించివేశారు. కరోనా సమయంలో అనివార్యంగా 2021-22లో 1.2 శాతానికి పెంచి ఆ తర్వాత 2023-24లో 0.7 శాతానికి తగ్గించివేశారు. ఎఫ్.సి.ఐ ద్వారా ఇస్తున్న సబ్సిడీకి 2021-22లో రూ.2,08,929 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ. 1,37,207 కోట్లు మాత్రమే కేటాయించింది. దీనివల్ల బియ్యం, గోధుమల సేకరణ తగ్గింది. 2015-16లో 342.18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించగా, 2022-23లో 434.83 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు. ఇదే కాలంలో గోధుమల సేకరణ 57 శాతం తగ్గింది. ఇవన్నీ సమీక్షించి పక్కాగా పథకాలను అమలు చేయాల్సిన సమయం ఇది.



# తిరుమలలో పూర్తికావచ్చిన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

**పదిరోజులపాటు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం**

**మహాకుంభమేళాలలో తిరుమల నమూనా ఆలయం**

తిరుమల,జనవరి8 : తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ఇలవైకుంఠం తిరుమలలో ఏటా వైకుంఠ ఏకాదశికి భారీగా భక్తులు తరలివస్తారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 10 రోజులపాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచుతామని, అందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టామని టిటిడి ఈఓ శ్యామలా రావు ప్రకటించారు. మహాకుంభమేళలో టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుందని తెలిపారు. 2.89 ఎకరాల భూమి కుంభమేళా లో కేటాయించారని, అక్కడ నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. శ్రీవారి ఆలయంలో జరిగే అన్నీ సేవలు, కైంకర్యాలు నమూనా ఆలయంలో నిర్వహిస్తామన్నారు. జనవరి 18, 26.. ఫిబ్రవరి 3, 26 తేదిలలో కళ్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల నుండి కుంభమేళాకి కళ్యాణ రథం ప్రారంభించారు. ఇకపోతే వైకుంఠ ద్వార దర్శన టికెట్లు ఉన్న వారికే పది రోజుల పాటు దర్శనం, టికెట్లు లేకుంటే దర్శనం లేదు అని స్పష్టం చేశారు. పది రోజుల్లో 7 లక్షలమంది దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 9 న సర్వదర్శన టికెట్లు జారీ నిలిపివేస్తున్నామని తెలిపారు. సిఫార్సు లేఖలు రద్దు చేశామన్నారు. వసతి ఎవరు ముందు వస్తే వారికే కేటాయిస్తామని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 10న ఉదయం 4:30 గంటలకు విఐపీ దర్శనం ఉందన్నారు. 8:30 గంటలకు సామాన్య భక్తులు దర్శనం ఉంటుందన్నారు. ఏకాదశి నాడు స్వర్ణ రథం ఊరేగింపు ఉంటుందన్నారు. 12 గంటలకు వాహన మండపంలో భక్తులు కోసం ఉత్సవమూర్తు లుంటారని తెలిపారు. ద్వాదశి నాడు శ్రీవారి పుష్కరిణి లో చక్రస్నానం ఉంటుందన్నారు. 9వ తేది ఉదయం 5 గంటలకు తిరుమల తిరుపతి లో 94 కౌంటర్ లో టోకెన్ లు కేటాయిస్తున్నామన్నారు. 10, 11, 12 తేదిలకు 9 తేది కేటాయింపులున్నాయన్నారు. తక్కిన రోజుల్లో ఏరోజుకారోజు మూడు ప్రదేశాలలో టోకెన్ కేటాయిస్తామన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కేటాయించామన్నారు. ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామన్నారు. 12 వేల వాహనాలకు వాహన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విఐపీలకు రాంభకిచ వద్దే వాహనాలు అనుమతిస్తామన్నారు. భద్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. టోకెన్ ఇచ్చే కేంద్రాల వద్ద విజిలెన్స్, పోలీసుల సహాయంతో ఏర్పాట్లు చేశామన్నారు. అన్న ప్రసాద కేంద్రం ఉదయం ఆరు గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆలయంలో అలంకరణ ప్రత్యేక నిపుణులతో చేయిస్తున్నామన్నారు. మూడువేల శ్రీవారి సేవకుల సేవలు వాడుకుంటామని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైకుంఠ ఏకాదశికి విఐపీల తాకిడి అధికంగా ఉన్న సందర్భంగా ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తామన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు టికెట్ పైనే రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా తిరుమలలో రూట్ మ్యాప్ తెలుసుకోవచ్చునని చెప్పారు. మూడు వేలమందితో వైకుంఠ ఏకాదశి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

# భారత భూభాగం ఆక్రమణ

**బంగ్లా కథనాలను తిప్పికొట్టిన బిఎస్ఎఫ్**



న్యూఢిల్లీ,జనవరి8 : భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ ఖండించింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. 'నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్దా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి' అని బీఎస్ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది. అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్నట్లు బీఎస్ఎఫ్ వివరించింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్ఎఫ్ అభిప్రాయపడింది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది. మాల్దా జిల్లాలో సుక్‌దేబ్‌పుర్‌లో సరిహద్దుల వెంట బీఎస్ఎఫ్, బీజీబీ గార్డ్స్‌కు మధ్య ఫెన్సింగ్ విషయంలో గొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ తర్వాత బీఎస్ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలు పెట్టారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

అమరావతి,జనవరి8 : పుత్తడి ధర మరోమారు పెరిగింది..! వరుసగా మూడు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 2024లో గోల్డ్ రన్ హై స్పీడ్‌లో సాగింది. ఈ 2025లో కూడా అంతకుమించి బంగారం పరుగులు తీస్తుందని వ్యాపారవేత్తలు అంటున్నారు. దేశీయ మార్కెట్లో రూ.90 వేలకు చేరే ఛాన్స్ ఉందంటున్నారు..! ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి పై రూ.100 పెరగగా, 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (జనవరి 8) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.72,250గా.. 24 క్యారెట్ల ధర రూ.78,820గా ఉంది. మరోవైపు నిన్న భారీగా పెరిగిన వెండి ధర నేడు స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.92,500గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి రూ.లక్షగా కొనసాగుతోంది.



# చలికాలంలో హైబీపీ ఉన్నవారు జాగ్రత్త.. బీపీని ఇలా కంట్రోల్ చేయండి..!



ప్రస్తుత తరుణంలో హైబీపీ అనేది చాలా మందికి వస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వాళ్లకే వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా హైబీపీ బారిన పడుతున్నారు. ఇందుకు ఒత్తిడే ప్రధాన కారణమని తెలుస్తోంది. దీని వల్ల చాలా మందికి గుండె జబ్బులతోపాటు హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయి. దీంతో యుక్త వయస్సులోనే ప్రాణాలను కోల్పోతున్నారు. కనుక ఎవరికైనా హైబీపీ ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. ఇక సైంటిస్టుల అధ్యయనాల ప్రకారం చలికాలంలో హార్ట్ ఎటాక్‌లు ఎక్కువగా వస్తాయని తేలింది. ఈ సీజన్‌లో రక్త ప్రసరణ సరిగ్గా ఉండదు. దీంతో బీపీ పెరుగుతుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంటుంది. కనుక చలి కాలంలో ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంటుంది.

**యోగా, ధ్యానం..:** చలికాలంలో పలు సూచనలు పాటించడం వల్ల గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీంతోపాటు హైబీపీ కూడా తగ్గుతుంది. బీపీ తగ్గేందుకు గాను పలు సూచనలు పాటించాలి. ముఖ్యంగా రోజూ ఉదయం యోగా చేయాలి. అలాగే శ్వాస వ్యాయామాలపై దృష్టి సారించాలి. ముఖ్యంగా ప్రాణాయామం చేయాల్సి ఉంటుంది. దీని వల్ల ఎంతో మేలు జరుగుతుంది. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి అనే బీపీ పెరిగేందుకు ప్రధాన కారణం అవుతుంది. కనుక ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకు గాను రిలాక్సేషన్ పద్ధతులను పాటించాలి. ముఖ్యంగా డీప్ బ్రీతింగ్, మెడిటేషన్ వంటివి చేస్తుంటే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో బీపీ అదుపులో ఉంటుంది.

**ఉప్పు..:** రోజువారి ఆహారంలో మనం ఉప్పును తింటుంటాం. కానీ బీపీ ఉన్నవారు అసలు ఉప్పును మానేయడమే మంచిది. లేదంటే రాక్ సాల్ట్ లేదా పింక్ సాల్ట్ వాడాలి. దీని వల్ల బీపీ పెరగదు. ఆహారంలో ఉప్పు శాతాన్ని తగ్గించడం వల్ల బీపీ గణనీయంగా తగ్గుతుంది. ఈ సీజన్‌లో ఎక్కువగా సూప్‌లు తాగుతారు, వీటిల్లో ఉప్పు అధికంగా ఉంటుంది. కనుక సూప్‌లను తాగకపోవడమే మంచిది. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. అన్ని రకాల పోషకాలు ఉండే ఆహారాలను తింటుంటే బీపీ అదుపులోకి వస్తుంది.

**మద్యం..:** హైబీపీ ఉన్నవారు మద్యం సేవించడం మానేయాలి. మద్యం వల్ల బీపీ పెరుగుతుంది. ఇది బ్రెయిన్ స్ట్రోక్‌కు దారి తీస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారు ఎట్టి పరిస్థితిలోనూ మద్యం సేవించకూడదు. ఇక చలికాలంలో మనకు సహజంగానే పెద్దగా దాహం అనిపించదు. అలాంటప్పుడు నీళ్లను కూడా తక్కువగా తాగుతాం. కానీ రోజుకు శరీరానికి అవసరం అయినన్ని నీళ్లను మాత్రం కచ్చితంగా తాగాల్సిందే. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. రోజుకు కనీసం 7 నుంచి 8 గంటల పాటు నిద్రపోయే వారికి బీపీ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. కనుక రోజూ తగినన్ని గంటల పాటు నిద్రించాలి. అలాగే రోజూ ఒకే టైముకు నిద్రించి ఒకే టైముకు నిద్ర లేవాలి. ఇలా చేస్తుంటే బీపీ అసలు ఎప్పటికీ పెరగదు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**బరువు..:** బరువు పెరగకుండా చూసుకుంటే బీపీ నియంత్రణలోనే ఉంటుంది. హైబీపీ ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. చిన్నగా కాస్త బరువు పెరిగినా చాలు అది బీపీపై ప్రభావం చూపి స్తుంది. కనుక అధిక బరువును తగ్గించుకోవాలి. శీతల పానీయాలను అధికంగాసేవించకూడదు. పూర్తిగామానేస్తేఇంకా మంచిది. చలికాలంలో అసలే తాగకూడదు. ఇలా పలు సూచనలను చలికాలంలో పాటించడం వల్ల హైబీపీని తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్‌ల బారిన పడకుండా ఉంటారు.

# ఒత్తిడి నుంచి బయిట పడేదెలా...

## రేవంత్ వ్యూహం ఏమిటే..



హైదరాబాద్, జనవరి : ఆంధ్రప్రదేశ్ లో సినిమా ధరలను పెంచేశారు. సంక్రాంతి పండగకు విడుదలయ్యే సినిమాలకు అధిక ధరలకు విక్రయించేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చేసింది. రోజుకు ఐదు షోలకు కూడా అనుమతి ఇచ్చింది. తెలంగాణలో సంధ్య థియేటర్ జరిగిన తర్వాత కూడా ఏపీ ప్రభుత్వం టాలీవుడ్ ను దూరం చేసుకోలేక ఈరకమైన నిర్ణయం తీసుకుందన్న విమర్శలు సోషల్ మీడియాలో బహిరంగంగా వినిపిస్తున్నాయి. అయితే ఆ సంఘటన ఏపీలో జరగకపోవడంతో అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తుందనుకోవాలి. అలాగే హీరోలు, సినీ నటులు థియేటర్లకు రాకుండా కూడా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశముంది. ఒక్కొక్క టిక్కెట్ ధరను ఆరువందల రూపాయల వరకూ పెంచారు. అయితే తెలంగాణలో ఇప్పటి వరకూ సంక్రాంతి సినిమాలకు సంబంధించి టిక్కెట్ల ధరలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నెల 10వ తేదీన గేమ్ ఛేంజర్ విడుదల కానుండటంతో పాటు బాలకృష్ణ సినిమా డాకూ మహారాజ్, వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు విడుదలవుతున్నాయి. ఈ సినిమాలకు టిక్కెట్ల ధరలను పెంచాలని నిర్మాతలు సహజంగా కోరే అవకాశముంది. ఇప్పటికే తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి టిక్కెట్ల ధరల పెంపు, అదనపు షోలకు అనుమతులపై చర్చించినట్లు చెబుతున్నారు. అయితే నిర్ణయం మాత్రం ఇంకా బయటకు వెల్లడి కాలేదు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం టిక్కెట్ ధరల పెంపునకు అనుమతి మంజూరు చేస్తే మాత్రం మొన్న పెరిగిన పరపతి మాత్రం దిగజారే అవకాశముంటుంది. ఎందుకంటే అల్లు అర్జున్ అరెస్ట్ తో కొంత ఇమేజ్ పెంచుకున్న తెలంగాణ సర్కార్ తిరిగి అదే తప్పును చేస్తే మాత్రం ప్రజలు ఓస్ ఇంతేనా? అన్న రీతిలో పెదవి విరుస్తారన్నది గ్యారంటీ. ఇటీవల టాలీవుడ్ పెద్దలతో జరిగిన సమావేశంలోనూ టిక్కెట్ల ధరల పెంపుదల, బెనిఫిట్ షోలకు అనుమతి లేదని చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటే కేవలం దిల్ రాజు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న విమర్శలను ఎదుర్కొనక తప్పదు. ఇప్పటికే సోషల్ మీడియాలో దీనిపై కామెంట్స్ కనపడుతున్నాయి. ఏపీలో ధరలు పెంచడంతో ఇక్కడ కూడా ధరలు పెంచాలని నిర్మాతలు కోరుతున్నారు. మరి రేవంత్ సర్కార్ ఏం చేస్తుందన్నది వేచి చూడాల్సిందే.

పోలవరంపై అధ్యయనం: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ గురువైన చంద్రబాబుకు మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ పై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కు చెందిన ఐఐటీబృందంతో వెంటనే అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. నెల రోజుల్లోగా దీనిపై తమకు సమగ్రమైన నివేదికను సమర్పించాలని కోరారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ఐఐటీ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని కూడా నియమించనున్నారు. ప్రధానంగా పోలవరం కారణంగా భద్రాచలానికి ఏర్పడే ముప్పును తెలియజేయాలని రేవంత్ రెడ్డి కోరారు. 2027లో గోదావరి వరదల కారణంగా భద్రాచలం మునిగిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు బనకచర్ల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యంతరం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీకి మన అభ్యంతరాలను తెలియజేయాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. వరద జలాల ఆధారంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆ ప్రాజెక్టును నిర్మిస్తున్నారని రేవంత్ రెడ్డి తెలంగాణ మంత్రి వర్గ సమావేశంలో అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే కేంద్ర జలనరుల శాఖకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గోదావరి నది నుంచి నీటిని కృష్ణానదికి తరలించి అక్కడి నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు మళ్లించి అక్కడి నుంచి రాయలసీమలోని అన్ని జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాకు కూడా నీటిని సరఫరా చేయాలన్నది ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యమన్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలంలో పాటు అనేక గ్రామాలు నీట మునుగుతున్నాయని, గోదావరి నీటిని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టులను నిర్మించి తరలించడంపై రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి "గేమ్ ఛేంజర్" అని చెప్పిన ప్రాజెక్టుపై అభ్యంతరాలను తెలియజేస్తూ లేఖలను రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కేవలం వరద నీటిని మాత్రమే తరలిస్తున్నామని, వృధాగా పోయే నీటిని మాత్రమే రాష్ట్రానికి వినియోగించాలని నిర్ణయమని ఏపీ తరుపున వాదన వినిపిస్తుంది. కానీ దానివల్ల తెలంగాణకు కూడా నష్టమేనని ఆ ప్రాంత అధికార పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# తీవ్రంగా ఉన్నది నిజమే.. కానీ భయపడాల్సిన అవసరం లేదు

బీజింగ్, జనవరి 7,: కరోనా మిగిల్చిన విషాదం, నష్టాన్ని మర్చిపోకముందే.. చైనాలో మరో వైరస్ వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది, ఇతర దేశాలకూ ఈ వైరస్ వ్యాప్తికి సంబంధించిన నివేదికల మధ్య, చలికాలంలో సంభవించే శ్వాసకోశ వ్యాధుల కేసులు గతేడాది కంటే ఈ సంవత్సరం తక్కువగా ఉన్నాయని చైనా తెలిపింది. విదేశీయులు బీజింగ్‌కు వెళ్లొచ్చని, ఎలాంటి ప్రమాదమూ, రిస్క్ లేదని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. "ఉత్తరార్ధగోళంలో శీతాకాలంలో సాధారణంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు గరిష్ట స్థాయిలో ఉంటాయి. కానీ అంతకుముందు సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది చైనాలో ఇన్ఫ్లుఎంజా ం, ఇతర శ్వాసకోశ సంబంధిత వ్యాధులు తక్కువ స్థాయిలో వ్యాప్తి చెందాయి" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ చెప్పారు. "చైనాలోని పౌరులు, విదేశీయుల ఆరోగ్యం గురించి చైనా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నాను. చైనాలో ప్రయాణించడం సురక్షితమే" అని తెలిపారు.రీసెంట్ గా చైనాలో వెలుగులోకి వచ్చిన హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ అనే వైరస్.. ఇప్పుడు ఇతర దేశాలనూ వణికిస్తోంది. సోషల్ మీడియాలోనూ ఈ వైరస్ కు సంబంధించిన పోస్టులు, వైరల్ అయ్యాయి. అనేక వీడియోల్లో ఆస్పత్రులు పేషెంట్స్ తో కిక్కిరిసినట్టు కనిపించాయి. ముఖానికి మాస్క్ లతో జనాలు కుప్పలు కుప్పలుగా కనిపించాయి. ఇవి నెటిజన్లతో పాటు ఇతరులకూ భయాందోళనలకు గురిచేశాయి, ఆల్రెడీ కొవిడ్ తో నానా అవస్థలు పడిన జనం... మళ్లీ ఆ రోజులు వస్తాయా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనాతో కోల్పోయిన తమ బంధువులు, స్నేహితులను తలచుకుని.. లాక్ డౌన్ వంటి పరిస్థితుల్ని తలచుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధుల నివారణ, నియంత్రణకు సంబంధించి నేషనల్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ చైనా జారీ చేసిన మార్గదర్శకాలను కూడా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రస్తావించింది. చైనాలో మెటాప్న్యూమోవైరస్ వ్యాప్తి గురించి ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ సమాచారాన్ని అందించారు. ఇది తీవ్రంగా ఉన్నప్పటికీ, భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. "ఇది పెద్ద ఆందోళనకు కారణమని మేం నమ్మం. ఎందుకంటే ఇది జలుబు వంటి లక్షణాలను కలిగించే సాధారణ శ్వాసకోశ వైరస్. కొన్ని సందర్భాల్లో, ఫ్లూ లాంటి లక్షణాలను కలిగిస్తుంది. ముఖ్యంగా వృద్ధులు, ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో ఈ లక్షణాలు కనిపించవచ్చు" అని డాక్టర్ గోయల్ వివరించారు. "కానీ అందరూ అనుకుంటున్నట్టు ఇది అంత అత్యంత తీవ్రమైన వ్యాధి, అనారోగ్యం కాదు. ఎవరూ దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చలికాలంలో సాధారణంగానే శ్వాసకోశ వైరస్ ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి. ఆస్పత్రుల్లో ఇప్పటికే ఇందుకు కావల్సిన పడకలు, సౌకర్యాలు చేశాం. దీనికి నిర్దిష్ట యాంటీవైరల్ మందులు అవసరం లేదు. ఈ వైరస్‌కు నిర్దిష్ట మందులు కూడా లేవు" అని అతుల్ చెప్పారు.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వ లేకనే ధర్నాలు

**- కేటీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదు**

**-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విమర్శించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ కే గార్డెన్స్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నార ని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంద న్నారు. నియోజకవర్గంలో రూ.239 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు రూ.59.20 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ -రేస్ ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటి గా ఉందన్నారు. ఒకవైపు విచారణకు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తానని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో హైకోర్టులో పిటీషన్ వేశారని అన్నారు. హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని విజయరమణ రావు సూచించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తను చేసుకోపోతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భుతగడ్డ సంపత్, బండారి రామ్మూర్తి, సందనవేమీ రాజేందర్, తూముల సుభాష్, అశ్రాఫ్, సయ్యధ మస్రథ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమార్, గాజుల రాజమల్లు, సామ రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, అల్ల సుమన్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, సర్వర్, మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పంపిణీకి ఏర్పాట్లు

గుంటూరు, జనవరి 8, : రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనుంది. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో కలిపి ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ స్కీమ్ అమలుకు సర్కార్ ప్రయత్నాలు మొదలుపెట్టింది.ఏపీలో కూటమి ప్రభుత్వం...ఎన్నికల హామీల్లో ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రయత్నిస్తుంది. తాజాగా అన్నదాత సుఖీభవ పథకంపై ప్రభుత్వం అప్డేట్ ఇచ్చింది. కొత్త సంవత్సరంలో రైతులకు శుభవార్త చెప్పింది. రైతుల సంక్షేమానికి సంబంధించిన అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ఇటీవల కేబినెట్ లో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి మూడు విడతల్లో రూ.6 వేలు ఇస్తుంది. పీఎం కిసాన్ నిధులతో కలిపి రూ.20 వేలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.పీఎం కిసాన్ నిధులు తరహాలో మూడు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని భావిస్తుంది. ఈ మేరకు కేంద్రం ఒక్కో విడతలో ఎంత మొత్తం నిధులు విడుదల చేస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం ఎంత విడుదల చేయాలని విషయాలపై చర్చిస్తుంది. త్వరలోనే అన్నదాత సుఖీభవ విధి విధానాలను ఖరారు చేసి పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అర్హత ఉన్న ప్రతిరైతుకు ఏడాదికి రూ. 20వేలు అందిస్తామని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ మేరకు ఇటీవల బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 4,500 కోట్లను కేటాయించారు.అన్నదాత సుఖీభవ నిధులను ఈ ఏడాది మే నెలలో విడుదల చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇటీవల నరసాపురంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ...అన్నదాత సుఖీభవ పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మత్స్యకారులకు మే నెలలోనే రూ.20 వేలు అందిస్తుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ కు ఘన సన్మానం..

### యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్..



జమ్మికుంట డిసెంబర్ : ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆదేశాలతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో, ఇటీవల మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగినది. అందులో భాగంగా ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులుగా పెద్ది కుమార్ ను నియమించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, సూచనలు, సలహాలతో ఇల్లందకుంట మండలంలో పార్టీ నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషిచేయాలని పెద్ది కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో:- యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది శివ, జమ్మికుంట అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ఇల్లందకుంట ఉపాధ్యక్షులు గైకోటి రాజు, యువజన నాయకులు కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్, ఏబూషీ అజయ్, పచ్చిమట్ల భాను, గూడెపు ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మరియు అనార్యోకరమైన మాంసం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

### బద్వేలు మునిసిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి

బద్వేలు : బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డులో గల మటన్ షాప్ లను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ జంతువధశాల (ప్రైవేట్) నందు పరిశుభ్రంగా ఉంచాలని బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు మంగళవారం ఆయన మాంసము విక్రయించే దుకాణాలను పరిశీలించారు జంతువధశాల (ప్రైవేట్) నందు అపరిపరిశుభ్రంగా వుంది. వారం లోపు అంతాశుభ్రం చేసుకొని పరిశుభ్రం చేసుకోవాలన్నారు. అనారోగ్యకరమైన జంతుమాంసం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదు. అట్లు చేసిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. షాప్ ల యందు తప్పక కుండా మాంసం ధరల పట్టిక అమర్చవలెను. షాప్ ల యందు అపరిశుభ్రంగా వుంచుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. చనిపోయిన జీవాలు,కోళ్ళు మాంసం మరియు అనారోగ్య కరమైన జీవాల మాంసం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. షాప్ ల నుండి వచ్చే వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లో బయట వేయరాదు. వేసినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. షాప్ ల నుండి వచ్చే వ్యర్థాలు చెత్త సేకరణ వాహనాలలో మాత్రమే వేయవలెను. శానిటేషన్ సెక్రెటరీ లు మటన్,చికెన్ షాప్ ల పై వద్ద ప్రత్యేక దృష్టితో పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. షాప్ ల ముందు అపరిశుభ్రత,ట్రాఫిక్ అంతరాయం,దుర్వాసన రావటం వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతుందనీ ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయి. చికెన్ షాప్ ల దగ్గర గానీ మరియు లోపల గాని పరిశుభ్రంగా వుంచుకుంటూ దుర్వాసన రాకుండా చూడకుంటే తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. లోడింగ్ అన్ లోడింగ్ చేయునప్పుడు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారు. చికెన్ షాప్ ల వద్ద ట్రాఫిక్ కి అంతరాయం కలిగేలా నిర్మాణాలు,బోర్డులు వున్నాయని గమనించి తక్షణమే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను అదేశించారు

# అసత్యాల శంఖారావం



మూడు నెలలుగా చేసిన ప్రచారం, ప్రత్యక్షంగా బిజెపి అందించిన అధికారిక సహకారం, భక్తి పేరిట సామాన్యుల్లో కలిగించిన కదలిక .. వెరసి, ఆదివారం నాడు గన్నవరం దరి కేసరపల్లిలో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన హైందవ శంఖారావం పెద్ద జనసందోహం మధ్య జరిగింది. విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ మఠాలూ, శిబిరాలూ నిర్వహిస్తున్న స్వామీజీలు, సాధువులు వంద మందికి పైగానే వేదిక మీద ఆసీనులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం, సినిమా పాటల రచయిత అనంత్ శ్రీరామ్ లాంటి వాళ్లు వేదిక మీద నుంచి మాట్లాడారు. సాధారణంగా మతపరమైన సభలు హాజరైన వారి భక్తిప్రపత్తులను పెంచటానికో, నమ్మిన దేవుళ్లను, వారి బోధనలను స్మరించుకోవటానికో పరిమితమవుతాయి. ఈ 'హైందవ శంఖారావం' ఉద్దేశం అందుకు భిన్నమైనదని ఆ పేరులోనే స్పష్టంగా కనిపిస్తోంది. కాబట్టే, వచ్చిన వారిలో భక్తి ప్రపత్తులను పెంచటానికి కాకుండా ఇతర మతాల పైనా, వ్యవస్థలపైనా రెచ్చగొట్టే విధంగా వక్తలు తమ ప్రసంగాలు సాగించారు. హిందువులకు, హిందూ మతానికి ఇప్పటికిప్పుడు పెను ప్రమాదం ముంచుకొచ్చినట్టు, ఆ ప్రమాదం నుంచి హిందువుల ను రక్షించేందుకు తాము కంకణబద్ధులైనట్టు చెప్పుకొచ్చారు. దేవాలయాల నిర్వహణకు సంబంధించి స్వాతంత్ర్యం తరువాత అమల్లోకి తెచ్చుకున్న చట్టాలను, విధి విధానాలను నిందిస్తూ మాట్లాడారు. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కావాలనేది ఈ శంఖారావం ప్రధాన డిమాండు. దీనిచుట్టూ ఇంకో 11 డిమాండ్లు ఉన్నాయి. వీటిని ముందుకు తెస్తూ, పలువురు స్వామీజీలు అనేక అసత్యాలను వల్లించారు. చిన జీయరు స్వామి మాట్లాడుతూ, ఎన్ని నిముషాలు పూజ చేయాలో అధికారులే నిర్ణయిస్తే ఎలాగ? అంటూ ప్రశ్నించారు. దేవాలయాల్లో పూజలు, ఇతర కార్యకలాపాలకు సంబంధించి ఎక్కడా అధికారులు జోక్యం చేసుకోరు. ఆగమశాస్త్రమూ, స్థానిక సాంప్రదాయాలను బట్టి నిత్య సేవితాలు జరుగుతాయి. ఇతరత్రా సదుపాయాలను, ఏర్పాట్లను మాత్రమే ఆయా ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులూ చూడడం చాలా కాలంగా వస్తోంది. దాదాపుగా ఇది రాజులు, జమిందార్ల కాలం నాటి పద్ధతే! అప్పుడైనా, ఇప్పుడైనా పోషణ, పర్యవేక్షణ పాలకులదే.

1987లో జస్టిస్ చల్లా కొండయ్య కమిషన్ చేసిన సిఫార్సుల కారణంగానే హిందూ దేవాలయాలకు ఈ దుస్థితి దాపురించినట్టుగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం వక్కాణించారు. వాస్తవానికి ఆనాడు దేవాలయాల్లో నెలకొని ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను సరిదిద్దటానికి ఎన్టీఆర్ ప్రభుత్వం జస్టిస్ చల్లా కొండయ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జస్టిస్ చల్లా కొండయ్య 1979 %-% 80 మధ్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. ఆయన హయాంలో అనేక ప్రజోపకరమైన తీర్పులు వచ్చాయనే పేరుంది. ఎమర్జన్సీ కాలంలో అక్రమ బనాయించిన అనేక కేసులను ఆయన కొట్టేశారు. రూ.12 కోట్ల నిజాం నగల కేసు విషయంలో మార్గదర్శకాలను రూపొందించారు. దేవదాయ ధర్మదాయ కమిషన్ ఛైర్మన్‌గా%ొ% దేవాలయాల ఆస్తుల పరిరక్షణ, నిర్వహణపై ప్రభుత్వానికి పలు నిర్మాణాత్మక సూచనలు చేశారు. వాటి ఆధారంగా ఎన్టీఆర్ ప్రభుత్వం 1987లో దేవాదాయ చట్టాన్ని చేసింది. దేవాలయాల్లో వారసత్వ హక్కును రద్దు చేసింది. తిరుమల దేవస్థానంలో నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించింది. మిరాశి పేరుతో తిరుమల లడ్డూ ఆదాయం వ్యక్తులకు చేరకుండా అడ్డుకట్ట వేసింది. దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని ఒక క్రమపద్ధతిలో వినియోగించటానికి వీలైన మార్పులు ఈ చట్టం ద్వారా వచ్చాయి. ఆ చట్టమే దేవాలయాలకు పెద్ద అడ్డంకి అని ఎల్‌వి సుబ్రహ్మణ్యం పేర్కొనటం ఎవరి ప్రయోజనాల కోసం?సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ, 75 ఏళ్ల సినీరంగం మొత్తం మీద విమర్శలు ఎక్కుపెట్టేశారు. తన తాజా రాతలపై తలెత్తిన విమర్శలను సైతం మరచిపోయి, గతించిన సినీ పెద్దలకు కూడా సుద్దులు చెప్పే సాహసానికి తెగించాడు. కర్ణుడి పాత్రను ఉదాత్తంగా తీర్చిదిద్దటాన్ని ఎద్దేవా చేశారు. తెలుగు నాట పౌరాణిక చిత్రాలను రూపొందించిన పెద్దలు కొన్ని సినిమాల్లో వర్తమాన జీవితానికి దోహదపడేలా సన్నివేశాలకు రూపకల్పన చేశారు. కాబట్టే మాయాబజార్, దానవీర శూరకర్ణ వంటి సినిమాలు ఎప్పుడు చూసినా ఆ సంభాషణల్లో, సన్నివేశాల్లో వర్తమానీయత గోచరిస్తుంది. 'దానవీర శూరకర్ణ' సినిమాలో పుట్టుక కారణంగా కర్ణుడిని ద్రోణాచార్యుడు హీనంగా మాట్లాడినప్పుడు- దుర్యోధనుడు పాత్రధారి, మహానటుడు ఎన్టీఆర్ చెప్పిన డైలాగులు ఇప్పటికీ కరతాళధ్వానాలు అందుకుంటాయి. వ్యాసభారతంలోని ప్రధాన, ఉప కథల్లో కనిపించే అనేక ఉదంతాలను ఉటంకిస్తూ, వర్ణాధిపత్యాన్ని చీల్చి చెండాడిన వైనం ఇప్పటికీ మనువాదులకు జీర్ణం కాదు. బహుశా అలాంటి ధోరణితోనే అనంత శ్రీరామ్ అంతగా ఆవేశపడ్డారు. భారత రామాయణ కథల దేశంలోనూ, దేశం బయటా ఒకరి నుంచి ఒకరికి నోటి ద్వారా ప్రచారం అయ్యాయని, తరువాతి కాలంలో రకరకాలుగా గ్రంథస్థ అయ్యాయని అనంత్ శ్రీరామ్‌కి తెలీదని అనుకోలేం. భారత పఖండంలో 120కి పైగానే రామాయణ కథలు ప్రచారంలో న్నాయి. అవి దేనికది ప్రత్యేకం తప్ప ఒకదానిని మరొకట అవమానించటమో, తక్కువ చేయటమో కాదు. అనేక ద్వంద్వా పాటలను ప్రస్తావిస్తూ, 'ఈ గురివిందా, నీతులు చెప్పేది?' అంటూ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంకా విశ్వహిందూ పరిషత్ నేతల ఇతరులు ఈ వేదిక పైనుంచి హిందువులను భయపెట్టి, రెచ్చగొ విధంగా లవ్ జీహాద్ అంటూ అపోహలను గుప్పించారు. కల మెలసి జీవిస్తున్న చోట కులాంతర, మతాంతర వివాహాలు సహజం కానీ, పరివార్ శక్తులు లవ్ జీహాద్ అంటూ చాలాకాలంగా దుష్ప్రచారం చేస్తున్నాయి. హిందూ యువతీ యువకుల నిరుద్యోగంతో నిర్వీర్యం అవుతున్నా, మహిళలు అకృత్యాలక అన్యాయాలకు గురవుతున్నా, ధరలు పెరిగి జీవనం అస్తవ్యస్త అవుతున్నా, రైతులు నిత్యం సమస్యలతో సతమతం అవుతునా వారి పక్షాన నోరెత్తని విశ్వ హిందూపరిషత్ ఆలయాలను తవ గుప్పిట్లోకి తెచ్చుకోవటానికి నానా అబద్ధాలతో ఆరాటపడడం ఈ శంఖారావంలో స్పష్టంగా వినిపించింది. ఈ సభలో రాష్ట్రంలో బిజెపి ఎంపీలు, కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్యేల మాజీ ప్రజాప్రతినిధులు, బిజెపి నుంచి ఎన్నికల్లో పోటీ చేసినవారూ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ రెచ్చగొట్టుడు శంఖమూదారో ఈ దృశ్యం చెప్పకనే చెబుతోంది ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లోని సామరస్యాన్ని దెబ్బ తీసి మతోన్మాద శక్తులను అందటం ఎక్కించాలనేది ఈ పరివా పన్నాగం. రాష్ట్ర ప్రజలు ఆ పన్నాగాలను, ప్రయత్నాలను గుర్తిస్తార

## ఎన్ క్యూ ఏ ఎస్ లో అర్హత సాధించిన మోతే ఆరోగ్య ఉపకేంద్రం

### వైద్య సిబ్బందిని అభినందించిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

జగిత్యాల: మోతే ఆరోగ్య ఉపకేంద్రం జాతీయ ప్రమాణాలు(ఎన్ క్యూ ఏ ఎస్)పాటించి మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికిఅర్హత సాధించిన వైద్య సిబ్బంది కిజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ కొనియాడారు..స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎన్ క్యూ ఏ ఎస్ లో అర్హత సాధించిన కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మోతే ఆరోగ్య ఉపకేంద్రం వైద్య సిబ్బంది నిజిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ సన్మానించారు. జాతీయ ప్రమాణాలు పాటించి మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి అర్హత సాధించిన వైద్య సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.. . ప్రజలకు మరింత సేవ చేయడానికి తగినంత నిధులు సమకూరేలా (ఎన్ క్యూ ఏ ఎస్) లో అర్హత సాధించారని ఇలాగే జిల్లాలో మరిన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్హత సాధిస్తే గనక తగినంత నిధులు విడుదలై ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చునని సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ. శ్రీనివాస్, డాక్టర్ అర్చన, డాక్టర్. జైపాల్ రెడ్డి వైద్యాధికారులు డాక్టర్. సతీష్ డాక్టర్ సౌజన్య,ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఎంఎల్ హెచ్ పి డాక్టర్ స్వాతి, ఆరోగ్య కార్యకర్తలు జయమ్మ,రజిత ఆశా కార్యకర్తలు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మిద్దె తోట ను పరిశీలించిన పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు



భద్రాద్రి భద్రాచలం మంగళవారం రాజరాజేశ్వరి దేవాలయం వీధిలో నివాసముంటున్న మొక్కల ప్రేమిఖులు దివ్య మాధవ రావు దంపతులు వివిధ రకాల పండ్ల మొక్కలు, కురగాయ మొక్కలు, పూలమొక్కలు వారి డాబా పై పెంపకం చేపట్టారు. ఎన్నో అరుదైన రకాలు ఎర్ర చింత, ఫిగ్ , ఫ్యాషన్ ఫ్రూట్, రెడ్ జామూన్ , తైవాన్ గోవా, సీడ్ లెస్ నిమ్మ , బే లీఫ్,కేరం బోలా , మలేషియన్ డ్రాగన్ మొదలగు రకాలు ఆన్లైన్ ద్వారా తెప్పించి సాగు చేస్తున్నారు. మిద్దె తోటల పెంపక%శీ%లో ఎన్నో మెలుకువలు తెలుసుకొని అందరికీ ఆదర్శం గా నిలిచారు. వారే స్వయంగా కంపోస్టు ను తయారుచేసి మొక్కలకు వాడటం హర్శించ దగ్గ విషయం. హైదరబాద్ నుండి ఉద్యానశాఖ ఉన్నతాధికారులు కమిషనర్ జేడీలు , ఏడీలు చూసి ప్రశంసించారు. అదేవిధంగా గా నన్ను కూడా ఆహ్వానించి మిద్దె తోట ల పెంపకం డ్రిప్ మొదలు విషయాలగురించి అడిగి తెలుసుకున్నారు. నాక ఒక ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను బహుకరించారు. ఈ సందర్భగా డాక్టర్. గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన కూరలు ప%శీ%డ్లు , కూరగాయలు మనమే పెంచుకొని వాడటంవలన ఎన్నో రకాల వ్యాధుల బారిన పడకుండా ఉపశమనం లభిస్తుంది ఎన్నో పోషక విలువలు ఉన్న తాజా కూరలు తినటం ఆరోగ్యానికి మంచిది. మిద్దె తోటల గురించి ఆసక్తి ఉన్న వారు డాక్టర్ గొల్ల భూపతిరావునీ సంప్రదించగలరు.

## సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు

65 ఐ.టి, రెండు పీఆర్ఓ ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్,జనవరి7 :తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65 ఐ.టి. ఇన్స్ట్రక్టర్, ఇద్దరు పీఆర్ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి నుండి ఈనెల 10 వతేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఐ.టి. ఇన్స్ట్రక్టర్లకు ఎంటెక్ బీటెక్, ఎంసీఏ లలో కంప్యూటర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్ లోని దేశోద్ధారక భవన్ తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకాస్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

# రుణాల ఎగవేతదారులపై చర్యలేవీ !

మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశాన్ని దాటిన పలువురు బ్యాంక్ రుణాల ఎగవేతదారులను ఇప్పటికీ పట్టుకోలేక పోయారు. విజయమ్ మాల్యా,నీరవ్ మోడీ వంటివారు విదేశాల్లో తలదాచుకుని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. రుణాలను ఎగవేసి నింపాదిగా దేశం దాటినా వారిని వెనక్కి రప్పించలేక పోయారు. అప్పులు చేసి ఎగవేసి, దేశం విడిచిన వారి బతుకులే హాయిగా ఉన్నాయి. దేశంకోసం కష్టపడి పనిచేస్తూ ఉన్న ప్రజలు మాత్రం పన్నుల ఊబిలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. పన్నులు, ధరల భారతంతో దేశం అతలాకుతలం అవుతోంది. దివంతగత ప్రధాని మన్మోహన్ పదేళ్ల కాలం నాటి పరిస్థితితులకు మోడీ పదేళ్ల పాలను తేడాను గమనిస్తే ..ధరలు, పన్నులు ఎంతగా పెరగాయో గమనించవచ్చు. ఆర్‌బిఐ అందించిన లెక్కల ప్రకారమే 2020లో 2,154 గా ఉన్న ఉద్దేశపూర్వక ఎగవేతదారులు 2024కి వచ్చేసరికి 2,664కు పెరిగిపోయారు. బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగవేసే కార్పొరేట్ల నుంచి వాటిని రికవరీ చేయడానికి బదులు, ఈ కంపెనీలకు ప్రతి యేటా లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తోంది. అదే సమయంలో దేశానికి అన్నం పెట్టే రైతులు సంక్షోభంలో ఉన్నారు, వారి రుణాలను మాఫీ చేయమంటే కుదరదు పొమ్మంటోంది. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం వల్ల బ్యాంకులకు కలిగే నష్టాలను భర్తీ చేసేందుకు డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గింపు, మినిమమ్ బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే రుణాలపై అధిక వడ్డీ వసూలు వంటి పద్ధతులు అవలంభిస్తున్నాయి. బ్యాంకులను ముంచేస్తున్న వారిపై మాత్రం ఎలాంటి క్రిమినల్ ప్రొసీజర్స్ ఉండడం లేదు. బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన మొత్తం ఈ కాలంలో లక్షా 52 వేల 860 కోట్ల రూపాయల నుంచి లక్షా 96 వేల కోట్ల 441 కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా సామాన్యులు బ్యాంకుల్లో చేసుకున్న డిపాజిట్ల సొమ్మే. ఇప్పటికీ బ్యాంకు మొత్తం డిపాజిట్లలో 75 శాతం దాకా సామాన్యుల నుంచి సేకరించినవేనని ఆర్‌బిఐ నివేదికలే చెబుతున్నాయి. సామాన్యులు దాచుకున్న సొమ్మును లూటీ చేస్తున్న ఆర్థిక నేరగాళ్లలో చాలా వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సన్నిహితులైన వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలే. ఈ రుణ ఎగవేతదారుల్లో చాలా మంది నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినవారున్నారు. ఇటువంటి వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం, ఆర్‌బిఐలే వారికి రక్షణగా ఉంటున్నాయి. సామాన్యులు, మధ్యతరగతి డిపాజిటర్లు పొదుపు చేసిన సొమ్ము ఉద్దేశపూర్వక ఎగవేతదారుల పాలవుతోంది. బ్యాంకులకు రుణబకాయిలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఎగవేసే క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్లు మోడీ ఏలుబడిలో రోజురోజుకూ పెరిగిపోతున్నారు. 2023 జూన్ 3న ఆర్‌బిఐ జారీ చేసిన సర్క్యులర్‌లో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక మోసాలకు పాల్పడినవారితో రాజీ ఒప్పందాలు కుదుర్చుకోవాలని బ్యాంకులకు సూచించింది. 2016లో తీసుకొచ్చిన దివాలా కోడ్ బ్యాడ్ లోన్స్‌ను థర్డ్ పార్టీకి విక్రయించాలని బ్యాంకులను ఆదేశిస్తోంది. మాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా దాఖలు చేసిన అర్జీకి ప్రతిస్పందనగా టాప్ 100 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల వివరాలను ఆర్‌బిఐ వెల్లడించి చేతులు దులిపేసుకుంది. 2018లో దేశం విడిచి పారిపోయిన నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు రూ.8,516 కోట్లు బకాయి పడింది. ఇదే అత్యధిక మొత్తం ఎగవేతదారుగా ఉంది. ఇప్పుడే కాదు, ఇంతకుముందు కూడా అది భారీగా రుణాన్ని ఎగవేసింది. ఎన్ని సార్లు ఎగవేసినా ఏమీ కాదు అన్న వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించాక ఎగవేత దారులు పెరగకుండా ఎలా ఉంటారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాఫీ చేసిన రుణాలు అక్షరాలా 16.11 లక్షల కోట్ల రూపాయలు. అంతకుముందు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పదేళ్లలో మాఫీ చేసినదాంతో పోల్చితే ఇది ఎనిమిది రెట్లు ఎక్కువ. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం అప్పట్లో రూ. 60 వేల కోట్ల మేర వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తే ఇది దండగమారిన చర్యగా గగ్గోలు పెట్టిన 'ప్రధాన స్రవంతి మీడియా' ఈ రుణ ఎగవేతలపై ఒక్క ముక్క కూడా ప్రస్తావించడం లేదు. అమెరికా లాంటి దేశాల్లో పారుబకాయిలు ఒక శాతం కంటే తక్కువగా ఉంటే భారత్‌లో ఇది 7.85 శాతంగా ఉన్నాయి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో వ్యవసాయ రంగానికి 40 శాతం ఇవ్వాలి. కానీ, 12 శాతానికి మించి ఇవ్వడం లేదు. క్రోనీ కేపిటలిస్టులు, కార్పొరేట్ల పట్ల వున్న ప్రేమ వ్యవసాయంపై మోడీ ప్రభుత్వానికి లేదనడానికి ఇదొక నిదర్శనం. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒక వైపు ప్రైవేటీకరిస్తూ, ఇంకో వైపు ఉన్న బ్యాంకులను కూడా దివాలా తీయించే చర్యలు ప్రభుత్వం చేపడుతోంది. దీనికి వ్యతిరేకంగా బ్యాంకు సిబ్బంది పలుమార్లు సమ్మె చేసినా ప్రభుత్వం లెక్కచేయడం లేదు. ఈ స్థితిలో బ్యాంకులకు పెద్ద యెత్తున రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారి నుంచి తిరిగి రాబట్టేలా చూసేందుకు బ్యాంకు ఉద్యోగులతోబాటు ప్రజలు పెద్దయెత్తున ఉద్యమించాలి. ఆర్థిక నేరగాళ్లను బోనులో నిలబెట్టాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థపై భారం తప్పుతుంది. ఇకపోతే పన్నుల విధానం సవరించకుండా ముందుకు సాగలేం. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. రూపాయి విలువ రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిలో పివి అనుసరించిన మార్గం మేరకు మరో ఆర్థికవేత్త రావాల్సి ఉంది. అప్పుడే భారత్ ఆర్థికరంగం పురోగమించగలదు.

## గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



చొప్పదండి : గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సి ఈ వో దుర్గా ప్రసాద్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం తాడిజెర్రీ మరియు పెద్ద ఆచంపల్లి గ్రామలలో కాంగ్రెస్ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పురమల్ల మనోహర్ ఆధ్వర్యంలో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ లో మెంబర్ గా నామోదు చేసుకున్న 20 కుటుంబాలకి10 రకాల నిత్యావసర సరులను మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో మనోహర్ మాట్లాడుతూ గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు చొప్పదండి నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గామా ఫౌండేషన్ చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్, ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్,ఎం సీ వో అర్చన,ఎం సీ వో మౌనిక,ఎం సీ వో రేణుక పలువురు లబ్ధిదారులు,ఆయా గ్రామాల ప్రజలు, గామా ఫౌండేషన్ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు..

# లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో ముఖ్యం !

లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకోలేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకికరాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపం లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు. పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ



సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లిమెల్లిగా లౌకికరాజ్యానికి బీటలు పడి దారి కూలిపోయేంత వరకు దారితీస్తుంది.

# బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు..



హైదరాబాద్, ,: తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారు? ఈ నియామకం ఎప్పుడు జరుగుతుంది? అనేది ఆశావహులతో పాటు బీజేపీ సీనియర్ నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా మరోవైపు తెలంగాణ బీజేపీ స్టేట్ ఇంఛార్జ్ సునీల్ బన్సల్ స్వయంగా రంగంలోకి దిగడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సునీల్ బన్సల్ ఆ పార్టీ నేతలతో భేటీ కానున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు బీజేపీ నేతలతో సునీల్ బన్సల్ వరుసగా భేటీ కావడం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఆసక్తిని రేపుతోంది. తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యంగా జాతీయ నాయకత్వం ప్రణాళికలు రచిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జాతీయ నాయకత్వం యోచిస్తోంది. ఆదివారం ఉదయం నుండి కూడా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్.. వరుసగా తెలంగాణ బీజేపీ నేతలతో సమావేశం అవుతున్నారు. జాతీయ నాయకత్వం స్వయంగా తెలంగాణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. బూత్ కమిటీల నుండి రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక వరకు పూర్తిగా తమ కనుసన్నల్లోనే నియామకం జరిగే విధంగా ప్రణాళికలు రచించారు. ఇప్పటికే బూత్ కమిటీలు పూర్తవగా, మండల కమిటీలు దాదాపుగా అన్ని జిల్లాల్లో పూర్తి కావస్తోంది. జిల్లా కమిటీలు కూడా నియమించుకోనున్నారు. గత మూడు రోజులుగా జిల్లాలకు వెళ్లి రాష్ట్ర నాయకత్వం అక్కడ మండల కమిటీలను పూర్తి చేసింది. జిల్లా అధ్యక్షుల ఎంపికపైన కూడా కసరత్తు నడుస్తోంది. ఇదే అంశంపై సునీల్ బన్సల్ ఆయా జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుంది అనే అంశంపై అభిప్రాయాలు సేకరణ చేస్తున్నారు. ప్రతి జిల్లా నుంచి మూడు పేర్లు తీసుకుని, జిల్లా అధ్యక్షుడిగా ఒకరిని ఫైనల్ చేయనున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ.. అందుకు అనుగుణంగా సంస్థాత నిర్మాణం మొదలు పెట్టింది. ముఖ్యంగా 2025లో తీసుకునే నిర్ణయాలు వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో.. కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రణాళికలు రచిస్తోంది బీజేపీ అగ్ర నాయకత్వం. చిన్న స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులు భర్తీ చేయనుండగా.. వ్యక్తుల ఎంపికపై ప్రత్యేకంగా దృష్టి సారించారు సునీల్ బన్సల్. జిల్లా, మండల అధ్యక్షుల ఎంపికపైనా జాతీయ నాయకత్వం ఫోకస్ పెట్టిందంటే.. ఏ స్థాయిలో తెలంగాణ నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించిందో అర్థం చేసుకోవచ్చు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డ, సునీల్ బన్సల్, ఎన్నికల ఇంచార్జ్ అరవింద్ మీనన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీలు.. పార్టీ నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కాగానే, రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపైనా దృష్టి సారించనున్నారు. ఇప్పటికే దానిపై అభిప్రాయ సేకరణ మొదలైనట్లు తెలుస్తోంది. ఈటల రాజేందర్, బండి సంజయ్, అరవింద్, రఘునందన్ రావు, రామచందర్ రావు, మనోహర్ రెడ్డి పేర్లు బీజేపీ అధ్యక్షుడి రేసులో వినిపిస్తున్నాయి.

# గెలిచినా గుర్తింపు ఏదీ...

హైదరాబాద్, : పార్టీ అధికారంలో లేకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి గమ్మత్తుగా మారింది. పేరుకే ఎమ్మెల్యే కానీ ప్రజలకు, కార్యకర్తలకు ఏ పని చేసి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారట కారు పార్టీ ఎమ్మెల్యేలు. తమ నియోజకవర్గాల్లో..హస్తం పార్టీ నేతల హవా కొనసాగుతుండటాన్ని తట్టుకోలేకపోతున్నారట. అధికార యంత్రాంగం హస్తం పార్టీ నేతలకే ప్రయారిటీ ఇస్తుండటంపై కూడా మండిపడుతున్నారు.కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అయితే తమ హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్, కోరుట్ల, కరీంనగర్, సిరిసిల్ల నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల కంటే..ఓడిన కాంగ్రెస్ నేతల హవాను ఎక్కువ నడుస్తుందట.అధికారం చేతులు మారితే ఎలా ఉంటుందనేది ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలే ఓ ఉదాహరణగా కనిపిస్తోంది. దశాబ్దకాలం పాటు అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కేటీఆర్ హవా కొనసాగింది. కానీ ఇప్పుడు సిరిసిల్లలో సీన్ మారిపోయిందట. కేటీఆర్ కనుసన్నల్లోనే నడిచిన సిరిసిల్ల రాజకీయాలను..కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట.కేటీఆర్‌కు ప్రాధాన్యత లేకుండా చేసేందుకు నేతన్నలతో పాటుగా..కేటీఆర్ ఫాలోవర్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఇక కరీంనగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేకుండానే రివ్యూలు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ శ్రేణులు గరమ్ అవుతున్నాయి.ఇక హుజురాబాద్, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ కుమార్ మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. నియోజకవర్గంలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని తాపత్రయపడుతున్న ఈ ఇద్దరు శాసనసభ్యులకు..కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు బ్రేకులు వేస్తున్నారట.హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డిపై పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు నియోజకవర్గ రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట. అధికార యంత్రాంగం కూడా ప్రణవ్ బాబు చెప్పిన పనులను వెంటనే చేస్తూ..ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆదేశాలను పట్టించుకోవడం లేదట. దీంతో తన మాట వినని అధికారులపై ఆగ్రహంతో ఊగిపోతున్నారట ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి.ఇటీవల కళ్యాణ లక్ష్మీ చెక్కుల వ్యవహారంలో తన హక్కులకు భంగం కలిగిస్తున్నారంటూ కోర్టును ఆశ్రయించారు. ప్రోటోకాల్ పాటించకపోతే ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తానంటూ ఎమ్మెల్యే కౌశిక్ హెచ్చరిస్తున్నా ఫలితం లేకుండా పోతుందట.ఇక కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమారా..? లేక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావా.. అన్నట్లుగా ఉందట పరిస్థితి. ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కంటే..పోటీ చేసి ఓడిన నర్సింగరావు హవానే కొనసాగుతుండటంతో బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. ఈ నియోజకవర్గాల్లో అటు ఎమ్మెల్యేలు, ఇటు హస్తం నేతల మధ్య అధికారులు నలిగిపోతున్నారట.కొందరు అధికారులు ఓవరాక్షన్ చేస్తుండటంతో భవిష్యత్‌లో వచ్చేది తమ ప్రభుత్వమేనంటూ హెచ్చరిస్తున్నారట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. పవర్ చేతులు మారితే..సీన్ ఎలా మారిపోతుందో కాంగ్రెస్ నేతల హవా చూస్తేనే అర్థమవుతుందన్న చర్చ జరుగుతోంది.

# తెలంగాణలో 55 శాతం బీసీలే...

హైదరాబాద్, జనవరి 7,: బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలన్నది కాంగ్రెస్ నినాదం. దాని ప్రకారం అడుగులేస్తోంది. తన యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహల్‌గాంధీ పదేపదే ఈ విషయాన్ని నొక్కి వక్కానించారు. అంతేకాదు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కుల గణన చేపట్టింది. గతేడాది నవంబర్‌లో రేవంత్ సర్కార్ తెలంగాణ వ్యాప్తంగా కులగణన చేపట్టింది. ఇందులో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.దేశ జనాభాలో అధికంగా ఉన్న బీసీలకు చట్టసభల్లో అడుగుపెట్టే ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నినాదం. దీన్ని నెరవేర్చాలంటే కచ్చితంగా దేశవ్యాప్తంగా జనాభా గణనతోపాటు కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తోంది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ నినాదాన్ని ప్రజల్లో తీసుకెళ్లారు. కాంగ్రెస్ ఎత్తుకున్న ఈ నినాదాన్ని కొన్ని ప్రాంతీయ పార్టీలు అందిపుచ్చుకున్నాయి. ఈ క్రమంలో పలు రాష్ట్రాలు కుల గణన సైతం చేశాయి. రిపోర్టు మాట కాసేపు పక్కనబెడదాం.ఏడాది కిందట తెలంగాణలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చింది. గత నవంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేపట్టింది. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చినట్టు ప్రభుత్వ వర్గాల నుంచి ఓ వార్త బయటకు వచ్చింది. రాష్ట్ర జనాభాలో 55 శాతం బీసీలేనట. మరో 45 శాతం ఎస్టీ, ఎస్సీ, ఓసీ ఉన్నట్లు తేలింది. దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రణాళిక సంఘం రెడీ చేసిందని సమాచారం.ఈ సర్వేను ఆపేందుకు విపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేశాయి. చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అన్ని అడ్డంకులు అధిగమించి సర్వే చేపట్టింది రేవంత్ సర్కార్. మొత్తం కోటి 17 లక్షల 47 వేల ఇళ్లకు స్టిక్కర్లు వేశారు. అందులో 98 శాతం వరకు వివరాలు సేకరించినట్టు వెల్లడించింది ప్రభుత్వం. దీనికి సంబంధించిన రిపోర్టును రేపో మాపో ప్రభుత్వం వెల్లడించనుంది.సీఎం రేవంత్ అధ్యక్షతన శనివారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఇందులో కులగణన సర్వే నివేదికపై చర్చించే అవకాశమున్నట్లు ప్రభుత్వ వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది. ఫిబ్రవరిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సర్కార్ భావిస్తోంది. ఇవాళ జరగనున్న కేబినెట్‌లో మొత్తం 18 అంశాలు అజెండాలో ఉన్నట్లు సమాచారం. అందులో కులగణన కూడా ఉన్నట్లు తెలుస్తోంది.ఇక రాజకీయ పార్టీల విషయానికొద్దాం. రేపో మాపో స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ వెలువడునున్న నేపథ్యంలో పార్టీలు యాక్టివ్ అయ్యాయి. వారం రోజులుగా బీసీల మంత్రాన్ని జపిస్తున్నాయి పార్టీలు. ఓ అడుగు ముందుకేసిన బీఆర్ఎస్.. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ తెరపైకి తెచ్చింది.గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ ఏం చేసిందంటూ అధికార పార్టీతోపాటు మేధావుల నుంచి కౌంటర్ల మీద కౌంటర్లు పడిపోతున్నాయి. గతంలో ఉన్న రిజర్వేషన్లు తగ్గించిన ఘనత బీఆర్ఎస్‌కే చెల్లుతుందని కుండబద్దలు కొడుతున్నాయి.ఇక బీజేపీకి దగ్గరకు వద్దాం. బీసీని ప్రధానిమంత్రి చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందం టూ ఆ పార్టీ నేతలు మీడియా ముందు ఒకటే రీసౌండ్. అలాంటప్పుడు కుల గణన చేయడానికి ఎందుకు వెనుకాడుతోందని విపక్షాల నుంచి ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి. అయినా కులగణనపై ప్రధాని మీన మేషాలు లెక్కిస్తున్నారు. మొత్తానికి కులగణన అంశం ప్రధానికి కంటి మీద కునుకులేకుండా చేస్తోంది.

## గరికపాటిపై అభ్యంతరకర ప్రచారాలు

### చట్టప్రకారం చర్యలు తప్పవని బృందం హెచ్చరిక

హైదరాబాద్, : ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆయన బృందం స్పందించింది. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న దుష్ప్రచారం ఆయన కుటుంబసభ్యులతో పాటు అభిమానులను కలత పెడుతోందని తెలిపింది. ఈ మేరకు గరికపాటి సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. 'ఇటీవల కొందరు వ్యక్తులు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు తప్పుడు ప్రచారంతో పరువు తీస్తున్నారు. గరికపాటిపై వారు చేసిన ఆరోపణలన్నీ నిరాధారం.. సత్యదూరం. వేర్వేరు ఘటనల్లో ఎవరెవరికో చెప్పని క్షమాపణలు చెప్పినట్లుగా పేర్కొంటూ ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పారితోషికాలు, ఆస్తుల విషయంలో కూడా అసత్య ప్రచారం జరుగుతోంది. వీటన్నింటినీ మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానళ్లు, సంస్థలపై క్రిమినల్, పరువు నష్టం కేసులు వేస్తాం. ఇకపై అలాంటి దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

# 26 నుంచి కొత్త రేషన్ కార్డులు




వరంగల్, : తెలంగాణ ప్రజలకు ఇదొక సువర్ణవకాశం. ఎన్నేళ్ల నుండో మీ ఎదురుచూపులకు ఫుల్ స్టాప్ పడనుంది. ఆ ఒక్కటి లేక మీరు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అందుకే తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. మీరు అర్హులైతే ఈ విషయం తెలుసుకోండి. మిస్ మాత్రం కావద్దు. ఎందుకంటే మళ్లీ ఎప్పుడో ఈ అవకాశం రావచ్చు. సీఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఏ పథకం వర్తించాలన్న ఈ ఒక్కటి ప్రామాణికం కాబట్టి, అర్హత ఉంటే చాలు దరఖాస్తు చేసుకోండి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఏ పథకం వర్తించాలన్న, రేషన్ కార్డు తప్పనిసరని మనందరికీ తెలుసు. రేషన్ కార్డు ఉంటే నెలవారీ రేషన్ ఒక్కటే కాదు, పింఛన్ ఇలా ఒకటి కాదు ఎన్నో పథకాలతో లబ్ది పొందవచ్చు. అర్హత ఉండి కూడ రేషన్ కార్డు లేని వారు ఎందరో ఉన్నారు. వారి సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ సర్కార్, కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మొన్నటి వరకు నూతన రేషన్ కార్డులు అందజేస్తారా లేదా అన్నది ప్రజలకు ఉన్న అనుమానం. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి గుడ్ న్యూస్ చెప్పేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రక్రియ మొదలవుతుందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని సీఎం అన్నారు. సీఎం మాటతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్ లు సంబంధిత అధికారుల ద్వార ఎన్ని కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు అవసరమో ఆరా తీశారు. అయితే ఈ నెల 15 నుండి రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరిస్తారని సమాచారం.ఏపథకం వర్తించాలన్న రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి, అర్హులు ఎప్పటికప్పుడు రెవిన్యూ అధికారుల ద్వార సమాచారం తెలుసుకొని దరఖాస్తులు సమర్పించాల్సి ఉంది. ఎందుకంటే మళ్లీ మళ్లీ అవకాశం రాదుకాబట్టి, ప్రభుత్వంకల్పించిన బృహత్తర అవకా శాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ కోరుతోంది. మరి మీరు అర్హులైతే దరఖాస్తు చేసేందుకు సిద్ధం కండి!

## క్రైస్తవ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని : మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ముద్రించిన క్రైస్తవ క్యాలెండర్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు మంగళవారం మంథని పట్టణంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ క్రైస్తవులు సమాజంలో శాంతి కోసం ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పెండ్రు రమాదేవి, టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటి మెంబెర్ శశిభూషణ్ కాచే, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా (ఐఎంఐ) ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం సంఘ పెద్దలు ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.






# పరిహాసం!

ఒక ప్రాజెక్టు కారణంగా ఎవరు తమ సర్వస్వమూ కోల్పోతున్నారో వారికి తొట్టతొలిగా న్యాయం జరగాలి. పూర్తిస్థాయి పునరావాసం, జీవనోపాధి కల్పించి, ఆ తరువాతనే ప్రాజెక్టు పనిని తలకెత్తుకోవాలి. ఇది అంతర్జాతీయ పునరావాస సూత్రం. చేపడుతున్నది భారీ బహుళార్థక ప్రాజెక్టు అయినప్పుడు, అది పూర్తి కావటానికి ఏళ్లకు ఏళ్లు పడుతున్నప్పుడు, ఆ భారీతనం వల్లనే వందలాది గ్రామాలు ముంపునకు గుర్రై, లక్షలాది మందీ నిర్వాసితులు అవుతున్నప్పుడు- ప్రభుత్వాలు మొట్టమొదటగా దృష్టి పెట్టాల్సింది పునరావాస కల్పన మీదనే! కానీ, మనదేశంలో ఏ ఒక్క ప్రాజెక్టు విషయంలోనూ ఇలాంటి సహజ న్యాయ విధానం అమలు కాలేదు. మన రాష్ట్రంలో వందలాది గిరిజన గ్రామాలను ముంచెత్తే పోలవరం ప్రాజెక్టు లక్షల మంది ఆదివాసీల బతుకులను అస్తవ్యస్తం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పునరావాసానికి అత్యంత అధమ ప్రాధాన్యం ఇస్తున్నందువల్ల త్యాగ జనుల ఇక్కట్లూ, ఇబ్బందులూ ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయి. కాలువల్లో పారాల్సింది నీళ్లు తప్ప నిర్వాసితుల కన్నీళ్లు కాదన్న ఇంగితం పాలకులకు లేకుండా పోయింది!రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తొలి విడత నిర్వాసితులంటూ 20,946 కుటుంబాలకు నష్టపరిహారం విడుదల చేసింది. పదేళ్ల క్రితం ప్రకటించిన ప్యాకేజీ లెక్కల్లోనే పరిహారం చెల్లించటం అన్యాయం. పోస్టాఫీసు పథకాల్లో డిపాజిట్లు చేసుకున్న సొమ్ము సైతం పదేళ్లలో రెట్టింపునకు పైగా పెరుగుతుంది. 2015లో నిర్ణయించిన రూ.5.86 లక్షల పరిహారాన్నే చెల్లించటం నిర్వాసితులను వంచించటమే అవుతుంది. అత్యంత మానవత్వంతో చేపట్టాల్సిన పరిహార చెల్లింపు ప్రక్రియను పాలకులు పరిహాస స్థాయికి దిగజార్చటం దారుణం.పోలవరం ప్రాజెక్టును ఇప్పటికే 70 శాతానికి పైగా పూర్తి చేశామని, 2027 నాటికి సంపూర్తి చేసి, కాలువల్లో నీళ్లు పారిస్తామని రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఘనంగా చెబుతోంది. తనకు అమరావతి, పోలవరం రెండూ రెండు కళ్ళు వంటివని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రమాణ స్వీకారం చేసిన కొద్దిరోజుల్లోనే ప్రాజెక్టును నేరుగా సందర్శించి, శ్వేతపత్రం విడుదల చేసి, వివిధ పనుల దశాదిశలపై సమీక్షించారు. ప్రాజెక్టు పూర్తిపై ఎంతో శ్రద్ధాసక్తి ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం- ప్రాజెక్టు కోసం తమ భూమిని, ఊరిని, ఉనికిని, చరిత్రని, చెట్టుని, సంస్కృతిని ఒక్క మాటలో చెప్పాలంటే- తమ సమస్తాన్ని త్యాగం చేస్తున్న నిర్వాసితుల గురించి, వారికి పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించటం గురించీ ఒక్క మాటా చెప్పటం లేదు. పోలవరం నిర్మాణానికి తనదే పూర్తి బాధ్యత అని విభజన చట్టంలో పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం కూడా పునరావాసం మీద శ్రద్ధ చూపటం లేదు. ఐదేళ్ల పాటు రాష్ట్ర పాలన సాగించిన వైసిపి ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇస్తానని చెప్పింది తప్ప- దానిని ఆచరణలో పెట్టలేదు. పునరావాస కల్పన, నిర్వాసితుల తరలింపు 13 శాతానికి మించి ముందుకు సాగలేదు. నిర్మించిన పునరావాస కాలనీల్లో కూడా పూర్తిస్థాయి వసతులను ఏర్పాటు చేయలేదు. మనుషులను మనుషులుగా గుర్తించని, గౌరవించని ఘోర నిర్లక్ష్యానికి ఈ ఉదంతం ఒక తార్కాణం. ప్రాజెక్టు నిర్మిస్తే ముంపు ఎంత మేర జరుగుతుందన్న నిర్ధారణ కూడా శాస్త్రీయంగా జరగలేదు. నిర్మాణం ఇంకా పూర్తి కాకుండానే 2022 జులైలో వచ్చిన వరదలకు 41.75 కాంటూరుకు పైన ఉన్న గ్రామాలు సైతం దారుణమైన ముంపునకు గురయ్యాయి. శాస్త్రీయంగా, సవ్యంగా మళ్లీ లెక్కలు తీసి, ముంపు గ్రామాలను, నిర్వాసిత కుటుంబాల సంఖ్యను పునః నిర్ణయించాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టును ప్రకటించి, దాదాపు ఒక తరం కాలం గడిచిపోయింది. పునరావాసం పూర్తిస్థాయిలో సమకూర్చకుండానే ప్రభుత్వాలు నిర్వాసితులను కష్టనష్టాల్లో ముంచెత్తుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరావాసం పట్ల, నిర్వాసితుల పట్ల ప్రదర్శించిన నిర్పూచీతనాన్ని వదులుకోవాలి. కాంటూరు లెక్కలను తాజాపరిచి, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం%%% పెరిగిన ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలి. పునరావాసం పూర్తిస్థాయిలో చేపట్టి, నిర్వాసితులు తమ బతుకు దారిలో కాళ్లూనుకునేలా చేసిన తరువాతనే ప్రాజెక్టు పనులు చేపట్టాలి. ఈలోగా ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించాలి.

# గురుకులాలు సద్వినియోగం చేసుకోండి

**-మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్**



మంథని జనవరి 08: గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ బుధవారం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని ఆయన గుర్తు చేశారు. గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన తెలిపారు.

# నల్గొండ వర్శిటీలో గొడ్డు కారంతో లంచ్

నల్గొండ, జనవరి 8, : పిల్లల చదవుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం.. అందరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో నిర్బంధ విద్య అమలు చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,కళాశాల విద్యార్థులకు కూడా కొన్ని రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నాయి. ఇకపేదలు కూడాఉన్నతచదవులు చదువోకోవాలని ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తున్నాయి. ఇక యూనివర్సిటీల్లో చదువుకునే పిల్లలకే కేంద్రం యూసీసీ ద్వారా నిధులు అందిస్తోంది. భోజనంతోపాటు, చదువులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ వాటాగా సదుపాయాలు కల్పిస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో తెలంగాణలోని ఓ యూనివర్సిటీలో విద్యార్థులను ఖైదీలకన్నా అధ్వానంగా చూస్తున్నారు. గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. విద్యార్థులు ఈ దృశ్యాలను ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.నల్గొండలోని మహాత్మాగాంధీ యూనిర్సిటీ యాజమాన్యం విద్యార్థులను ఖైదీల్లా చూస్తోంది. హాస్టళ్లలో ఉండే ఆడ పిల్లలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం గొడ్డుకారంతో పెడుతున్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. అయినా యాజమాన్యం స్పందిచండం లేదు. ఖైదీలకు కూడా ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టరని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారంతో భోజనం చేయలేక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణవేణి హాస్టల్‌లోని విద్యార్థినులు భోజనం నిర్వాహకులతో గొడవకు దిగారు.రోజూ కారంతో టిఫిన్, భోజనం పెట్టడంపై యాజమాన్యం

## విద్యార్థునుల ఆందోళనలతో మార్పు...

స్పందించకపోవడంతో విద్యార్థినులు నిర్వాహకులను నిలదీశారు. ఇలాంటి అన్నం ఎలా తినాలని ప్రశ్నించారు. మీ పిల్లలకు ఇలాగే పెడతారా అని నిలదీశారు. ప్రభుత్వాలు తమ కోసం కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నా తమకు ఎందుకు ఇలాంటి భోజనం పెడుతున్నారని ప్రశ్నించారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.మహాత్మాగాంధీ యాజమాన్యం తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. విద్యార్థినులను పిల్లల్లా చూసుకోవాల్సిన యాజమాన్యం ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నారు. నిర్వాహకులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

అమరావతి,జనవరి8 : పుత్తడి ధర మరోమారు పెరిగింది..! వరుసగా మూడు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 2024లో గోల్డ్ రన్ హై స్పీడ్‌లో సాగింది. ఈ 2025లో కూడా అంతకుమించి బంగారం పరుగులు తీస్తుందని వ్యాపారవేత్తలు అంటున్నారు. దేశీయ మార్కెట్లో రూ.90 వేలకు చేరే ఛాన్స్ ఉందంటున్నారు..! ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి పై రూ.100 పెరగగా, 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (జనవరి 8) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.72,250గా.. 24 క్యారెట్ల ధర రూ.78,820గా ఉంది. మరోవైపు నిన్న భారీగా పెరిగిన వెండి ధర నేడు స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.92,500గా నమోదైంది. తెలుగు రాష్టాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్,




విశాఖ, విజయవాడలో కిలో వెండి రూ.లక్షగా కొనసాగుతోంది.

# స్వశక్తి మహిళా సంఘాల ద్వారా 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి

**- ప్రతి జిల్లాలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 150 ఎకరాల భూమి సేకరించాలి**
**- ప్రధాన మంత్రి కుసుం పథకం పై రైతులకు ప్రచారం కల్పించాలి**
**- అటవీ హక్కు భూములలో లాభసాటి పంటల సాగు జరిగేలా కృషి**
**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

,పెద్దపల్లి,: రాష్ట్రంలో స్వశక్తి మహిళా సంఘాలచే 1000 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం ప్రజా భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్ తో కలిసి మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, రానున్న కొత్త విద్యుత్ పాలసీ నేపథ్యంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామని, పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని వెల్లడించా రు. జిల్లాలలో ఆసక్తి గల మహిళా



సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఒక మెగా వాట్ ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని వివరించారు.దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని , అటవీ ప్రాంతాల్లో భూముల పై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో ఆ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతు న్నాయని, ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని వెల్లడించారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు




ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. లిఇక నుంచి అటవీ శాఖ పంపిణీ చేసిన భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో సబ్ స్టేషన్ సమీపంలో మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వివరాలను రెండు రోజులలో అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత భూభాగం ఆక్రమణ

**బంగ్లా కథనాలను తిప్పికొట్టిన బిఎస్ఎఫ్**

న్యూఢిల్లీ,జనవరి8 : భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ ఖండించింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. 'నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్దా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి' అని బీఎస్ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది. అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్నట్లు బీఎస్ఎఫ్ వివరించింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్ఎఫ్ అభిప్రాయపడింది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది. మాల్డా జిల్లాలో సుక్‌దేబ్‌పుర్‌లో సరిహద్దుల వెంట బీఎస్ఎఫ్, బీజీబీ గార్డ్స్‌కు మధ్య ఫెన్సింగ్ విషయంలో గొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ తర్వాత బీఎస్ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలు పెట్టారు.

# జెండా మోసేదెవరు...



ఒంగోలు, జనవరి 8,: బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన ఎన్ఆర్ఐ యడం బాలాజీ నియోజకవర్గం లో లేకుండా అడ్రస్ లేకుండా పొయ్యారు. ఎన్నకల ఫలితాలు వెలువడగానే ఫ్లైట్ ఎక్కేసిన ఆయన అమెరికాలో సొంత వ్యాపారాలు చూసుకుంటూ పార్టీ వ్యవహారాలను పట్టించుకోవడమే మానేశారంట. దాంతోపర్చూరు నియోజకవర్గంలో వైసిపి జెండా మోసే నాయకుడు కరువయ్యాడు.పర్చూరుకు కొత్త ఇన్జార్జిని నియమించాలనీ వైసిపి అధిష్టానం చూస్తుందట. ఇప్పటికే పార్టీ ఆవిర్భావం నుంచి నలుగురు ఇన్‌ఛార్జులను మార్చిన వైసీపీ ఈ సారి లోకల్ వ్యక్తులనే నియమిం చాలని చూస్తుందట. మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కుమారుడు గాదె మధుసూదన్ రెడ్డిని నియమించాలన్న ఆలోచనలో వైసీసీ అధ్యక్షుడు జగన్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల పులివె ందులకు వచ్చిన జగన్ ప్రస్తుత ఇన్చార్చ్‌గా ఉన్న యడం బాలాజీకి కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తునట్లు సమాచారం ఇచ్చారట.గాదే మధుసూదన్ రెడ్డి సొంత ఊరు పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లు మండల పరిధిలోకి వస్తుంది .. ఇటు మాజి మంత్రి గాదే వెంకటరెడ్డి పలు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన అనుభవంతో పాటు ఆ కుటుంబానికి నియోజకవర్గంలో సొంత క్యాడర్ కూడా ఉంది.. దాంతో పర్చూరు వైసీపీ బాధ్యతలను గాదే కుటుంబానికి అప్పగించాలని జగన్ ఆలోచిస్తున్నారంట. వైసిపి పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు పర్చూరు నియోజకవర్గంలో బోణి కొట్టలేదు. వరుస ఓటములతో నియోజకవర్గంలో వైసీసీ బలహీనంగా మారిపోయింది.పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలో టీడీపీ ఏడు సార్లు విజయం సాధించగా కాంగ్రెస్ నాలుగు సార్లు విజయం సాధించింది. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు నియోజకవర్గంలో టీడీపీ జెండానే ఎగురుతుంది. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో విజయం సాధించేందుకు అభ్యర్థులను మార్చి మార్చి ప్రయోగించినా వైసీపీ విజయం సాధించలేకపోయింది. నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు పోటీ చేసిన వైసీపీ ప్రతిసారి ప్రయోగాలతో కొత్తవారిని బరిలోకి దింపినా విజయం సాధించలేకపోయింది. ఎన్నికల సమయంలో వచ్చిన కొత్త నేతను స్థానిక క్యాడర్ వ్యతిరేకించడంతో పాటు సదరు అభ్యర్థికి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకునేందుకు సమయం సరిపోయేది. అందుకే నియోజకవర్గంలో ఒక్కసారి కూడా వైసీపీ విజయం సాధించలేకపోయిందన్న అభిప్రాయం ఉంది.ప్రధానంగా నియోజకవర్గంలో బలమైన నేతగా ముద్రపడ్డ టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును వైసీపీ ఎదుర్కోలేకపోయింది. 2014 ఎన్నికల నుంచి మొన్నటి ఎన్నికల దాకా హ్యాట్రిక్ విజయాలతో పర్చూరులో తిరుగులేని నేతగా ఎదిగారు ఏలూరి సాంబశివరావు. 2014 ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన ఏలూరి సాంబశివరావు ఆ తరువాత సొంత ఇమేజ్ ను పెంచుకుంటూ వచ్చారు. 2019 ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రమంతా ఫ్యాన్ పార్టీ హవా నడిచిన నియోజకవర్గంలో ఏలూరు సాంబశివరావు గెలుపును అడ్డుకోలేకపోయింది. ఆ ఎన్నికల్లో నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ నేత దగ్గుబాటి వెంకటేశ్వర రావు పై సాంబశివరావు గెలుపొందారు. 2024 ఎన్నికల్లో మూడో సారి కూటమి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సాంబశివరావు వైసీపీ అభ్యర్థి ఎన్నారై యడం బాలాజీ పై 24 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొ ంది హ్యాట్రిక్ సాధించారు.మొత్తానికి వైసిపి రా?ష్ట్రంలో భారి ఓటమి అనంతరం పార్టీకి రిపేర్లు చేసుకునే పనిలో పడింది. పర్చూరు బాధ్యతాలు గాదే మధుసూధన్‌రెడ్డికి పగ్గాలు అప్పగించాలని.. అప్పుడే పార్టీ కాస్త అయినా గాడిలో పడే అవకాశముందని నియోజకవర్గ వైసీపీ శ్రేణులు. ఎన్నికలముందు ఎవరో ఒకరు రావడం.. ఓడిపోగానే కనపడకుండా పోతుండటంతో కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంటోంది. ఇప్పటికే పర్చూరు వైసిపి ఇన్చార్జులను నలుగురిని మార్చింది. ఇప్పుడు మళ్లీ మారిస్తే గాదే మధుసూదన్ రెడ్డి అయిదో కృష్ణుడవుతారు.మరి చూడాలి లోకల్‌అయిన మధుసూదన్ పర్చూరు బాధ్యతలు చెపడితే నియోజకవర్గంలో ఏ మాత్రం ప్రభావం చూపిస్తారో.

## నేడు ప్రవాస భారతీయుల దినోత్సవం




: ప్రవాస భారతీయుల దినోత్సవం భారతదేశ అభివృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారతదేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9 న ఏటా జరిగే వేడుక రోజు. జనవరి 9, 1915 న దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ తిరిగి ముంబై కి తిరిగి వచ్చిన సందర్భంగా ప్రవాస భారతీయుల దినోత్సవము జరుపుకొనబడుతున్నది. 2003 లో స్థాపించబడి, ఇది భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరియు ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య , భారత పరిశ్రమల సమాఖ్య మరియు నార్త్ ఈస్టర్న్ రీజియన్ యొక్క అభివృద్ధి మంత్రిత్వ శాఖ చేత స్పాన్సర్ చేయబడింది. ఒక వేడుక కార్యక్రమం ఒక భారతీయ నగరంలో ప్రతి సంవత్సరం 7-9 జనవరి న జరుగుతుంది: ఇండియన్ ప్రవాసల సంబంధించిన సమస్యల నివరణ మరియు ప్రవాసీ భారతీయ సన్మాన పురస్కారలు అందించబడుతున్నాయి.2013 లో, 11 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 7-9 జనవరి కొచ్చిలో జరిగింది . మారిషస్ అధ్యక్షుడు, రాజ్కేశ్వూర్ పుర్రీగ్ అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవహరించాడు.2014 లో, ప్రవాస భారతీయుల దినోత్సవము న్యూఢిల్లీలో జరిగింది, 51 దేశాల నుండి 1,500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను ఇచ్చారు.12 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2014 జనవరి 7-9 న న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగింది.13 వ ప్రవాస భారతీయుల దినోత్సవము గుజరాత్లోని గాంధీనగర్లోని మహాత్మా మందిర్ వద్ద జనవరి 7-9, 2015 న జరిగింది. 14 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2016 7-9 జనవరిలో న్యూఢిల్లీలో జరిగింది.15 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2017 7-9 జనవరిలో కర్ణాటకలోని బెంగళూరులో జరిగింది.ప్రాంతీయ ప్రవాస భారతీయుల దినోత్సవము 2018 6-7 జనవరి 6-8 న సింగపూర్, మరీనా బే సాండ్స్లో జరిగింది.

# టీడీఆర్ లెక్క 150 కోట్లపైనే


తిరుపతి, జనవరి 8, : తిరుపతి నగర పాలక సంస్థకు ఏకంగా 150కోట్లు రూపాయలు నష్టం చేకూర్చారని విజిలెన్స్ నివేదికలో తేల్చింది. మాస్టర్ ప్లాన్ రహాదారుల కోసం సేకరించిన అస్తులను కమర్షియల్ గా మార్చి వాటి విలువ పెంచి అయిన వారికి ఇష్టానుసారం టీడీఅర్ బాండ్స్ ఇచ్చారని దీంతో నగర పాలక సంస్థ నష్ట పోయిందని నివేదిక తేల్చి చెప్పింది. మాస్టర్ ప్లాన్ రహాదారుల పేరుతో భూమన గ్యాంగ్ చేసిన దందా బయటపడిందని అంటున్నారు. ఈ స్కాంలో భూమనతో పాటు పలువురు వైసీపీ నేతలు, ప్రభుత్వం యంత్రాంగం మెడకు ఈ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమంట.వైసీపీ పాలకులు అయిన వారికి ఇష్టానుసారం ప్రభుత్వ ధనాన్ని దోచి పెట్టారు. వివిధ పథకాల పేరుతో తమ వారికి అయాచిత లబ్ధి చేకూర్చారు. దీంతో పాటు తాము లబ్ధిపొందారు..ఈ విధంగా జరిగింది తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం.. మొత్తం మాస్టర్ ప్లాన్ రహదారుల్లో ఏకంగా 104 రహదారుల నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. 2003 సంవత్సరం చివర్లో హడావుడిగా నిర్మాణం పనులు నెత్తికెత్తుకున్నారు.. ఇందులో బాగంగా 23 రహదారుల నిర్మాణం పూర్తి చేసారు.అయితే వాటి కోసం 1,389 అస్తులను సేకరించారు. వారికి పరిహారం ఇవ్వడానికి నిధులు లేక పోవడంతో టీడీఅర్ బాండ్ల ఇవ్వడం మొదలు పెట్టారు. అక్కడే అసలు మతలబు జరిగింది. . ఆ రహదారులు వేస్తుంది తమ అస్తుల విలువ పెంచుకోవడానికే అని అప్పట్లో విమర్శలు వచ్చాయి.. దానికి తగ్గట్లు గానే వైసీపీ హయాంలో రహదారులు వేసిన ప్రాంతాలలో ఆ పార్టీ కీలక నేతలు అయిన సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డితో పాటు స్థానిక నేతలు, కార్పొరేటర్ల , చివరికి గల్లీ నేతల అస్తులు కూడా ఉన్నాయి. కొత్త రహదారులు వేయడం పుణ్యమాని వాటి ధరలు పెరిగి పోయాయి.ఇక అదే సమయంలో సదరు నాయకులు తమ అస్మదీయులకు న్యాయం చేయాలని భావించారు. అందులో భాగంగా రెసిడెన్షియల్ ఏరియాలను సైతం కమర్షియల్‌గా మార్చి వేశారు.. అందుకు గాను తమ వారితో అప్పటి కప్పుడు రహదారి వేస్తున్న ప్రాంతాలలో కమర్షియల్ షెడ్స్ వేయించడం లాంటి కార్యకలాపాలు చేయించారు. చిన్న పాటి హోటల్స్ పెట్టించారు. వాటిని చూపిస్తూ అ ఏరియా మొత్తం కమర్షియల్ లెక్కలతో రికార్డులు తయారు చేయించారు. ఆ విధంగా వారు చేయడంతో పెద్ద ఎత్తున నగర పాలక సంస్థ కు ఖజానాకు నష్టం వాటిల్లింది. దానికి తోడు రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులతో మార్కెట్ వాల్యు పెంచి అంచనాలు వేయించారు.మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం మొత్తం 1,389 అస్తులను సేకరించగా అందులో టీడీఅర్ బాండ్ల జారీకి అర్హమైనవని 1,149గా తేల్చారు. ఎన్నికల లోపే హడావుడిగా 442 బాండ్ల ను జారీ చేశారు. ఇంకా 707 ఆస్తులకు సంబంధించి బాండ్ల ను జారీ చేయాల్సి ఉంది. అప్పట్లోనే వీటి పైన టీడీపీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడంతో వాటిపై అప్పటి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అయిన లక్ష్మి విచారణకు అదేశించారు. దాంతో మిగతా స్థలాలకు టీడీఆర్ బాండ్లు జారీ చేయలేక పోయారు. జారీ చేసిన టీడీఆర్ బాండ్ల విలువ 850 కోట్లు కాగా అందులో అనవసరంగా 150 కోట్లు పెంచారని .. వాస్తవ విలువ 700 కోట్లుగా విజిలెన్స్ తేల్చి చెప్పింది.మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించింది మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డేనంట.. భూమనతో పాటు ఆయన కూమారుడు మాజీ డిప్యూటీ మేయర్, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భూమన అభినయ్‌రెడ్డితో పాటు అప్పట్లో పనిచేసిన నగర పాలక సంస్థ కమిషనర్ హారిత, టౌన్ ప్లానింగ్ , నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు దందా మొత్తం నడిపించారని అంటున్నారు. భూమన కరుణాకరరెడ్డి పర్సనల్‌గా తీసుకుని నడిపించిన ఈ తతంగంలో ఎవరి వాటాలు వారికి ముట్టాయంటు న్నారు.మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరుగుతుండటంతో మరింత మంది పాత్ర బయటపడే అవకాశముందంట. దీనికి సంబంధించి తమ కంటే రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది ప్రధానంగా ఇరుక్కు పోతారని? తమకేమి నష్టం లేదని తిరుపతి టౌన్ ప్లానింగ్ అధికారులు అంతర్గత సంభాషణల్లో అంటున్నారంట.. మొత్తం మీద మున్సిపల్ శాఖ సైతం దీనిపై అనంతపురం అర్జేడీ విశ్వనాథ్ అధ్వర్యంలో ఎంక్వయిరీ చేయించింది. ఆ నివేదిక కూడా బయట పడితే ఈ కుంభకోణంలో తిమింగలాలతో పాటు చిన్నా చితకా చేపల భాగోతం కూడా బయటపడుతుందంటున్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న రేవంత్ రెడ్డి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్: కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్ కుటుంబంపై బురద చల్లడం తప్పుడు కేసులు పెట్టడం రేవంత్ రెడ్డి టార్గెట్. అహర్నిశలు కష్టపడి హైదారాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచానికి చాటిచెప్పింది కేటీఆర్. అభివృధి చేయడం మానేసి ఆరోపణలు చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. కేటీఆర్ పై పెట్టిన తప్పుడు కేసుపై ఏసీబీ దర్యాప్తు జరుగుతుంది. డైవర్షన్ పాలిటిక్స్ నిదర్శనం బిజెపి కాంగ్రెస్ పోట్లాట. పోలీసుల సమక్షంలో బీజేపీ వాళ్ళపై కాంగ్రెస్ దాడులు , కాంగ్రెస్ వాళ్ళపై బిజెపి దాడులు. రేవంత్ రెడ్డి ఎన్ని కేసులు పెట్టినాన బిఆర్ఎస్ పార్టీ భయపడదు. కెటిఆర్ ఎసిబి, ఈడి విచారణకు హాజరౌతారు. నిజాయతీగల్లా నాయకుడిగా మచ్చలేని నాయకుడిగా బయటికి వస్తాడని అన్నారు.

# ముందే ముంగిట్లోకి ముంజులు, మామిడిపండ్లు





విజయవాడ, జనవరి 8,: ఏపీలో ఓ ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది.ఎప్పుడో వేసవి కాలం అంటే ఏప్రిల్ , మే నెలలో కనిపించే తాటి ముంజలు, మామిడి పండ్లు.. మూడు నెలలు ముందుగానే దర్శనమిచ్చాయి. విచిత్రంగా డిసెంబర్‌లోనే తాటి ముంజలు, మామిడి పండ్లు అందుబాటులోకి రావడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. విజయవాడలో తాటి ముంజలు, మామిడి పండ్లను రోడ్ల పక్కన ఉంచి విక్రయిస్తున్నారు. . ఇదంతా చూసి కొందరు ఆశ్చర్యపోతున్నారు. మరికొందరు వీటిని కొనుగోలు చేసి ఇంటికి తీసుకువెళ్తున్నారు.వాస్తవానికి ఏటా వేసవికాలంలో, ఏప్రిల్ నెలలో తాటిముంజలు సీజన్ ఉంటుంది. జనాలు ఎండ తీవ్రతను నుంచి ఉపశమనం పొందేందుకు కొంటుంటారు. కానీ ఇప్పుడు రోడ్ల పక్కన డిసెంబర్‌లోనే తాటి ముంజలు కనిపిస్తున్నాయి. విజయవాడలోని బందరు రోడ్డులో గంగూరు సమీపంలో తాటిముంజలను డజను రూ.100 నుంచి రూ.120కి విక్రయిస్తున్నారు. జనాలు కూడా తాటి ముంజల్ని కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది మాత్రం డిసెంబర్‌లో తాటి ముంజలు ఏంటని చర్చించుకుంటున్నారు. మరోవైపు విజయవాడలోనే మామడి పండ్లు కూడా రోడ్ల పక్కన కనిపిస్తున్నాయి. నెల్లూరు జిల్లా ఉలవపాడు ప్రాంతంలో తోటల్లోని రెండు వేల చెట్లలో మామిడి పంట దిగుబడికి వచ్చిందట. మొత్తం నాలుగు టన్నుల మామిడి పండ్లను విజయవాడ కృష్ణలంక సమీపంలో రోడ్డుపై వీటిని అమ్ముతున్నారు. వీటిని కిలో రూ.250 నుంచి రూ.300కు విక్రయిస్తున్నారు. జనాలు కూడా మామిడి పండ్లను కొనుగోలు చేస్తున్నారు. అయితే తాటి ముంజలు, మామిడి పండ్లు ఎలా వచ్చాయని ఆరా తీస్తే.. అవి పైరు కాపు ఉత్పత్తులని.. వందల చెట్లలో కొన్ని ఇలా ముందే కాపునకు వస్తాయని రైతులు చెబుతున్నారు.అందుకే ముందే ఇలా పంట దిగుబడి వచ్చిందంటున్నారు.వాస్తవానికి మామడి పండ్లు, తాటి ముంజలు ఏప్రిల్ నెలలో అమ్మకాలు చేస్తారు. వేసవి కాలంలో ఎక్కువగా పంట దిగుబడి ఉంటుంది. మామిడి పండ్లు ఆగస్టు నెల వరకు దొరకుతాయి.. ఆ తర్వాత పునాస మామిడిపండ్లు ఉ ండేవి. కానీ విచిత్రంగా తాటి ముంజలు మాత్రం డిసెంబర్‌లో రావడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

### దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన బాబు మృతి

దేవరకొండ: దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశువు మృతి చెందడం అందోళనకు దారి తీసింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం దేవరకొండ మండలం మర్రిచెట్టు తండా కు చెందిన మూడావత్ రాహుల్ భార్య నందిని మంగళవారం మధ్యాహ్నం పురిటినొప్పులతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది.సాధరణ కాన్పు కోసం డాక్టర్లు వెయిట్ చేయించారు. రాత్రి 10 గంటల సమయంలో ఒక్కసారి నొప్పులు ఎక్కువ కావడంతో మొదట నార్మల్ కాన్పు చేసే ప్రయత్నంలో భాగంగా విఫలం కావడంతో ఆపరేషన్ చేశారు.బాబు ఉమ్మనీరు బాగా తాగాడని పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించాలని డాక్టర్లు సూచించారు.తల్లిబిడ్డలను తరలించే సమయంలో మార్గమధ్యంలో బాబు మృతి చెందాడు. బాబు మృతదేహంతో ఆసుపత్రి చేరుకున్న బంధువులు..వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే అప్పుడే పుట్టిన బాబు మృతి చెందాడని ఆరోపించి అందోళనకు దిగారు.పోలీసులు ఆసుపత్రి వారిని సముదాయించారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## -అనంత ప్రకాష్ సిపిఎం మండల కార్యదర్శి



సూర్యాపేట, జనవరి08: ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారధి కష్టజీవుల గొంతుక నిరంతరం ప్రజల పక్షాన నిలబడే పూల కెరటం కష్టజీవుల పార్టీ సిపిఎం తెలంగాణ నాల్గవ రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని సభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం చేరడం లేదని,కూలీలు అసంఘటిత రంగ కార్మికుల బతుకులు దీనంగా మారాయని,కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం చర్యలు లేవని నిరంకుశంగా పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలు అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే ప్రభుత్వం మారిందే తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తున్నదని ఆయన అన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ ఆధానీల సర్కార్ గా మోడీ సర్కార్ మారిందని విమర్శించారు.వికసిత భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూ ప్రజల సమస్యలు ఊబిలోకి ముంచేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నారని అవినీతి అశ్విత పక్షపాతంతో దేశాన్ని పాలకులు పాలిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలను పెంచేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.ధరల పెరుగుదల నిరుద్యోగం ఉపాధి సమస్యలతో సతమతం అవుతుంటే ప్రజల అసంతృప్తి తమకు వ్యతిరేకంగా మారకుండా మతోన్మాదాన్ని కొలనుమాదాన్ని కేంద్ర పాలకులు రెచ్చగొడుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులు ఆదివాసీలు మహిళలు మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, మతం పేరా కులం పేరా విద్వేషాలను బిజెపి, ఆర్ఎస్ఎస్ పెంపొందిస్తున్నాయని నేరస్తులు మైనార్టీ మతాలకు చెందినవారైనప్పుడు మాత్రమే స్పందిస్తూ మతం రంగు పులి ఘర్షణ సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్యవర్గాల ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతుందని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఒకటి రెండు మినహా మిగతా వాగ్దానాలు గురించి మీనమేషాలు లెక్కిస్తున్నదని ఆయన అన్నారు. కావున ఈ రాష్ట్ర మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, నాయకులు గుర్రం ధన మూర్తి,దొంగల వెంకటయ్య,వడ్డే సైదయ్య,ఆర్లపూడి వీరభద్రం, పరంగి కృష్ణ,మల్లారెడ్డి, నన్నెపంగు రమేష్,మాతంగి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జీపీ కారోబార్ సిబ్బంది మహాసభ

హైదరాబాద్: రాష్ట్ర కోర్ కమిటీ నిర్ణయం మేరకు 20వేల మందితో రాష్ట్ర గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి హైదరాబాదులో త్వరలో మహాసభ నిర్వహించబోతున్నట్టు తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ తెలిపారు. దీనికి పెద్దఎత్తున సిబ్బంది తరలిరావాలని ఆయన కోరారు. మన బలం బలగం చూసి మన జీవితాలతో ఆటలాడుకున్న వారికి గుణపాఠం నిలవాలని పిలుపునిచ్చారు

# యూటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్**

**కాకినాడ, జనవరి8):**

యుటిఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఎన్నికయ్యారు. యుటిఎఫ్ 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు ఈనెల 5, 6, 7, 8 తేదీలలో కాకినాడలో పిఆర్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 20 వేలకు పైగా యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొన్నారు. ఆఖరి రోజు బుధవారం నిర్వహించిన ప్రతినిధుల సభలో యుటిఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగం రక్షణే ధ్యేయంగా కదలాలని, దీనికోసం అంతా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో విద్యారంగం ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో నడుస్తూ  శరవేగంగా కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు. దీని ఫలితంగా పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ? ఉపాధ్యాయులంతా నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ బడులను, ఉద్యోగ ఉపాధ్యాయులను పరిరక్షించుకోవడానికి భవిష్యత్తు ఉద్యమాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయులు సమైక్యంగా ఉండాలని కోరారు. పిల్లలను సాంకేతిక దృక్పథం వైపు నడిపించాలన్నారు. దేశ సమగ్రత, లౌకికతత్వం కాపాడుకోవడానికి శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే ఎపి యుటిఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నల్లి విశ్వనాథ్ ఎన్నికయ్యారు. సఖినేటిపల్లి మండలానికి చెందిన విశ్వనాద్ యుటిఎఫ్ మండల కార్యదర్శిగా, అద్యక్షుడుగా, జిల్లా కార్యదర్శిగా, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శిగా అనేక సేవలు అందించారు. ఇటీవల జరిగిన యుటిఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ బలోపేతంకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ బడులను బలోపెతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాద్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం యుటిఎఫ్ పని చేస్తుందన్నారు.

# కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం

**జెండా ఊపి ప్రారంభించిన చైర్మన్**



**తిరుమల, జనవరి8:**

తిరుమల శ్రీవారి ఆలయం వద్ద నుంచి ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం బయలుదేరింది. కల్యాణ రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు , అదనపు ఈవో వెంకయ్య చౌదరి జెండా ఊపి ప్రయాగ్‌రాజ్‌కు కళ్యాణరథాన్ని  పంపారు. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ మహా కుంభ మేళా నేపథ్యంలో యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో 2.5 ఎకరాల్లో శ్రీవారి నమూన ఆలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ నెల 13వ తేదీ నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు భక్తులకు స్వామి వారీ దర్శనం కల్పిస్తామని అన్నారు. నమూనా ఆలయంలో స్వామి వారికీ నిత్య కైంకర్యాలు నిర్వహిస్తామని, జనవరి 18, 26, ఫిబ్రవరి 3,12వ తేదీల్లో శ్రీవారికీ ప్రత్యేక కళ్యాణోత్సవ సేవను నిర్వహిస్తామన్నారు. డిప్యుటేషన్‌పై 150 మంది సిబ్బందిని ప్రయాగ్‌లో నియమించామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం కల్పిస్తామని ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు.

# మహాకుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది

**రైల్వేశాఖ పెద్ద ఎత్తున ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు**



**న్యూఢిల్లీ, జనవరి8 :**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. యాత్రికులు, భక్తులను చేరవేసేందుకు రైల్వే శాఖ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. వీటిలో పది వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా.. మూడు వేలు ప్రత్యేక రైళ్లు. మేళా జరగడానికి 2–3 రోజుల ముందు.. ఆ తర్వాత 2–3 రోజుల వరకు రైళ్లు నడుస్తాయి. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రాలను కలుపుతూ 560 రింగ్ రైళ్లు నడుపనుంది. ప్రయాగరాజ్– అయోధ్య–వారాణసీ–ప్రయాగ్‌రాజ్, ప్రయాగరాజ్– సంగమ్ ప్రయాగ్– జాన్‌పూర్–ప్రయాగ్– ప్రయాగరాజ్, గోవింద్‌పురి–ప్రయాగరాజ్–చిత్రకూట్–గోవింద్‌పురి, ఝాన్సీ–గోవింద్‌పురి– ప్రయాగరాజ్– మాణిక్‌పూర్– చిత్రకూట్–ఝాన్సీ మార్గాల్లో వీటిని నడుపుతారు. ప్రయాగరాజ్ ప్రాంతంలోని మొత్తం 9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను కూడా రైల్వే ఏర్పాటుచేస్తోంది. భక్తులు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), రాష్ట్ర రైల్వే పోలీసుకు చెందిన 18 వేల మందికిపైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఉత్తర మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణికులకు వైద్య సేవలు అందించడానికి ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు, ఈసీజీ యంత్రాలతో ప్రయాగరాజ్ జంక్షన్‌లో అబ్జర్వేషన్ రూంను ఏర్పాటు చేశామన్నారు. కాగా మహాకుంభమేళాకు ఆదివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉగ్ర దాడిచేస్తానని, వెయ్యి మందిని చంపుతానని సోషల్ మీడియాలో పోస్టుచేసిన ఆయుషకుమార్ జైస్వాల్‌ను మహాకుంభ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థి. బిహార్‌లోని షాదీజంగ్ వాసి. ఇన్‌స్టాగ్రాంలో నాసిర్ పఠాన్ అనే నకిలీ పేరుతో ఈ బెదిరింపు పోస్టు పెట్టి నేపాల్ పారిపోయాడు. తన పక్కింటిలోని నాసిర్ పఠాన్‌ను ఇరికించేందుకే ఆయుష్ ఆ పేరుతో పోస్టు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# సౌర శక్తి విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు భూములను గుర్తించాలి.

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
, జనవరి 08 తారా జ్యోతి

సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూ సేకరణ ప్రక్రియపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, డిఆర్డీఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, విద్యుత్తు, డిఆర్డీఏ అధికారు లు జాయింట్ సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ వరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉన్నందున 17వ తేది వరకు పూర్తి నివేదికలు అందచేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు. మహిళా స్వయం సహయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు సుకుంటున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి 150 ఎకరాలు ఇవ్వాల్సి ఉందని ఇప్పటి వరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంటు ఏర్పాటుకు 4 ఎకరాల భూమి అవసరం ఉందని, ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, ఇరిగేషన్ భూములను గుర్తించాలని తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, మహిళా సంఘాలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయు ప్రక్రియ పూర్తి చేయాలని డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో స్మాల్ అండ్ మైక్రో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయుటకు 5 ఎకరాలు గుర్తించాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు, విద్యుత్ శాఖ డీఈలు, ఎఈలు, డిఆర్డిఏ ఐపీఎంలు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మఇళ్ల సర్వేకు టెక్నికల్ ఎఫెక్ట్...

**కరీంనగర్, జనవరి 8 :**



ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం, నిలువ నీడలేని నిరుపేదలకు స్వంత ఇంటి కలను నిజం చేస్తాం'... ఇది కాంగ్రెస్ ప్రభుత్వ హామీ. ఈ హామీని నిలబెట్టుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక కోసం ముమ్మరంగా సర్వే చేపట్టింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ ప్రాబ్లం ఉండగా పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తు చేసుకున్న వారు అందుబాటులో లేకపోవడం అడ్రస్ సరిగా ఉండకపోవడంతో సర్వేకు ఆటంకంగా మారింది. డిసెంబర్ నెలాఖరులోగా సర్వే పూర్తి పూర్తిచేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకోగా సాంకేతిక సమస్యలతో జనవరి 3 వరకు 75% మాత్రమే సర్వే పూర్తయింది. గ్రామీణ ప్రాంతాల్లో కాస్త పర్వాలేదనుకున్నా పట్టణ ప్రాంతాల్లో మాత్రం 70 శాతం కూడా పూర్తి కాలేదు. లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సర్వే అధికారులు అష్టకష్టాలు పడుతు న్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల లో నెట్ వర్క్ ప్రాబ్లాన్ని అధికమించేలా గ్రామ కార్యదర్శి హరికృష్ణ పొడవాటి కర్రకు సెల్ ఫోన్ కట్టి హాట్ స్పాట్ ఆన్ చేసి ట్యాబ్ కు కనెక్ట్ చేసుకుని యాప్ లో సర్వే డేటా పొందుపర్చి ఇప్పటి వరకు 90 శాతం సర్వే పూర్తి చేశారు. నెట్వర్క్ ప్రాబ్లం, సాంకేతిక సమస్యలతో రోజుకు 10 నుంచి 15 ఇళ్ల కంటే ఎక్కువ సర్వే చేయలేకపోతున్నామని పలు గ్రామల కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ళ కోసం ప్రభుత్వానికి ప్రజాపాలన కార్యక్రమంలో 8054554 దరఖాస్తులు రాగ, ఇప్పటివరకు 5990889 సర్వే నిర్వహించారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 94 శాతం సర్వే పూర్తయింది. జీహెచ్ఎంసీ పరిధిలో అతి తక్కువగా 16 శాతం దరఖాస్తులపైనే సర్వే జరిగింది. కరీంనగర్ నగరం పాలక సంస్థలో 56 శాతం సర్వే పూర్తయింది. హైదరాబాద్ మినహాయించి మిగతా 32 జిల్లాల్లో వారం పదిరోజుల్లో 100 శాతం సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి. సర్వేను వేగవంతం చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కరీంనగర్ జిల్లాలో 82 శాతం పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు గ్రామాల్లో 88 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 56 శాతం సర్వే పూర్తయినట్లు కలెక్టర్ పమెలా సత్పతి ప్రకటించారు. త్వరగా పూర్తిచేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేసి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు వారీగా పూర్తయిన సర్వే వివరాలను అందించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. సంక్రాంతి తర్వాత గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల జాబితా తయారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో ఇందిరమ్మ కమిటీలు ప్రధాన పాత్ర పోషించనున్నాయి. అనంతరం గ్రామాల వారీగా లబ్ధిదారుల ఎంపిక జాబితాలను జిల్లా కలెక్టర్లకు పంపిస్తారు. కలెక్టర్లు పరిశీలించాక ఇన్చార్జి మంత్రులకు పంపిస్తారు. ఇన్చార్జి మంత్రి ఆమోదం తెలిపితే లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే నగదును విడతల వారీగా జమచేస్తారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోకున్నా, ప్రస్తుతం శిథిలావ స్థలో ఉన్న ఇంటి యాజమాన్ల వివరాలను సైతం సర్వే యాప్ లో పొందుపర్చాలని క్షేత్రస్థాయి అధికారులను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకు నేందుకు ముందుకు వస్తే? అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపరు స్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని తెలిపారు.

# చైనా జలఖడ్గంపై దృష్టి పెట్టాల్సిందే!

**న్యూఢిల్లీ, జనవరి8 :**

చైనా ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటుంది. పొరుగు దేశాలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎదుగుతున్న దేశాలకు ఎసరు పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. కరోనాతో ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన చైనా తన మనుగడ, పెత్తనం కోసం ఎంతకైనా తెగిస్తుందని రుజువు చేసింది. తాజాగా హెచ్ఎంపివి వైరస్ కూడా ఇలాంటిదే. కరోనా సమయంలోనూ తమకు సంబంధం లేదని బుకాయించింది. అలాగే ఇప్పుడీ కొత్త వైరస్‌పైనా ప్రపంచాన్ని బుకాయిస్తోంది. ఎలాంటి ప్రాణాంతకం కాదని చెబుతోంది. చైనా తన మార్కెట్ పరిధిని పెంచుకునే ప్రయత్నంలో ఎలాంటి దురాగతాలకైనా పాల్పడు తుందనడానికి ఇవి నిదర్శనాలు. ఇకపోతే ఇప్పుడు చైనాతో అతిపెద్ద ముప్పు ఏర్పడబోతోంది. భారత్, నేపాల్‌లతో చైనా తన సరిహద్దుల ముక్కోణపు కూడలికి బాగా దగ్గరగా యార్లుంగ్ జాంగ్బో నదిపైన, గంగా ఉపనదిపైన టిబెట్‌లో కొత్త డ్యామ్‌ను నిర్మిస్తున్నదని వార్తలు వచ్చాయి. ఈ వార్త కొన్ని సంవత్సరాలుగా వివిధ వార్తా పత్రికల్లో ప్రచురితమైంది. నిజానికి ఈ డ్యామ్ నిర్మాణం జరిగితే భారత్ భద్రతకు తీవ్ర ముప్పు ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అలాంటిదేమీ లేదని తాజాగ ఆచైనా ప్రకటించింది. దీంతో భారత్‌కు ఎలాంటి ఉపద్రవం రాదని న మ్మబలికింది. చైనా ప్రభుత్వం బ్రహ్మపుత్రకు టిబెట్ పేరు అయిన యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతాల్లో ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆమోదించింది. జల విద్యుత్ ప్రాజెక్టు యార్లుంగ్ జాంగ్బో నది దిగువ పరివాహక ప్రాంతంలో ఉంటుంది. హిమాలయ ప్రాం తంలో ప్రధాన ఇరుకైన లోయలో డ్యామ్ నిర్మాణం జరుగుతుంది. అక్కడ నది నాటకీయంగా మలుపు తీసుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవహించి, చివరగా బంగ్లాదేశ్‌కు చేరుకుంటుంది. ఆ డ్యామ్ చైనాకు నదీ ప్రవాహంపై నియంత్రణాధికారం కల్పిస్తుందని, ప్రాజెక్టు స్థాయి కారణంగా సరిహద్దు ప్రాంతాలను వరదల్లో ముంచెత్తేందుకు అవకాశం ఇస్తూ, సంక్షోభ సమయాల్లో అధిక మొత్తంలో నీటి విడుదలకు వీలు కల్పిస్తుందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, బ్రహ్మపుత్ర నదిపై చైనా భాగంలో డ్యామ్ నిర్మాణాన్ని ఆమోదించాలన్న తన నిర్ణయాన్ని చైనా సమర్థించుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించాలన్న చైనా యోచనపై భయాందోళనలు అనవసరమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ డిసెంబర్ 27న




అన్నారు. మెగా ప్రాజెక్టు దిగువ నదీ పరివాహక దేశాలను ప్రభావితం చేయదని, దశాబ్దాల తరబడి అధ్యయనాల ద్వారా వాటి భద్రత ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సరి చేయడమైందని మావో నింగ్ స్పష్టం చేశారు, 137 బిలియన్ డాలర్ల ప్రాజెక్టును టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దు పొడుగునా పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయ ప్రాంతంలో నిర్మిస్తున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద డ్యామ్ ప్రభావం పల్లపు ప్రాంతాలపై పడదని ఆమె చెప్పారు. ఆ డ్యామ్‌ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం నియంత్రణ కు చైనా ఉపయోగించుకోవచ్చు.  చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్‌హువా వార్తా సంస్థ ఉటంకించిన అధికార ప్రకటన ప్రకారం, తుదకు 2024 డిసెంబర్ 25న అన్ని సందేహాలను పరిహరిస్తూ వెలువరించింది. ఇప్పుడు భారత్ అభ్యంతరం చెప్పడంతో అంతగా భయపడాల్సిన అవసరం లేదని అంటోంది. సీమాంతర నదుల అభివృద్ధి పట్ల చైనా ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటున్నట్లు, టిబెట్‌లో జలవిద్యుత్ అభివృద్ధిపై దశాబ్దాల పాటు అధ్యయనం చేసినట్లు, ప్రాజెక్టు భద్రతకు, పర్యావరణ, వాతావరణ పరిరక్షణకు సముచిత చర్యలు తీసుకున్నట్లు మావో నింగ్ చెబుతున్నా నమ్మశక్యంగా లేవు. భారత సరిహద్దుకు సమీపంగా టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ యుఎస్ డాలర్లు విలువ చేసే భూగ్రహంపై అతిపెద్ద మౌలిక వసతుల ప్రాజెక్టుగా పేర్కొంటున్న ప్రపంచంలోనే ప్రతిపాదిత అతిపెద్ద డ్యామ్ నదీ పరివాహక దేశాలు భారత్, బంగ్లాదేశ్‌లలో ఆందోళనలు కలిగిస్తోంది. డ్యామ్‌పై మొత్తం పెట్టుబడి ఒక ట్రిలియన్ యువాన్లు (137 బిలియన్ డాలర్లు) దాటిపోగలదు. ప్రపంచంలోనే అతిపెద్దదిగా పరిగణిస్తున్న చైనా సొంత త్రీ గార్జెస్ డ్యామ్ సహా ఈ గ్రహంపై ఏ ఇతర ఒక్క మౌలికవసతుల ప్రాజెక్టు ఖర్చును మరుగుజ్జును చేస్తుంది. హిమాలయ పర్వత ప్రాంతంలో ఒక భారీ లోయలో డ్యామ్‌ను నిర్మించడమన్నది పొరుగున ఉన్న మనపై జలయుద్ధ ట్యాంకును ఎక్కు పెట్టడమే. కైలాస శిఖరం నుంచి టిబెట్ మీదుగా భారత్, బంగ్లాదేశ్‌లకు పేర్ల మార్పుతో ప్రవహిస్తున్న నదిపై మెగా డ్యామ్‌ల నిర్మాణం గురించి పోటాపోటీగా వ్యవహరిస్తున్నా రెండు దేశాలు సీమాంతర నదులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు 2006లో నిపుణుల స్థాయి యంత్రాంగం ను ఏర్పాటు చేశాయి. దాని కింద వరద కాలాల్లో బ్రహ్మపుత్ర నది, స్లటెజ్ నదికి సంబంధించి జలప్రవాహ సమాచారాన్ని భారత్‌కు చైనా అందజేస్తున్నది. సరిహద్దు అంశానికి సంబంధించి భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు ఎన్ఎస్ఎ అజిత్ దోవల్, చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యి మధ్య డిసెంబర్ 18న బీజింగ్‌లో జరిగిన చర్చల్లో సీమాంతర నదుల డేటా పంచుకోవడమైంది.  సీమాంతర దేశాలపై దూకుడుగా వ్యవహరించేందుకు తన డ్యామ్‌లను ఉపయోగించుకుంటున్న చరిత్ర చైనాది. ఏడాది పొడుగునా వర్షపాతంలో గణనీయమైన పెరుగుదల ఉన్నది. జూలై, సెప్టెంబర్ మధ్య గరిష్ఠంగా ఉంటుంది. బ్రహ్మపుత్ర నది రెండు అధిక నీటిమట్టం సీజన్‌లను చూస్తుంటుంది. ఈ క్రమంలో బ్రహ్మపుత్ర ద్వారా నీటిని ఒక్కసారిగా వదిలితే అది భారత్‌ను ముంచెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వస్తోంది. దీంతో దీనిపై భారత్ గట్టిగానే వ్యతిరేకిస్తున్నా..అడ్డుకోవడమే మంచిది.

# విశ్వజ

# ఆసక్తే సంకల్పంగా



నృత్యం, సంగీతం... ఇవి నిహారికా నాయర్‌కు ప్రాణం. ఈ అభిరుచే గిరిజన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని ఆమెలో కలిగించింది.

కళలపై నిహారికా నాయర్‌లో చిగురించిన ఆసక్తి... గిరిజన జీవితాల్లో వెలుగు తేవాలనే సంకల్పంగా మారింది. బెంగళూరుకు చెందిన ఈ పదిహేడేళ్ల అమ్మాయి స్థాపించిన 'ప్రాజెక్ట్ ట్రైబలి'... నాలుగేళ్లలో వెయ్యికి పైగా కుటుంబాలకు ఆసరా అందించింది. ఆమె ప్రయత్నం జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలందుకొని, ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది.

నృత్యం, సంగీతం... ఇవి నిహారికా నాయర్‌కు ప్రాణం. ఈ అభిరుచే గిరిజన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని ఆమెలో కలిగించింది. బెంగళూరులో పుట్టి పెరిగిన ఈ అమ్మాయి ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడు... పలు గిరిజన ప్రాంతాలను సందర్శించి, వారి కళా రూపాల గురించి తెలుసుకోవాలనుకుంది. కానీ ఆ గూడేల్లో కఠోరమైన జీవన పరిస్థితులు ఆమెకు కనిపించాయి. "కనీస సదుపాయాలకు నోచుకోకుండా, తమకు అర్హత ఉన్నవాటిని సైతం అందుకోలేని ప్రజల అసక్తత, అవగాహనాలోపం నన్ను తీవ్రంగా కదిలించాయి. వారికోసం ఏదైనా చెయ్యాలనే ఆలోచనను నా కుటుంబానికి, స్నేహితులకు చెప్పినప్పుడు... అందరూ ఎంతగానో ప్రోత్సహించారు. అలా 2000 నవంబర్‌లో 'ప్రాజెక్ట్ ట్రైబలి' ప్రారంభించాను" అంటోంది నిహారిక. నాలుగేళ్ళలో ఈ ప్రాజెక్ట్ వెయ్యికి పైగా కుటుంబాల్లో సానుకూల మార్పుకు దోహదపడింది.

ఎన్నెన్నో సవాళ్లు...

"దీనికోసం మొదట వారి ప్రాథమిక హక్కుల మీద దృష్టి పెట్టాను. చాలామందికి ఆధార్ కార్డులు లేవు. దీనివల్ల ప్రభుత్వం వారికి ఉద్దేశించిన పథకాలు అందడం లేదు. కొందరి పేర్లు నమోదైనా కార్డులు వారికి చేరలేదు. ఈ సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగాను. కొన్ని నెలల్లోనే దాదాపు ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చేశాను. అదే సమయంలో... అత్యవసర సమస్యలు ఎదురైనప్పుడు వారికి డబ్బు అందుబాటులో ఉండడం కోసం బంధువులు, మిత్రుల నుంచి డబ్బు పోగుచేసి, ఒక నిధిని ఏర్పాటు చేశాను" అని గుర్తు చేసుకుంది నిహారిక. మొదట కర్ణాటకలోని ఒక గ్రామంలో మొదలుపెట్టి, ఈ నాలుగేళ్ళలో కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోని సుమారు పది గిరిజన ప్రాంతాలకు ఆమె సంస్థ సేవలను విస్తరించింది. వైద్య శిబిరాలను నిర్వహించడం, పోషకాహార లోపాన్ని నివారించడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, కట్టెల పొయ్యిలకు బదులు సోలార్ కుక్కర్ల వినియోగానికి సాయపడడం... ఇలా పలు కార్యక్రమాలను నిహారిక చేపడుతోంది. "ఈ క్రమంలో నాకు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ప్రభుత్వాలు పథకాలు ప్రకటించి, నిధులు కేటాయించినా... అవినీతివల్ల అవి గిరిజనులకు అందడం లేదు. అలాగే గూడేల్లోని పిల్లలకు అర్థమయ్యేలా బోధన పద్ధతులు లేవు. దీనివల్ల ఎంతోమంది చదువుకు దూరమవుతున్నారు. మైదాన ప్రాంతాల్లోని పిల్లలతో సమానంగా చదువులో అభివృద్ధి చెందడానికి బోధన, శిక్షణ చేపడుతున్నాం. ఆధునిక సాగు పద్ధతులకు గిరిజనులు దూరంగా ఉన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సహాయంతో వారికి ఆ పద్ధతులను నేర్పిస్తున్నాం. వాటి ప్రయోజనాలు వివరిస్తున్నాం" అంటారు నిహారిక.

అది మరచిపోలేను...

ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న పదిహేడేళ్ళ నిహారిక సేవా నిబద్ధత అంతర్జాతీయంగానూ గుర్తింపు పొందుతోంది. 2023లో న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్'లో తన ప్రాజెక్ట్ కార్యకలాపాలు, లక్ష్యాల గురించి ఆమె వివరించినప్పుడు... ప్రతినిధులందరూ ఆమెను ముక్తకంఠంతో ప్రశంసించారు. కిందటి ఏడాది డిసెంబర్ 24న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన '1ఎం1బి- (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) నేషనల్ యంగ్ ఛేంజ్‌మేకర్స్ షోకేస'లో పాల్గొనే అవకాశం ఆమెకు దక్కింది.

"ఆ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకోవడం, మాట్లాడడం నా జీవితంలోనే మరచిపోలేని గొప్ప అనుభవం. సమష్టి కృషిలో గొప్ప శక్తి ఉందని నేను ఎప్పుడూ నమ్ముతాను. మనం చేపట్టే పనులు క్షేత్రస్థాయిలో ప్రభావాన్ని సృష్టించినప్పుడే మార్పు సాధ్యమవుతుంది. అలాంటి మార్పు కోసం నా ప్రయాణాన్ని కొనసాగిస్తాను" అంటోంది నిహారిక.

గిరిజనులకు వారి హక్కుల గురించి బోధించడం, వాటిని సాధించుకొనేలా సాయపడడం, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను పెంచడం, విలక్షణమైన వారి కళలను, సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించడం... ఇవే ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకున్న 'ట్రైబలి'... గిరిజనులతో హస్తకళా ఉత్పత్తులను తయారు చేయించి, ప్రదర్శనలు ఏర్పాటు చేసి విక్రయిస్తోంది. నైపుణ్యాలను, జీవనశైలిని చాటి చెప్పే అవకాశం కల్పిస్తోంది.

# పెళ్లి తర్వాత మార్పు ఎందుకు వస్తుంది?

పెళ్లి తర్వాత అబ్బాయి జీవితంలో మార్పు వస్తుంది. అయితే, ఈ మార్పు ఎందుకు వస్తుంది. దీని వెనుక ఏమైన ప్రత్యేక కారణాలు ఉన్నాయా? అనే విషయాలను ఈ కథనంలో తెలుసుకుందాం..



ప్రేమ వివాహంలో అబ్బాయిలు మొదట్లో చాలా ఎమోషనల్‌గా ఉంటారు. వారు తమ జీవిత భాగస్వామి భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ ప్రతి క్షణం ఆమెను సంతోషంగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. కానీ, వివాహం అయిన కొంత కాలానికి మారిపోతారు. అయితే, ఈ మార్పుఎందుకు వస్తుంది? దీని వెనుక ఉన్న ప్రత్యేక కారణాలు ఎంటో ఈ కథనంలో తెలుసుకుందాం..

ప్రేమ వివాహం సమయంలో అబ్బాయిలు తమ భాగస్వామిని ఇంప్రెస్ చేయడానికి తమ భావోద్వేగాలను ఎక్కువగా వ్యక్తపరుస్తారు. సంబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తారు. ఎందుకంటే ఈ సమయంలో వారి దృష్టి తమ భాగస్వామిని సంతోషపెట్టడంపై మాత్రమే ఉంటుంది.

పెళ్లి తర్వాత మార్పు ఎందుకు వస్తుంది?

పెళ్లి తర్వాత జీవితంలో కొత్త బాధ్యతలు వస్తాయి. అబ్బాయిలు తమ భార్యతో పాటు కుటుంబం, కెరీర్, సమాజం అంచనాలను సమతుల్యం చేసుకోవాలి.

బాధ్యతల భారం: పెళ్లయిన తర్వాత ఇంటి ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని, తమ భవిష్యత్తును కాపాడుకోవాలని అబ్బాయిలపై ఒత్తిడి పెరుగుతుంది. వారు తమ భావోద్వేగాలను పక్కన పెట్టి ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభిస్తారు.

సమాజం అంచనాలు: మన సమాజంలో, పురుషులు ఎల్లప్పుడూ బలంగా, ఆచరణాత్మకంగా పరిగణించబడతారు. ఈ నమ్మకం వారి భావోద్వేగాలను అణిచివేసేలా చేస్తుంది. కొందరు తమ భాగస్వామి పట్ల ఉన్న ప్రేమను అందరి ముందు వ్యక్తం చేయడానికి ఇష్టపడరు.

రొటీన్ లైఫ్ ఎఫెక్ట్: పెళ్లయిన తర్వాత రొమాంటిక్ రిలేషన్ షిప్ క్రమంగా రొటీన్ గా మారుతుంది. ప్రతిరోజూ ఒకేలా ఉండటం వల్ల కూడా మార్పు వస్తుంది.

భాగస్వామి అంచనాలు: వివాహం తర్వాత అమ్మాయిలు కూడా తమ భర్త తమకు సురక్షితమైన, స్థిరమైన జీవితాన్ని ఇస్తారని ఆశిస్తారు. ఈ ఆశ అబ్బాయిలు ఆచరణాత్మకంగా ఉండటానికి ప్రేరేపిస్తుంది. అయితే, అబ్బాయికి పెళ్లి అయిన కొంత కాలానికి ప్రేమ కంటే కెరీర్ ముఖ్యం అవుతుంది.

ఈ మార్పు తప్పా?

ఈ మార్పు తప్పు కాదు, కానీ జీవితంలోని ప్రతి దశలోనూ వ్యక్తి ప్రాధాన్యతలు మారడం సహజం. ఏది ఏమైనప్పటికీ, భావోద్వేగ, ఆచరణాత్మక మధ్య సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం, తద్వారా సంబంధం బలంగా ఉంటుంది.

చివరగా, అబ్బాయిలు పెళ్లి తర్వాత ఆచరణాత్మకంగా ఉండటం చాలా ముఖ్యమైన ప్రక్రియ. అయితే వారు తమ భాగస్వామితో భావోద్వేగ బంధాన్ని కొనసాగించడానికి కూడా ప్రయత్నించాలి. సంతోషకరమైన వివాహానికి ఇది కీలకం. మీరు మీ జీవిత భాగస్వామితో నాణ్యమైన సమయాన్ని వెచ్చించాలి. వారు మీకు ఎంత ముఖ్యమో వారికి తెలియజేయాలి.

## బాల్యం నుంచే బాధ్యతలు..

నేటితరం పిల్లలు.. 'స్మార్ట్'గా తయారవుతున్నారు. చదువుల్లో 'టాప్' ర్యాంక్‌ల్లో ఉంటున్నారు. అయితే, ఇల్లు – స్కూలు తప్ప.. వేరే ఏదీ లేదన్నట్టుగా పెరుగుతున్నారు. చదువుల్లో ఫస్ట్ వస్తున్నా.. నలుగురిలో కలవలేక పోతున్నారు. బయటి ప్రపంచంలో అడుగుపెడితే.. బిత్తిరి చూపులు చూస్తున్నారు. వీరిలో కొందరు అతిగారాబం వల్ల ఇలా తయారైతే.. మరికొందరు 'స్మార్ట్ గ్యాడ్జెట్స్'తో స్మార్ట్‌లెస్‌గా మారుతున్నారు. ఇలా పెరిగే పిల్లలు.. భవిష్యత్తులో ప్రపంచంతో పోటీ పడలేరని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్ గురించిన విషయాలను వారికి బాల్యం నుంచే నేర్పించాలని సూచిస్తున్నారు.

ముందుగా పిల్లల్లో సామాజిక విలువలను పెంచాలి. పెద్దవారిని గౌరవించడం నేర్పించాలి. ఇంట్లోవారే కాదు.. ముఖపరిచయం లేనివారికి కూడా గౌరవం ఇవ్వాలని చెప్పాలి. ముఖ్యంగా.. పేద–ధనిక వ్యత్యాసం చూపించకుండా పెంచాలి. అందరూ సమానమే అనే సత్యాన్ని వారికి ఉగ్గుపాలతోనే పట్టించాలి.



ఆర్థిక అక్షరాస్యతపై బాల్యం నుంచే అవగాహన కల్పించాలి. డబ్బు విలువ కూడా తెలియాలి. వారికి నచ్చింది కదా! అనో.. మారాం చేస్తున్నారనో అడిగిన ప్రతి ఒక్కటీ కొనివ్వకూడదు. ప్రతి వస్తువుపైన ఉండే ధరలను వారితోనే చదివించాలి. ఆ వస్తువు విలువ.. దానిని కొనడం వల్ల కలిగే ప్రయోజనం ఎంత? తదితర విషయాల గురించి చర్చించాలి. ఆ వస్తువు సరైన విలువ తెలుసుకోవడం, బేరాలు ఆడటం, మార్కెటింగ్‌పైనా అవగాహన కల్పించాలి.

బయటికి వెళ్లినప్పుడు ఎలాంటి పరిస్థితులు ఉంటాయో తెలియజేయాలి. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలా స్పందించాలో పిల్లలకూ నేర్పించాలి. ఆటలు ఆడుతున్నప్పుడో.. ఇంకేదో సందర్భంలోనో ఏదైనా ప్రమాదం జరిగి.. తోటి పిల్లలకు దెబ్బలు తగిలితే, ఎలా ప్రవర్తించాలో చెప్పాలి. వారికీ ఏదైనా అవసరం వచ్చినప్పుడు ఒంటరిగా ఆలోచించకుండా.. ఇతరుల సాయం తీసుకోవడం నేర్పాలి. ఇక ఇంట్లో.. ఎవరి దుస్తులు వారే జాగ్రత్త చేసుకోవడం నేర్పించాలి. తమ దుస్తులను ఉతకడానికి వాషింగ్ మెషిన్‌లో వేయడం మొదలుకొని.. ఆరేయడం, మడతపెట్టడం, అల్మారాలో సర్దుకోవడం దాకా ప్రతి పనిలోనూ వారి సహాయాన్ని తీసుకోవాలి. వంటగదిలోనూ.. కూరగాయలు తరగడం, గిన్నెలు శుభ్రం చేయడం నేర్పిస్తే.. కొన్నిరోజులకు వారి పనులు వారే చేసుకోగలరు.

# వ్యాపారం

## ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పిన హెచ్‌డీఎఫ్‌సీ.. రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు




ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. ముఖ్యంగా వాహనాల కొనుగోలు కోసం రుణాలతో పాటు ఇల్లు కట్టుకోవడానికి, ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి వివిధ రుణాలను బ్యాంకులు అందిస్తూ ఉంటాయి. అయితే తాజాగా ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ తన ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. కొన్ని రుణాలపై వడ్డీ రేటు తగ్గింపును ప్రకటించింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంపిక చేసిన లోన్ కాలపరిమితి కోసం తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్– బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్)లో 5 బేసిస్ పాయింట్ల (బీపీఎస్) వరకు తగ్గింపును ప్రకటించింది. జనవరి 7, 2025 నుంచిఈ సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ తాజాగా తగ్గింపు రుణంపై వడ్డీ అనేది 9.15 శాతం నుంచి 9.45 శాతం మధ్య ఉంటాయి. ఎంసీఎల్ఆర్‌లో ఈ తగ్గింపు రుణగ్రహీతలకు వారి రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్‌తో అనుసంధానించిన వ్యక్తిగత, వ్యాపార రుణాల వంటి ఫ్లోటింగ్ రేటు రుణాలపై ఈఎంఐ కూడా తగ్గుతాయని స్పష్టం చేస్తున్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్‌ని 9.20 శాతం నుంచి 5 బీపీఎస్ తగ్గించి 9.15 శాతానికి సవరించింది. అయితే ఒక నెల, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేట్లు వరుసగా 9.20 శాతం నుంచి 9.30 శాతంగా ఉన్నాయి. ఆరు నెలలు, ఒక సంవత్సరం, మూడు సంవత్సరాల ఎంసీఎల్ఆర్ రేట్లు ఒక్కొక్కటి 5 బీపీఎస్ తగ్గించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంసీఎల్ఆర్‌తో పాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బెంచ్ మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (పీఎల్ఆర్) సంవత్సరానికి 17.95 శాతంగా ఉంది. నిర్దిష్ట రుణాలకు వర్తించే బేస్ రేటు 9.45 శాతానికి సెట్ చేశారు. అలాగే గృహ రుణాల కోసం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్)ని అనుసరిస్తుంది. ఇది పాలసీ రెపో రేటుతో అనుసంధానించి ఉంటుంది. ప్రస్తుత రెపో రేటు 6.50 శాతంగా ఉంది.

అడ్జస్టబుల్ రేట్ హోరీమ్ లోన్స్ (ఏఆర్‌హెచ్ఎల్) వడ్డీ రేట్లు లోన్ వ్యవధిలో మారుతూ ఉంటాయి. బ్యాంకులు కొంత మందికి ప్రత్యేక గృహ రుణ రేట్లను ఆఫర్ చేస్తూ ఉంటారు. వీరికి రెపో రేటుతో పాటు 2.25 శాతం నుంచి 3.15 శాతం అదనపు మార్జిన్ ఆధారంగా వడ్డీ రేట్లను 8.75 శాతం నుంచి 9.65 శాతం మధ్య వడ్డీ రేటు ఉంటుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతినిధులు చెబుతున్నారు. ఎంసీఎల్ఆర్ అనేది ఒక నిర్దిష్ట రుణానికి ఆర్థిక సంస్థ విధించే కనీస వడ్డీ రేటు అని అర్థం.

# కేంద్రం పండుగలాంటి వార్త.. 2026 కల్లా ఏఐతో ఉద్యోగావకాశాలు




భారతదేశంలోని ప్రతి వ్యక్తి, సంస్థకు సాధికారత కల్పించాలనేది మైక్రోసాఫ్ట్ లక్ష్యమని చెప్పిన సీఈవో సత్య నాదెళ్ల .. భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందుంటారని, 2026 కల్లా ఏఐతో ఆదేశంలో అనేక ఉద్యోగావకాశాలు రానున్నాయి..

మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సిఇఒ సత్య నాదెళ్ల బుధవారం దేశంలో అనేక AI భాగస్వామ్యాలను ప్రకటించారు. ఇందులో 5 లక్షల మందికి నైపుణ్యం కల్పించడానికి ప్రభుత్వానికి చెందిన 'ఇండియా AI మిషన్'తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌కు చెందిన ఒక విభాగం అయిన ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)తో అవగాహన ఒప్పందం, AIని కొత్త ఆవిష్కరణలకు, దేశవ్యాప్తంగా వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంఓయూలో భాగంగా మైక్రోసాఫ్ట్, ఇండియా AI కలిసి 2026 నాటికి విద్యార్థులు, అధ్యాపకులు, డెవలపర్‌లు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలతో సహా 500,000 మందికి వ్యక్తులకు నైపుణ్యాన్నిఅందించనున్నారు. అలాగే 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఎన్నడూ లేని విధంగా 3 బిలియన్ డాలర్లును పెట్టుబడిగా పెడుతున్నందుకు సంతోషిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ పెట్టుబడి భారత్?లో ఏఐ ఆవిష్కరణలకు ఊతం ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ప్రాంతీయ విస్తరణకు పెద్దపీట వేస్తోందన్నారు.

దేశంలో 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడం సంతోషంగా ఉందని, దేశంలోని నలుమూలలా AI, క్లౌడ్ విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నామని, 20 వేలమందిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు గతంలోనే ప్రకటించామన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా వారు 20,000 మంది అధ్యాపకులకు ఫౌండేషన్ కోర్సులను అందించడానికి 10 రాష్ట్రాల్లోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (NSTI\T)/NIELIT కేంద్రాలలో 'AI ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.

చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా ఏఐ స్కిల్స్?పై శిక్షణ ఇస్తామని, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందు వరుసలో ఉంటారన్నారు. ఏఐ ఆవిష్కరణలలో భారత్ పురోగమిస్తోందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు.

ఇండియా AI మిషన్ ప్రయోజనాలను దేశంలోని ప్రతి మూలకు విస్తరించడానికి, సాంకేతికత, వనరులకు యాక్సెస్ చేయడానికి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి మేము సంతోషిస్తున్నామని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ అన్నారు.

భారతదేశంలోని ప్రతి వ్యక్తి, సంస్థకు సాధికారత కల్పించాలనేది మైక్రోసాఫ్ట్ లక్ష్యమని చెప్పిన సత్య నాదెళ్ల .. భవిష్యత్‌లో ఏఐ నిపుణుల అవసరం పెద్ద సంఖ్యలో ఏర్పడుతుందన్నారు. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంలో భారతీయ నిపుణులు ముందుంటారని, అందుకే, 2025 నాటికి 2 మిలియన్ల మందిని ఏఐ నిపుణులగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గతంలో 'అడ్వాంటేజ్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

అనుకున్నదానికంటే ముందే ఆ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అదే కార్యక్రమం కింద 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్ అందించాలని లక్ష్యమని సత్యనాదెళ్ల వెల్లడించారు. కంపెనీ ఇప్పటికే 2.4 మిలియన్ల భారతీయులకు, సివిల్ సర్వెంట్లు, కళాశాల విద్యార్థులు, వికలాంగులు AI నైపుణ్యాలతో సాధికారత కల్పించింది. ఇటీవల మైక్రోసాఫ్ట్ చేత నియమించిన ఐడీసీ అధ్యయనం భారతదేశంలో AI వినియోగం 2023లో 63 శాతం నుండి 2024 నాటికి 72 శాతానికి పెరిగింది. మంగళవారం, మైక్రోసాఫ్ట్ కొత్త డేటా సెంటర్ల స్థాపనతో సహా వచ్చే రెండేళ్లలో భారతదేశంలో క్లౌడ్, AI ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో 3 బిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను ఆయన ప్రకటించింది.

### భారత్‌లో వన్‌ప్లస్ 13 సిరీస్ ఫోన్లు లాంచ్.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

OnePlus 13 | టెక్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వన్ ప్లస్ 13 ఫోన్‌ను భారత్‌లోకి వచ్చేశాయి. మంగళవారం నిర్వహించిన వింటర్ లాంచ్ ఈవెంట్‌లో తన ఫ్లాగ్ షిప్ ఫోన్ వన్‌ప్లస్ 13 (OnePlus 13)ను సంస్థ గ్రాండ్‌గా లాంచ్ చేసింది.

క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వచ్చిన తొలి స్మార్ట్ ఫోన్ ఇది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.82 అంగుళాల క్వాడ్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ (1440 x 3168 పిక్సెల్స్) కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, వెనుకవైపు 50 ఎంపీ LYT-808 main, 50 ఎంపీ అల్ట్రావైడ్, 50 ఎంపీ ట్రైప్రిజమ్ టెలిఫొటో కెమెరాలు ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో 100 వాట్ సూపర్‌వూక్ ఫాస్ట్ ఛార్జింగ్, 50 వాట్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది. వన్‌ప్లస్ 13 ఫోన్ 12GB RAM + 256+B స్టోరేజ్ వేరియంట్ ప్రారంభ ధర రూ.69,999, 16GB + 512+B స్టోరేజ్ మోడల్ ధర రూ.76,999గా నిర్ణయించారు. ఇక 24GB RAM + 1TB ధర రూ.89,999గా ఉంది. ఈ ఫోన్లు అమెజాన్ (Amazon) సహా ఇతర ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో జనవరి 10 నుంచి ఈ ఫోన్లు అందుబాటులోకి రానున్నాయి. ఇక ఐసీఐసీఐ బ్యాంక్ కార్డ్ ద్వారా రూ.5 వేలు ఆఫర్ పొందొచ్చు. అదేవిధంగా రూ.7వేల వరకూ అదనపు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉన్నాయి.

# ఆరోగ్యం



# వంటకు ఏ నూనె వినియోగిస్తున్నారు..? ఆ నూనెలు యమ డేంజర్..

వంటలో ఏ నూనె వాడతారు అనే దానిపై మీ పూర్తి ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మార్కెట్‌లో వివిధ రకాల వంటనూనెలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడం నుంచి బరువు పెరగడం వరకు ఎన్నో దుష్ప్రభావాలు చూపుతాయి. కాబట్టి వంటనూనెను ఎంపిక చేసుకోవడంలో చాలా జాగ్రత్త వహించాలి. ఆలివ్ ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న నూనెలను కూడా చాలా మంది వినయోగించరు. అలాగే బాదం నూనె మీ రోజువారీ వంటలలో వినియోగించవచ్చు.

వంటలో చవక నూనెను ఉపయోగించడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. కానీ బాదం నూనె తింటే అందుకు విరుద్ధంగా మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు. బాదం నూనెలో మోనోశాచురేటెడ్ కొవ్వు అధికంగా ఉంటుంది. ఈ నూనె చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఎక్కువ వేయించిన ఆహారాన్ని తింటే, కొలెస్ట్రాల్‌తో పాటు బరువు కూడా పెరుగుతుంది. అయితే బాదం నూనెతో చేసిన ఆహారపదార్థాలు తింటే బరువు పెరుగుతారనే భయం అక్కరలేదు. బాదం నూనెలో కొవ్వు



ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఆకలిని అరికట్టడంలో, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.

మధుమేహంతో బాధపడేవారు బాదం నూనెతో చేసిన ఆహారాన్ని తినొచ్చు. ఆల్మండ్ ఆయిల్‌లో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో చక్కెర శోషణను నెమ్మదిస్తాయి. అలాగే ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిల్లో ఆకస్మిక పెరుగుదలను నివారిస్తుంది. బాదం నూనెలో అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అలాగే వివిధ రకాల క్యాన్సర్ల నుండి మిమ్మల్ని కాపాడుతుంది. బాదం నూనెలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఏజింగ్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. బాదం నూనెతో చేసిన ఆహారాన్ని తినడం వల్ల చర్మ సమస్యలు దరిచేరవు. మొటిమలు, ముడతలు వంటి సమస్యలతో బాధపడేవారు బాదం నూనె వంటల్లో వినియోగించవచ్చు. జుట్టు సంరక్షణలో కూడా బాదం నూనె ప్రయోజనకరంగా ఉంటుంది.

## అరటి పండు తిన్న తర్వాత ఈ పండ్లు మర్చిపోయి కూడా తినకండి.. ఎందుకంటే?

బరువు పెరుగుతారనే భయంతో చాలామంది అరటిపండ్లకు దూరంగా ఉంటారు. కానీ రోజువారీ ఆహారంలో ఒక పండిన అరటిపండు తినడం వల్ల రక్తపోటు నుంచి కొలెస్ట్రాల్ వరకు అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.అరటిపండులో ఫైబర్, ప్రొటీన్, పొటాషియం, మెగ్నీషియం వంటి అవసరమైన ఎన్నో పోషకాలు అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల, అరటిపండ్లు మలబద్ధకం నుండి రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఆకలితో పండిన అరటిపండు తింటే కడుపు నిండుతుంది. అయితే అరటి పండుతోపాటు ఈ 5 రకాల ఆహారాలు మాత్రం అస్సలు తినకూడదు. వీటితో కలిపి అరటిపండ్లు తినడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. అరటిపండులో ప్రోటీన్, ఫైబర్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, బి విటమిన్లు వంటి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి పోషక విలువలున్న ఈ పండును పాలతో కలిపి తింటే జీర్ణం కావడం కష్టమవుతుంది.చాలా మంది ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడానికి ఇష్టపడతారు. అంటే మాంసం, గుడ్లు.. ఈ రకమైన ఆహారాలతో అరటిపండుతో తినడం వల్ల జీర్ణక్రియకు ఇబ్బంది కలుగుతుంది. ప్రోటీన్ స్థాయిలు పెరగడం వల్ల జీర్ణవ్యవస్థలో గ్యాస్ ఏర్పడుతుంది. చక్కెర అధిక మొత్తంలో ఉండే ప్రాసెస్ చేయబడిన ఆహారాల్లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అరటిపండ్లతో ఇటువంటి ఆహారాలు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పడిపోతాయి. ఇది శారీరక అలసట, అసౌకర్యం, ఆకలిని పెంచుతుంది. నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లు ఆరోగ్యానికి మంచివి. కానీ సిట్రస్ పండ్లలో యాసిడ్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వాటిని అరటిపండ్లతో తినకూడదు. అరటిపండు, నిమ్మకాయల కలయిక కడుపు సమస్యలను పెంచుతుంది.

# పారిజాతం ఆయుర్వేదవైద్యంలో అగ్రస్థానం.. పువ్వు, ఆకులు అనేక రకాల వ్యాధులకు దివ్య ఔషధం

పురాణాల్లో ప్రస్తావన ఉన్న వృక్షం పారిజాతం. ఈ వృక్షానికి ఉన్న వివిధ వైద్యప్రయోజనాల దృష్ట్యా ఆయుర్వేదం ఈ పూలమొక్కకు అగ్రస్థానాన్నే ఇచ్చింది. ఆయుర్వేద వైద్యం, జానపద ఔషధాలు పారిజాతాన్ని అత్యంత యాంటీమైక్రోబయాల్ గా గుర్తించాయి. రెండు వేర్వేరు అధ్యయనాలలో పారిజాతాన్ని అతి ఉత్తమంగా ఏ దిశలో ఎలా ఉపయోగించాలి అన్న విషయంపై పరిశోధకులు పరిశోధన జరిపాయి.

అనేక రకాల జ్వరాలకు పారిజాత పువ్వు, ఆకులు దివ్య ఔషధాలు. మలేరియా లక్షణాల చికిత్సలో పారిజాత ఆకులు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని అధ్యయనాలు కనుగొన్నాయి. పారిజాత ఆకులు మలేరియా జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తాయి. పారిజాతం స్త్రీలలో వచ్చే నెలసరి సమయంలో తిమ్మిరి నుండి ఉపశమనానికి సహాయపడుతుంది. దంత సమస్యలు, హైపర్ అసిడిటీ, వికారం మొదలైన జీర్ణ సమస్యలను నివారిస్తుంది.

పారిజాతం చెట్టు రాత్రిపూట మాత్రమే పువ్వులు పూసి, ఉదయం పూట తాను పూసిన పూలన్నింటినీ రాల్చివేస్తుంది. అందుకనే దీనిని “రాత్ కీ రాణి” గా పిలుస్తారు. ఈ రోజు పారిజాతం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

పారిజాత అనేది ఆయుర్వేదంలో ఒక అద్భుత మొక్క. ముఖ్యంగా అపారమైన ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి. దీనిలో యాంటీ ఆక్సిడెంట్స్ అధికం. ఔషధ మొక్క నొప్పిని తగ్గించడం నుండి జ్వరాన్ని తగ్గించడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది.

పారిజాత గొప్ప జ్వర నివారిణిగా ప్రసిద్ధి చెందింది. ఇది మలేరియా, డెంగ్యూ , చికున్‌గున్యా జ్వరంతో సహా వివిధ జ్వరాలను నయం చేస్తుంది.

ఆర్థరైటిస్, సయాటికా వంటి సమస్యలకు పారిజాత ఆకులు, పువ్వులు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్, మోకాళ్ల నొప్పుల చికిత్సలో పారిజాత నూనెను ఉపయోగిస్తారు.

నిరంతరం దగ్గు, గొంతు చికాకుతో బాధపడేవారికి పారిజాత ఆకులు, పువ్వులతో తయారు చేసిన టీ దగ్గు, జలుబు, బ్రోన్కైటిస్ నుండి ఉపశమనం పొందేందుకు ఉపయోగిస్తారు.

యాంటీ అలర్జీ, యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటే పారిజాత నూనెను ఉపయోగించవచ్చు. అంతేకాదు చర్మం మీద వివిధ ఫంగల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు.



పారిజాతం డెంగ్యూ, చికున్‌గున్యా జ్వరాలలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇది జ్వరాన్ని కలిగించే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది.

పారిజాత పువ్వులు, ఆకులు ఇథనాల్ ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచడానికి ఇమ్యునోస్టిమ్యులేటరీగా పనిచేస్తాయి.

పారిజాత పువ్వులు హెయిర్ టానిక్‌గా పనిచేస్తాయి. జుట్టును బలోపేతం చేయడానికి, జుట్టు రాలడాన్ని నివారించడానికి ఉపయోగిస్తారు. పారిజాతం జుట్టు నెరసిపోవడాన్ని, ఇతర స్కాల్ప్ సంబంధిత సమస్యలను నివారిస్తుంది.

## ఇది జుట్టును ఒక్క నెలలోనే అంగుళం పెంచుతుంది.. మీరూ ట్రై చేయండి



వేడి వేడి అన్నంలో నెయ్యి కలిపి తింటే ఆ మజానే వేరు. అలాగే హల్వా, పరోటాలో నెయ్యి జోడించడం వల్ల రుచి మరింత పెరుగుతుంది. నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఆహారంలో భాగంగా నెయ్యిని తీసుకోవడం వల్ల ఆరోగ్యంతోపాటు అందం కూడా సొంతం చేసుకోవచ్చు. పొడి పెదవులు, పగిలిన మడమలకు చికిత్స అందించడంలో నెయ్యి ప్రభావవంతంగా పనిచేస్తుంది. నెయ్యి చర్మాన్ని తేమగా ఉంచుతుంది.

సాధారణంగా చాలా మంది భోజనం చేశాక తీపి పదార్థం తినడానికి ఇష్ట పడతారు. కానీ ఇలా తినడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి ఆలోచించడం లేదు. భోజనం తర్వాత తీపి పదార్థాలు తినడం వల్ల శరీరంపై ఎఫెక్ట్ పడుతుంది. బరువు పెరగడం, డయాబెటీస్, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఇలా కాకుండా భోజనం తర్వాత కాస్త నెయ్యి తీసుకోవడం వల్ల అద్భుతమైన బెనిఫిట్స్ ఉన్నాయి. అంతే కాదు ఆరోగ్యంగా ఉండొచ్చు. చర్మ సమస్యలు తగ్గుతాయి. మరి ఇంకెందుకు లేట్.. భోజనం తర్వాత నెయ్యి తీసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకుందాం.

చలికాలంలో చర్మాన్ని సంరక్షించుకోవాలంటే నెయ్యి తప్పనిసరిగా తీసుకోవాలి. జుట్టు సంరక్షణకు కూడా నెయ్యి దోహదపడుతుంది. ముఖ్యంగా పొడి వాతావరణంలో నెయ్యి జుట్టు సంరక్షణకు ఉపయోగపడుతుంది.

చలికాలంలో జుట్టు తేమను కోల్పోయి పొడిగా మారుతుంది. అలాగే కాలుష్యం వల్ల జుట్టు రాలిపోతుంది. నెయ్యిలో అధిక మొత్తంలో ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి స్కాల్ప్, హెయిర్ ఫోలికల్స్ కు పోషణనిస్తాయి. అలాగే జుట్టుకు తేమను అందిస్తాయి.

జుట్టుకి నేరుగా నెయ్యి రాసుకోవచ్చు. ఇది స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే జుట్టు ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నెయ్యి వాడటం వల్ల జుట్టు మెరుపు పెరిగి జుట్టు మృదువుగా మారుతుంది. జుట్టు చిట్లిపోవడాన్ని కూడా నివారిస్తుంది.

శీతాకాలంలో జుట్టుకు డీప్ కండిషనింగ్ అవసరం. డీప్ కండిషనింగ్ ద్వారా జుట్టుకు అదనపు తేమ అందుతుంది. అందుకు నెయ్యి వేడి చేసి జుట్టుకు రాసుకోవాలి. ఇది సహజ పద్ధతిలో జుట్టును కండిషన్ చేస్తుంది. అలాగే తలలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. నెయ్యి తలకు పట్టించడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఈ సహజ పదార్థం మీ జుట్టును మందంగా, పొడవుగా పెరగడంలో సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే ముఖ్యమైన పోషకాలు ఒక నెలలోనే జుట్టు అంగుళం పెరిగేలా చేస్తాయి.

## శీతాకాలంలో మద్యం సేవిస్తే.. దగ్గు, జలుబు నయం అవుతాయా? దీనిలో నిజమెంత..

చలికాలం దాదాపు మొదలైనట్లే. ఈ కాలంలో దగ్గు, జలుబు సర్వసాధారణం. చాలా మంది దగ్గు, జలుబు నుంచి ఉపశమనం కోసం వైద్యుల వద్ద చికిత్స తీసుకుంటూ ఉంటారు. మరికొందరు చలికాలంలో రాత్రిపూట బ్రాందీ లేదా రమ్ తాగితే.. దగ్గు, జలుబు నయం అవుతుందని వీటిని సేవిస్తూ ఉంటారు. నిజానికి శీతాకాలంలో ఆల్కహాల్ సేవించడం వల్ల ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయి అనడానికి ఎలాంటి శాస్త్రీయ ప్రాతిపదిక లేదు. దీనిలో అసలు నిజమెంత ఉందో.. నిపుణులు ఏం చెబుతున్నారో.. ఇక్కడ తెలుసుకుందాం.

అసలు మద్యాన్ని ఎలా తయారు చేస్తారో తెలుసా..

మద్యం ప్రియులు ఇష్టంగా సేవించే రమ్‌ను%ూౌ% వాస్తవానికి చెరకుతో తయారు చేస్తారు. అయితే బ్రాందీని తయారు చేయడానికి మాత్రం వివిధ రకాల పండ్ల రసాలు, డిస్టిల్డ్ వైన్‌ను ఉపయోగిస్తారు. చలికాలంలో ప్రతిరోజూ సాయంత్రం పూట దీన్ని తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుందని భావిస్తారు. అందుకే విదేశాల్లో సైతం సాయంత్రం వేళల్లో మద్యం సేవిస్తూ ఉంటారు.కొంతమంది మద్యం వ్యాధులను నయం చేస్తుందని నమ్ముతారు. ముఖ్యంగా బ్రాందీ, రమ్ వంటి మద్యం రకాలు.. జలుబు, దగ్గుతో పాటు కీళ్ల నొప్పులు లేదా ఆర్థరైటిస్‌ను కూడా నయం చేస్తాయని విశ్వసిస్తారు. దీంతో పాటు గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుందని చెబుతుంటారు. కొంతమంది ఇది శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుందని అంటారు. మద్యంలోని తాపజనక లక్షణాలు వీటిని నయం చేయడంతో దోహదపడుతుందని అంటుంటారు.

దీని గురించి సైన్స్ ఏం చెబుతోందంటే..

సైన్స్ ప్రకారం ఆల్కహాల్ శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. అంటే ఆల్కహాల్ సేవించిన తర్వాత అది శరీర వేడిని మరింత వేచ్చగా మారుస్తుంది. కానీ ఇది వ్యాధులను నయం చేస్తుందనే వాదనలు మాత్రం పూర్తిగా నిరాధారమైనవి. ఎందుకంటే ఆల్కహాల్ శరీరానికి అన్ని విధాలుగా హానికరం అని వైద్యులు సైతం చెబుతుంటారు. అది రమ్, బ్రాందీ ఏ బ్రాండ్ అయినా.. శరీరం యొక్క రోగనిరోధక శక్తిని క్రమంగా బలహీనపరుస్తాయి. ఫలితంగా ఉన్న రోగాలు నయం చేయకపోగా కొత్త రోగాలు పుట్టుకొస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# న్యూమోనియా కేసులపై చైనా కీలక ప్రకటన.. ఏం చెప్పిందంటే..

చైనాలో ఆసుపత్రుల్లో చిన్నారులతో పేరెంట్స్ బారులు తీరుతున్నారు. ఈ దృశ్యాలు చూస్తుంటే మళ్లీ కరోనా రోజులు గుర్తొస్తున్నాయి. శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు, జ్వరం, ఉపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంతు చిక్కని వ్యాధి వ్యాప్తి చెందకుండా పాఠశాలలను యాజమాన్యాలు తాత్కాలికంగా మూసివేశాయి. ఇక ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ సమస్యపై దృష్టిసారించింది...

కరోనా మహమ్మారి మిగిల్చిన విషాదం ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ మాయదారి రోగం సృష్టించిన భీకర పరిస్థితులు ఇప్పటికీ కళ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ప్రపంచాన్ని వణికించిన కరోనా పుట్టిల్లు అయిన చైనాలో మరో ప్రమాదకర వ్యాధి కలవరపెడుతోంది. ప్రస్తుతం చైనాలో చిన్నారుల్లో అంతుచిక్కని న్యూమోనియా కలవరపెడుతోంది.

చైనాలో ఆసుపత్రుల్లో చిన్నారులతో పేరెంట్స్ బారులు తీరుతున్నారు. ఈ దృశ్యాలు చూస్తుంటే మళ్లీ కరోనా రోజులు గుర్తొస్తున్నాయి. శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు, జ్వరం, ఉపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంతు చిక్కని వ్యాధి వ్యాప్తి చెందకుండా పాఠశాలలను యాజమాన్యాలు తాత్కాలికంగా మూసివేశాయి. ఇక ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ సమస్యపై దృష్టిసారించింది. ఉత్తర చైనాలో ఎక్కువగా ఈ కేసులు నమోదవుతున్నాయి.

ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) అలర్ట్ అయ్యింది. అంతు చిక్కని ఈ వ్యాధికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయాలని చైనాను కోరింది. జబ్బు లక్షణాలు, అనారోగ్యానికి గురవుతున్న చిన్నారులుండే ప్రాంతాల



వివరాలు ఇవ్వాలని అధికారులను అడిగింది. అలాగే, ఈ జబ్బు వ్యాప్తి చెందకుండా చైనా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఇదిలా ఉంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ అడిగిన ప్రశ్నకు చైనా అధికారులు స్పందించారు.

చైనాలో నమోదవుతోన్న న్యూమోనియా కేసుల్లో ఎలాంటి అసాధారణమైన లేదా కొత్త వ్యాధికారకాలను గుర్తించలేదని అధికారులు వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అడిగిన ప్రశ్నకు బదులుగా ఈ సమాధానం ఇచ్చారు. అక్టోబర్ నెల నుంచి చైనాలో చిన్నారుల్లో పెరుగులోన్న శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ చైనీస్ నిఘా వ్యవస్థల నుంచి సేకరించిన డేటాను పర్యవేక్షిస్తోంది. అయితే మరింత సమాచారం కోసం చైనాను అధికారికంగా అభ్యర్థన చేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ బుధవారం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తాజాగా చైనా ఈ విషయాన్ని వెల్లడించింది. చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అండ్ బీజింగ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించినట్లు %ఔనూ% తెలిపింది.

అసాధారణమైన వ్యాధికారక లేదా అసాధారణమైన క్లినికల్ ప్రెజెంటేషన్‌లను గుర్తించలేదని చైనీస్ అధికారులు తెలిపారు. అయితే సాధారణ కారకాల వల్ల శ్వాసకోశ వ్యాధుల్లో పెరుగుదల ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. చైనాలో జరుగుతోన్న పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు, చైనాలోని అధికారులతో ఈ విషయమై ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు WHO అధికారులు తెలిపారు.

ఇదిలా ప్రస్తుతానిని చైనాకు వెళ్లే ప్రయాణికుల కోసం ఎలాంటి నిర్దిష్ట నిబంధనలు విధించలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అయితే శ్వాసకోస సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతోన్న వారికి దూరంగా ఉండాలని, మాస్క్‌ను కచ్చితంగా వాడాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే చైనాలో కోవిడ్ 19 వైరస్ వెలుగులోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తోన్న తరుణంలో ఇప్పుడీ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

## మధు మేహం ఉన్న వారు తేనె తీసుకోవచ్చా.. తింటే ఏం జరుగుతుంది?

ప్రస్తుత కాలంలో మధు మేహం వ్యాధి చాప కింద నీరులా వ్యాప్తి చెందుతోంది. వయసుతో సంబంధం లేకుండా అందరికీ షుగర్ వచ్చేస్తుంది. డయాబెటీస్ రావడానికి ప్రత్యేకంగా ఒక్క కారణం అంటూ ఉండదు. ముఖ్యంగా మారిన జీవన విధానం కారణంగా ఈ షుగర్ వ్యాధి వచ్చేస్తుంది. అయితే లైఫ్ స్టైల్ కొన్ని మార్పులు చేర్పులతో మధు మేహాన్ని కంట్రోల్ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు.

షుగర్ ఉన్న వారు తీపిగా ఉన్న పదార్థాల జోలిక అస్సలు రావద్దని వైద్యులు చెబుతారు. అయితే కొందరు తేనె తీసుకోవచ్చని అంటున్నారు. మరి తేనె తీసుకోవడం వల్ల ఎలాంటి లాభ నష్టాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. తేనె అనేది నేచురల్ స్వీట్నర్. తేనె.. పంచదార కంటే తియ్యగా ఉంటుంది. అలాగే ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ ఉంటాయి.

అదే విధంగా యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, ఐరన్, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. పంచదార కంటే తేనె తినడం వల్ల ఆరోగ్య పరంగా బలంగా ఉంటారు. రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. బరువును తగ్గించుకోవడంలో కూడా తేనెను వినియోగించు కోవచ్చు అంటారు.

కానీ తేనెలో మాత్రం కేలరీలు ఎక్కువగా ఉంటాయి. తేనెను బరువు తగ్గించుకునే ప్రక్రియలో అంతగా ఉపయోగించకపోవడే మంచిది. బరువు తగ్గాలి అనుకునే వారు కార్బొహైడ్రేట్లు, కేలరీలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. కానీ ఆరోగ్య పరంగా చూస్తే మాత్రం చక్కెర కంటే తేనె మంచిది.

పంచదారను ఎక్కువగా తీసుకోవడం వలన.. డయాబెటీస్ రావడంతో పాటు బరువు కూడా విపరీతంగా పెరిగి పోతారు. కానీ కేలరీలు తక్కువగా ఉంటాయి. దీని బట్టి చూస్తే మధు మేహం ఉన్న వారికి పంచదారకు బదులు తేనె వాడటం బెటర్. అయితే మంచిదని మరీ ఎక్కువగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీలైనంత వరకూ మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ డిష్ : ఈ అల్పాహారంతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

న్యూఢిల్లీ : సౌత్‌లో బ్రేక్‌ఫాస్ట్ అనగానే అందరికీ ముందుగా గుర్తుకొచ్చేది దోశ. ఈ దక్షిణాది డిష్‌ను ప్రాంతాలకు అతీతంగా అందరూ ఇష్టంగా ఆరగిస్తారు. చట్నీ, సాంబార్‌తో దోశ తినేందుకు పిల్లలతో పాటు పెద్దలూ ఇష్టపడుతుంటారు. అయితే ఈ దోశను ఆరోగ్యంగా మలిచేందుకు రోజును ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆరంభించేందుకు విభిన్నంగా ప్రయత్నించాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. రుచితో పాటు ఆరోగ్యానికి మేలు చేసే బీట్రూట్ రాగి దోశను ట్రై చేయడం మేలని చెబుతున్నారు. కలర్‌ఫుల్‌గా, క్రిస్పీగా దాంతో పాటు సూపర్ హెల్తీ దోశను తరచూ తీసుకుంటే శరీరానికి కావలసిన ఫైబర్, విటమిన్లు, మినరల్స్



లభిస్తాయని న్యూట్రిషనిస్టులు పేర్కొంటున్నారు. బీట్రూట్ రాగి దోశ పర్ఫెక్ట్ బ్రేక్‌ఫాస్ట్ డిష్‌గా చెబుతున్నారు. బీట్రూట్, రాగి రెండింటిలో ఆరోగ్యకర పోషకాలు మెండుగా ఉన్నాయి. రాగిలో క్యాల్షియం, ప్రొటీన్, డైటర్ ఫైబర్‌లతో పాటు కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి.

బరువు పెరుగుతారని, అధిక క్యాలరీలు ఉంటాయనే అపోహలు లేకుండా బీట్రూట్ రాగి దోశను ఆస్వాదించవచ్చు. ఇక రాగి తరహాలోనే బీట్రూట్‌లోనూ ఫైబర్, పొటాషియం, విటమిన్ సీ, ఐరన్, ఫోలేట్ వంటి ఎన్నో పోషకాలు ఉంటాయి. బీపీ నియంత్రణ, వాపు తగ్గుదల, అనీమియా నివారణ, చర్మ సంరక్షణ వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను బీట్రూట్ రాగి దోశ ద్వారా పొందే అవకాశం ఉంది.

cinema NEWS

# మీనాక్షిని మార్చేసిన ఒక్క ట్రోలింగ్



ఏదో అనుకుంటాం కానీ సోషల్ మీడియా ట్రోలింగ్ తారల మీద చూపించే ప్రభావం కొన్నిసార్లు మాములుగా ఉండదు. పర్సనల్ గా తీసుకుని బాధ పడే దాకా వెళ్తుంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి అనుభవాన్నే ఉదాహరణగా తీసుకోవచ్చు. వెంకటేష్ మాజీ ప్రియురాలిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14 విడుదల కాబోతున్న నేపథ్యంలో ప్రమోషన్లలో భాగంగా పలు ఆసక్తికరమైన కబుర్లు పంచుకుంటోంది. అందులో తన ఆలోచన విధానాన్ని మార్చేసిన ట్రోలింగ్ ఘటన గురించి చెప్పుకొచ్చింది. గత ఏడాది ఆమె విజయ్ గోట్ లో నటించిన సంగతి తెలిసిందే. కానీ అది పేరుకు బదులు రివర్స్ లో ట్రోలింగ్ తెచ్చింది. గోట్ లో విజయ్ కొడుకు పాత్రని ఏఐ వాడి సృష్టించడం అప్పట్లో హాట్ టాపిక్ అయ్యింది. తనకు జోడిగానే మీనాక్షి చౌదరి నటించింది. పెద్దగా ప్రాధాన్యం లేకుండా ఈజీగా విజయ్ చేతిలోనే చచ్చిపోయే పేలవమైన క్యారెక్టర్ ఇచ్చాడు దర్శకుడు వెంకట్ ప్రభు. ఇది చూసిన కొందరు నెటిజెన్లు తనను అకారణంగా టార్గెట్ చేసి బాధపెట్టారట. ఇది ఏ దశకు చేరుకుందంటే మీనాక్షి చౌదరి ఏకంగా డిప్రెషన్ కు లోనయ్యేంత. ఇలా కుమిలిపోతున్న టైంలో లక్కీ భాస్కర్ బ్లాక్ బస్టర్ ఒక్కసారిగా జాతకం మార్చేసింది. అందులో దుల్కర్ సల్మాన్ భార్యగా పెర్ఫార్మన్స్ కు స్కోప్ దక్కి సూపర్ హిట్ కొట్టేసింది. అప్పుడు కానీ మీనాక్షి చౌదరికి రిలీఫ్ దక్కలేదు. ఆ తర్వాత మట్కా, మెకానిక్ రాకీలు ఆశించిన ఫలితం ఇవ్వనప్పటికీ ప్రస్తుతం తన ఆశలన్నీ సంక్రాంతికి వస్తున్నాం మీద ఉన్నాయి. ఎప్పటి నుంచో కలగంటున్న పోలీస్ ఆఫీసర్ పాత్ర దక్కడం పట్ల తన ఆనందం మాములుగా లేదు. ప్రమోషన్లలో ఇదే చెప్పుకుంటూ మురిసిపోతోంది. ఐశ్వర్య రాజేష్ వెంకటేష్ భార్యగా నటించినప్పటికీ మీనాక్షికి మంచి స్కోప్ దక్కింది. ట్రైలర్ లో కనిపించింది కూడా. నవీన్ పోలిశెట్టితో జట్టు కట్టిన అనగనగా ఒక రాజు మీద చాలా ఆశలు పెట్టుకుంది. సితార బ్యానర్ కావడంతో కంటెంట్, బడ్జెట్ రెండింటిలోనూ కాంప్రోమైజ్ ఉండదు.

## ఊహించని ట్విస్టు - వార్ 2 యా కూలీ ?

పెద్ద సినిమాల రిలీజ్ డేట్ల విషయంలో ఏర్పడే సందిగ్ధత, ఆలస్యం మిగిలిన వాటి మీద ప్రభావం చూపించడం చాలాసార్లు చూసిందే.



కొన్నిసార్లు వాయిదాలు పడటం, ఓపెనింగ్స్ ని పరస్పరం దెబ్బ తీసుకోవడం అన్ని భాషల్లో చూసిన అనుభవమే. సరైన ప్లానింగ్, నిర్మాతల మధ్య అండర్ స్టాండింగ్ లేకపోతే వచ్చే సమస్య ఇది. జూనియర్ ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ కలయికలో రూపొందుతున్న బాలీవుడ్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ వార్ 2ని ఆగస్ట్ 14 విడుదలకు అఫీషియల్ గా లాక్ చేసుకున్న సంగతి తెలిసిందే. దానికి తగ్గట్టుగానే దర్శకుడు అయాన్ ముఖర్జీ షూటింగ్ పూర్తి చేస్తూ పోస్ట్ ప్రొడక్షన్ కోసం తగిన సమయం పెట్టుకున్నాడు. తీరా చూస్తే సూపర్ స్టార్ రజనీకాంత్ కూలి కూడా అదే డేట్ మీద కన్నేసిందని చెన్నై అప్డేట్. ముందు వేసవిలో రావాలనుకున్నారు కానీ అప్పటికంతా పనులు పూర్తయ్యేలా లేకపోవడంతో బ్లాక్ బస్టర్ జైలర్ కు అచ్చివచ్చిన ఆగస్ట్ సెంటిమెంట్ ని ఫాలో కావాలని నిర్ణయించుకున్నారట. కూలిని తక్కువంచనా వేయడానికి లేదు. ఎందుకంటే దర్శకుడు లోకేష్ కనగరాజ్ బ్రాండ్ తో పాటు నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్, శృతి హాసన్ లాంటి పేర్లు ఎక్కడ లేని క్రేజ్ పెంచుతున్నాయి. కేవలం ఫస్ట్ లుక్ పోస్టర్లతోనే బజ్ విపరీతంగా పెంచుకున్న రేంజ్ దీనిది. సో కూలి చూపించే ప్రభావం అంత ఈజీగా తీసుకోలేం. ఒకవేళ ఇది నిజమైతే వార్ 2కి సౌత్ లో ముఖ్యంగా తమిళనాడు, కేరళ, కర్ణాటకలో ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటుంది. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ దాదాపుగా నిర్ణయం తీసుకున్నారని కోలీవుడ్ వర్గాల కథనం. ఇంకో ఎనిమిది నెలల సమయం ఉన్నప్పటికీ ఇలాంటివి ఇప్పటి నుంచే టెన్షన్ కలిగిస్తాయి. వార్ 2 మీద యష్ రాజ్ ఫిలిమ్స్ వందల కోట్లు కుమ్మరించింది. సోలో రిలీజ్ కోసమే ముందస్తుగా తేదీని లాక్ చేసుకుంది. అందుకే హిందీలో వేరెవరు క్లాష్ కు వెళ్లట్లేదు. కానీ అనూహ్యంగా ఇప్పుడు కూలి కనక ఆగస్ట్ 14 కావాలంటే మాత్రం పోటీ మహా రసవత్తరంగా మారుతుంది. చూడాలి మరి ఏం చేస్తారో.

# ట్రెండుని పట్టేసుకున్న బెల్లంకొండ 'హైందవ'



అల్లుడు అదుర్స్ తర్వాత తెలుగులో దర్శనం లేకుండా మాయమైపోయిన బెల్లంకొండ సాయిశ్రీనివాస్ ఛత్రపతి హిందీ రీమేక్ కోసం విలువైన సమయాన్ని బోలెడు ఖర్చు పెట్టాడు. అయినా ఫలితం దక్కలేదు కానీ తర్వాత టాలీవుడ్ కెరీర్ వైపు సీరియస్ గా దృష్టి పెట్టాడు. ఒకేసారి నాలుగు సినిమాలకు కమిటై యమా బిజీగా ఉన్నాడు. వాటిలో మొదటిది భైరవం ఫిబ్రవరిలో విడుదల కానుంది. తమిళ సూపర్ హిట్ గరుడన్ రీమేక్ గా రూపొందిన ఈ విలేజ్ డ్రామాలో నారా రోహిత్, మంచు మనోజ్ తో కలిసి స్క్రీన్ పంచుకున్నాడు. ఇవాళ మరో కొత్త మూవీహైందవ టీజర్ ని లాంఛ్ చేశారు. కాన్సెప్ట్ ఏంటో చూపించారు. అనగనగా వందల సంవత్సరాల నాటి ఒక పురాతన గుడి. దాని మీద దుండగుల కన్ను పడుతుంది. ఏకంగా దాన్ని తగలబెట్టే సాహసం చేస్తారు. ఎక్కడ ఉంటాడో ఎక్కడి నుంచి వచ్చాడో అర్థం కానంత వేగంగా దూసుకొస్తాడో యువకుడు. తోడుగా సింహం, వరాహం వెంట వచ్చి అడవులో కాచుకున్న దుర్మార్గుల భరతం పట్టేందుకు కాపు కాస్తాయి. శ్రీవిష్ణు నామాల సాక్షాత్కారం జరిగిన ఈ అద్భుత సంఘటన వెనుక ఉన్న రహస్యం ఏంటో తెలుసుకోవాలంటే హైందవ చూడాలి. ప్యాన్ ఇండియా భాషల్లో తీస్తున్న ఈ ఫాంటసీ థ్రిల్లర్ విడుదల తేదీ ఇంకా నిర్ణయించలేదు కానీ కాన్సెప్ట్ అయితే ఆసక్తికరంగా ఉంది. ఇప్పుడున్న ట్రెండ్ కు తగ్గట్టే సాయిశ్రీనివాస్ చేసుకుంటున్న సెలక్షన్ కోరుకున్న ఫలితాలు ఇచ్చేలా ఉంది. భైరవం కూడా గుడి బ్యాక్ డ్రాప్ లోనే జరగడం గమనార్హం. ఊరు పేరు భైరవకోన, విరూపాక్ష, మా ఊరి పొలిమేర 2, క లాంటి సూపర్ హిట్లన్నీ ఈ ఫార్ములాని అనుసరించి సక్సెస్ అయినవే. హైందవ కూడా అదే దారిలో వెళ్తున్నట్టు కనిపిస్తోంది. బెల్లం హీరో మరో సినిమా టైసన్ నాయుడు ఇదే సంవత్సరం థియేటర్లకు వచ్చేందుకు రెడీ అవుతోంది. కౌశిక్ దర్శకత్వంలో ఇంకో ఫాంటసీ మూవీ నిర్మాణంలో ఉంది. హైందవ దర్శకుడు లుదీర్ బైరెడ్డి. విజువల్ ఎఫెక్ట్స్ కి ఎక్కువ ప్రాధాన్యం ఉండటంతో వచ్చే ఏడాది రావొచ్చు.



# లెజెండరీ సలహా వినవయ్యా అనిరుధ్

దక్షిణాది సినీ పరిశ్రమలో అత్యధిక డిమాండ్ ఉన్న సంగీత దర్శకుల్లో ముందుగా వినిపించే పేరు అనిరుధ్ రవిచందర్. స్టార్ హీరోల సినిమాల్లో కొంచెం అటుఇటుగా ఉన్న ఎపిసోడ్స్ ని సైతం తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఎలివేట్ చేయడం ఎన్నోసార్లు చూశాం. జైలర్, దేవర, విక్రమ్, లియో లాంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే. డేట్స్ లేవని తెలిసినా, ఆలస్యమవుతుందని చెప్పినా సరే దర్శక నిర్మాతలు ఎదురు చూసేందుకు వెనుకాడటం లేదు. ప్రస్తుతం తను తెలుగులో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న రెండు సినిమాలు విజయ్ దేవరకొండ 12, మేజిక్ కి పని చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదంతా బాగానే ఉంది అనిరుధ్ మ్యూజిక్ మీద ఒక కామెంట్ ఉంది. ఇప్పుడేదో ఊపేసినా, థియేటర్లలో డాల్బీ సౌండుతో అదరగొట్టినా తన పాటల్లో అధిక శాతం వాటికి లాంగ్ లైఫ్ లేదనేది ప్రధానంగా విన్పించే విమర్శ. ఏఆర్ రెహ్మాన్ ఈ విషయంలోనే ఒక సలహా ఇచ్చాడు. నిన్న చెన్నైలో జయం రవి - నిత్య మీనన్ నటించిన కాదలిక్క నేరమిల్లై ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా గెస్టుగా వచ్చిన అనిరుధ్ ని ఉద్దేశించి మాట్లాడుతూ క్లాసికల్ టచ్, రాగాలను ఆధారంగా చేసే ప్రయోగాలు ఎక్కువ కాలం నిలుస్తాయని అలాంటివి కంపోజ్ చేయమని సలహా ఇచ్చాడు. ముందు అనిరుధ్ పనితనాన్ని పొగిడాకే తన ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. ఎలా చూసినా రెహమాన్ చెప్పిన సలహా ముమ్మాటికీ ఆచరణీయం. ఎందుకంటే ఒకప్పటిలా ఇప్పటి ఆడియోలు లాంగ్ లైఫ్ దక్కించుకోవడం లేదు. ఎప్పుడో ముప్పై సంవత్సరాల క్రితం వచ్చిన ప్రేమికుడు, గీతాంజలి, రోజా, బొంబాయి లాంటి పాటలను ఇప్పుడు కూడా పదే పదే వింటున్నాం కానీ ఒక ఇరవై ఏళ్ళ తర్వాత అనిరుధ్ సాంగ్స్ కి ఇంత రీచ్ ఉంటుందా అంటే సమాధానం చెప్పడం కష్టం. సో లెజెండరీ సలహాని పాటిస్తే గొప్ప ఫలితం అందుకోవచ్చు. కాదలిక్క నేరమిల్లైకు రెహమానే సంగీతం సమకూర్చారు. విడాముయార్చి తప్పుకోవడంతో దీన్ని పొంగల్ బరిలో దింపుతున్నారు నిర్మాతలు.

## జరగండి జరగండి పాటలో AI మాయాజాలం



కొత్త టెక్నాలజీగా మొదలై విప్లవంగా మారుతున్న ఏఐ సాంకేతికత భవిష్యత్తులో ఎన్ని పుంతలు తొక్కుతుందో కానీ ప్రాథమిక దశలో ఇది చేస్తున్న అద్భుతాలు చూసి ఒక పక్క ఆనందం, మరోపక్క ఆందోళన వ్యక్తమవుతున్నాయి. నిన్నటికి నిన్న స్క్విడ్ గేమ్ లో మన హీరోలు నటిస్తే ఎలా ఉంటుందనే ఊహతో ఒక ఔత్సాహికుడు చేసిన ఏఐ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరలయ్యింది. నిజ జీవితంలో చూసే అవకాశమే లేని కాంబోలు దాంట్లో రియల్ గా అనిపించాయి. ఇది వీటికే పరిమితం కావడం లేదు. సంగీతంలోనూ అడుగు పెట్టింది. ఇటీవలే తమన్ AI గురించి ఒక ఆసక్తికరమైన సంఘటన వివరించాడు. గేమ్ ఛేంజర్ లో తొలుత అనధికారంగా లీకై విమర్శకులకు గురైన మొదటి పాట జరగండి జరగండి. ఆడియో క్వాలిటీ సరిగా లేకవడం వల్ల దాని మీద నెగటివ్ కామెంట్స్ చాలా వచ్చాయి. అయితే మొదటగా దీన్ని హైదరాబాద్ కు చెందిన హనుమాన్ అనే గాయకుడితో పాడించారు. బాద్షాలో బంతిపూల జానకి సాంగ్ ని రిఫరెన్స్ గా తీసుకుని జరగండి జరగండి పాటకు దలేర్ మెహేంది పాడినట్టుగా ఏఐ టెక్నాలజీ వాడి రీ క్రియేట్ చేశారు. దీంతో ఆయనే నిజంగా పాడారనే అనుభూతి కలిగింది. అఫ్కోర్స్ ఇవన్నీ అనుమతులు గట్రా తీసుకునే చేస్తారు కాబట్టి నో ప్రాబ్లమ్. ఇంతకు ముందు ఏఆర్ రెహమాన్ ఈ ప్రయోగం చేశారు. ఏది ఎలా ఉన్నా గేమ్ ఛేంజర్ మెయిన్ హైలైట్స్ లో జరగండి పాట ప్రధానంగా ఉంటుందని ఎస్జె సూర్యతో సహా టీమ్ లో పలువురు వ్యక్తం చేస్తున్న అభిప్రాయం. తమన్ కూడా దీని గురించి మాములు ఎలివేషన్ ఇవ్వడం లేదు. ఖరీదయిన సెట్లలో ప్రభుదేవా కొరియోగ్రఫీకి రామ్ చరణ్, కియారా అద్వానీలు కలిసి చేసిన డాన్స్ థియేటర్లను ఊపేస్తాయని నమ్మకంగా చెబుతున్నారు. ఇంకో రెండు రోజుల్లో ఇందులో ఏ మేరకు నిజముందో తెలిసిపోతుంది. సంక్రాంతికి మొదటగా వస్తున్న సినిమాగా గేమ్ ఛేంజర్ మీద ఇటు ప్రేక్షకులు, అటు ఇండస్ట్రీ వర్గాలు ఫలితం పట్ల చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# విశాల్ ఆరోగ్యం వెనుక అసలు నిజం



ఇటీవలే చెన్నైలో జరిగిన మదగజరాజ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో విశాల్ లుక్స్ చూసి అభిమానులు కాని వాళ్ళు సైతం షాక్ తిన్నారు. త్వరగా కోలుకోవాలని ట్వీట్లు పెట్టారు. మైకు పట్టుకున్నప్పుడు వణుకుతున్న తన చేతులు చూసి ఏదో పెద్ద సమస్యే అంటూ కోలీవుడ్ మీడియాలో రకరకాల కథనాలు వచ్చాయి. మోహంలో కళ తగ్గిపోయి నవ్వులో జీవం లేనట్టుగా అనిపించిన విశాల్ పడిన తీవ్ర ఇబ్బంది కెమెరా సాక్షిగా బయట పడింది. సినిమాకు పని చూసినవాళ్లందరూ ఉత్సాహంగా మాట్లాడితే విశాల్ ఒక్కటే తడబడుతూ ప్రసంగించాడు. బయట ప్రచారం కాస్త ఎక్కువైపోవడంతో అసలు నిజాలు బయటికి వచ్చాయి. విశాల్ ఢిల్లీలో ఉన్నప్పుడు జ్వరం వచ్చింది. అక్కడే చికిత్స తీసుకుంటూ ఉండగా 12 సంవత్సరాల తర్వాత మదగజరాజ రిలీజవుతున్న సంగతి తెలిసి హుటాహుటిన చెన్నై వచ్చాడు. అప్పటికింకా కోలుకోలేదు. తీరా ఈవెంట్ లో పాల్గొన్నాక అది మరింత ఎక్కువయ్యింది. ఇది గమనించిన ఖుష్బూ, సుందర్ సి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లక అక్కడ క్రమంగా కోలుకుంటున్నాడు. వాస్తవాలు తెలుసుకోకుండా ఈలోగా ఎవరికి తోచిన రీతిలో వాళ్ళు స్టోరీలు వండేయడంతో ఫ్యాన్స్ ఆందోళన చెందారు. కొంత ఎక్కువ రెస్ట్ అవసరం ఉండటంతో విశాల్ మరికొన్నాళ్లు బయట కనిపించకపోవచ్చు. డాక్టర్ల సలహా కూడా ఇదే. ఇదంతా ఖుష్బూ స్వయంగా పంచుకున్నారు. జనవరి 12 విడుదలవుతున్న మదగజరాజకు అనూహ్యంగా మద్దతు దొరుకుతోంది. అంత పాత సినిమాని జనం పట్టించుకుంటరానే అనుమానాలకు భిన్నంగా విశాల్, సంతానం కామెడీని ఎంజాయ్ చేసేందుకు ఎదురు చూస్తున్నామని సోషల్ మీడియాలో చెప్పడం గమనార్హం. బిచ్చగాడు హీరో విజయ్ ఆంటోనీ సంగీతం సమకూర్చిన ఈ మాస్ ఎంటర్ టైనర్ కి సుందర్ సి దర్శకుడు. హీరోయిన్లు వరలక్ష్మి శరత్ కుమార్, అంజలిలు మాత్రం ఈ సినిమా ప్రమోషన్ కు దూరంగా ఉన్నారు. గేమ్ ఛేంజర్ తో పాటు మరో ఆరేడు సినిమాలతో మదగజరాజకు పెద్ద పోటీనే ఉంది.

Printed & Published Owned by, B.Srinivas,H No:6-3-439,Kishan Nagar,Karimnagar, Telangana,505001.Printed at Sri Balaji Printing Press.
H No. 4-4-55, Tilak Road, Karimnagar.(TS). RNI No: APTEL/2006/19056, Cell : 63055 84064, Mail: tarajyothi999@gmail.com